RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 09.07.2024 | సంపుటి : 10 సంచిక : 360 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీకి యుద్ధప్రాదిపదికన చర్యలు

- అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్‌డెవలప్‌మెంట్‌పై సమీక్ష
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ఒకటీ రెండు రోజుల ముందే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో రావాలని అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్మెంట్ పై సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐఎస్‌బీ తరహాలో ఒక

మిగతా 2లో..

నేడు మహబూబ్‌నగర్‌కు ముఖ్యమంత్రి

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నుంచి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఇందులో భాగంగా తన సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జిల్లా కలెక్టరేట్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా ప్రముఖులతో సీఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి ప్రత్యేక హెలికాప్టర్‌లో

మిగతా 2లో..

యధాతథంగా డిఎస్సీ

షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు

స్పష్టం చేసిన పాఠశాల విద్యాశాఖ

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో డీఎస్సీ పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు ఉంటాయని పేర్కొంది. ఇటీవలే టెట్ ఫలితాలు

మిగతా 2లో..

టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్

ఫలితాల్లో 5 తప్పులు

మెయిన్స్ అర్హుల సంఖ్య పెంపు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు ఆదివారం (జులై 7) విడుదలైన సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్ష

మిగతా 2లో..

ఉప ఎన్నిక వస్తే షర్మిలకు మద్దతుగా ప్రచారం చేస్తా

రాహులే భావిభారత ప్రధాని: సీఎం రేవంత్ ● మంగళగిరిలో వైఎస్సార్‌కు ఘన నివాళులు



అమరావతి(జనంసాక్షి): దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, షర్మిల, కేవీపీ,మంత్రులు, ఎమ్మెల్యేలుతెలుగు రాష్ట్రాల్లో వైఎస్ అభిమానులకు కొదవలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వైఎస్‌ను తామంతా కుటుంబసభ్యుడిలా భావిస్తామని తెలిపారు. ఎన్ని ఏళ్లు గడిచినా వైఎస్‌ను మరిచిపోలేమన్న

మిగతా 2లో..

34 కార్పొరేషన్లకు చైర్మన్‌ల నియామకం

- పెద్ద ఎత్తున నామినేటెడ్ పోస్టుల భర్తీ
- టీఎస్ఐఐసీ చైర్‌పర్సన్‌గా జగ్గారెడ్డి సతీమణి నిర్మలా రెడ్డి
- అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పాదెం వీరయ్య
- మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఈరవత్రి అనీల్

హైదరాబాద్(జనంసాక్షి): ఎంతో కాలంగా ఊరిస్తూ వస్తున్న కార్పొరేషన్ల పదవులను కాంగ్రెస్ సర్కార్ ఎట్టకేలకు భర్తీచేసింది. పలు కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. టీఎస్ఐఐసీ చైర్‌పర్సన్‌గా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మలా రెడ్డిని నియమించింది. అదేవిధంగా భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనీల్‌ను మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. మొత్తం 34 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జీవో విడుదల చేశారు. వీరంతా రెండేండ్ల పాటు పదవుల్లో కొనసాగనున్నారు. ఇందులో భాగంగా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా అన్వేష్ రెడ్డి, ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా కాసుల బాలరాజు,జంగా రాఘవరెడ్డి- ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ, మానాల మోహన్‌రెడ్డి- రాష్ట్ర సహకార సంఘం చైర్మన్, రాయల నాగేశ్వరరావు- గిడ్డంగుల సంస్థ చైర్మన్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్- ముదిరాజ్ కార్పొరేషన్, మెట్టు సాయికుమార్- మత్స్య సహకార సమాఖ్యరియాజ్- గ్రంథాలయ

మిగతా 2లో..

నీట్ లీకేజీ నిజమే

పేపర్ ఎలా లీకైంది?..ఎంతమందికి చేరిందో తెలియాలి

పరీక్ష విశ్వసనీయత కోల్పోతే రీ టెస్టుకు ఆదేశాలు జారీచేయాల్సిఉంటుంది

దర్యాప్తు నివేదికను సమర్పించాలి ● లీకేజీపై సుప్రీం కోర్టు విచారణ

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ యూజీ 2024 పరీక్ష అక్రమాల వ్యవహారంపై సుప్రీం కోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఎక్కడ ఎలా లీకైందీ, ఎంతమందికి చేరిందన్నది కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీ-టెస్ట్‌కు ఆదేశించే ముందు.. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉందని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఇది 23లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం అయినందున.. 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని వెల్లడించింది. నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకైందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో మొత్తం 38 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ

మిగతా 2లో..

నెలసరి సెలవులు తప్పనిసరి చేస్తే మహిళల అవకాశాలకు విఘాతం

సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

2లో

జమ్మూలో ఆర్మీ కాన్వాయ్‌పై మిలిటెంట్ల దాడి

కాల్పుల్లో నలుగురు జవాన్ల మృతి

శ్రీనగర్(జనంసాక్షి): జమ్మూకశ్మీర్ లో ఘోరం జరిగింది. కథువా జిల్లాలోని మాచేడి ప్రాంతంలో ఇండియన్ ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మాచేడి-కిండ్లీ- మల్హార్ రోడ్డు మార్గంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ

మిగతా 10లో..

అలర్ల బాధితులకు అండగా ఉంటాం

ఇంఫాల్(జనంసాక్షి): మణిపూర్‌లోని జిరిబం, చురచంద్‌పూర్ జిల్లాలలోని పునరావాస శిబిరాలను లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సోమవారం సందర్శించి అక్కడ తలదాచుకున్న నిర్వాసితులతో మాట్లాడారు. గత ఏడాది మే నెలలో ప్రారంభమైన జాతుల మధ్య ఘర్షణలలో ఇప్పటి వరకు 200 మంది మరణించగా నిర్వాసితులైన పౌరులు సహాయ శిబిరాలలో తలదాచుకున్నారు. మణిపూర్‌లోని రెండు లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న తర్వాత ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మొట్టమొదటిసారి సంక్షుభిత రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారు. ఘర్షణలు ప్రారంభమైన తర్వాత రాహుల్ గాంధీ మణిపూర్‌ను సందర్శించడం ఇది మూడవసారి. ఈ ఏడాది జనవరిలో రాహుల్ తన భారత్ జోడో న్యాయ యాత్రను మణిపూర్ నుంచే మొదలు పెట్టడం విశేషం. తన తాజా పర్యటనలో రాహుల్ మొదగటా జిరిబం హయ్యర్ సెకండరీ స్కూలులో నెలకొల్పిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. తాము ఎదుర్కొన్న దుర్భర పరిస్థితిని, తమ అనుభవాలను జిరిబంలో నిర్వాసితులు రాహుల్ గాంధీకి వివరించినట్లు మణిపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కీషం మేఘచంద్ర విలేకరులకు తెలిపారు. వారికి అవసరాలు ఏమిటో కూడా రాహుల్ నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి కాని, ముఖ్యమంత్రి కాని తమ వద్దకు రాలేదని

మిగతా 2లో..

మునిగిన ముంబై

ముంచెత్తిన భారీ వర్షాలు ● ఏకధాటిగా కుంభవృష్టితో పలు ప్రాంతాలు నీట మునక

300 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదు ● లోకల్ ట్రైన్ సర్వీసులకు తీవ్ర అంతరాయం

స్కూళ్లకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం ● అసోంను వదలని వరదలు

ముంబయి(జనంసాక్షి): దేశ వాణిజ్య రాజధాని ముంబయిని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఆరు గంటల పాటు ఏకధాటిగా కుంభవృష్టి కురవగా రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. దీంతో నగరంలో జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత నుంచి సోమవారం ఉదయం 7 గంటల వరకు ముంబయి వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. దీంతో 300 మిల్లీమీటర్లకు పైగా

మిగతా 2లో..

బీఆర్ఎస్‌లో మరో వికెట్ డౌన్

కారు దిగిన ఎమ్మెల్సీ చల్లా

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ

హైదరాబాద్,జూలై8(జనంసాక్షి): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. అలాగే ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా ఒకేసారి 'కారు' దిగేశారు. దీంతో పార్టీ

మిగతా 10లో..

బలపరీక్షలో నెగ్గిన హేమంత్ సోరెన్

ఝార్ఖండ్ అసెంబ్లీలో అనుకూలంగా 45మంది ఓటు

రాంచి(జనంసాక్షి): ఝార్ఖండ్ అసెంబ్లీలో నిర్వహించిన బల పరీక్షలో జేఎంఎం నేత, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నెగ్గారు. సోమవారం ఝార్ఖండ్ అసెంబ్లీలో స్పీకర్ రవీంద్రనాథ్ మెహతో సమక్షంలో ఈ బల పరీక్షను నిర్వహించారు. ఈ

మిగతా 2లో..

ఉక్రెయిన్‌పై భీకర దాడులు

దేశంలోనే అతిపెద్ద చిన్నపిల్లల ఆసుపత్రిపై బాంబుల దాడి

20 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు

కీవ్ సహా పలు నగరాలపై రష్యా పెద్ద ఎత్తున క్షిపణి దాడులు

కీవ్(జనంసాక్షి): ఉక్రెయిన్ పై రష్యా భీకర దాడులతో విరుచుకుపడుతోంది. కీవ్ సహా ఆ దేశవ్యాప్తంగా పలు నగరాలపై పెద్ద ఎత్తున క్షిపణులు ప్రయోగించింది. ఈ దాడుల్లో 20 మంది వరకు మృతిచెందారు. 50 మందికి పైగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. కీవ్‌లో ఉన్న హాస్పిటల్ ఓఖ్‌మాత్‌డిత్.. ఇది దేశంలోని అతిపెద్ద చిన్నారుల ఆసుపత్రి. దీనిపైనా కూడా రష్యా దాడులు చేసింది. నాలుగు నెలల వ్యవధిలో రాజధానిపై జరిగిన దాడులలో ఇదే అతిపెద్దది. పేలుళ్ల ధాటికి స్థానికంగా ఉన్న భవనాలు దద్దరిల్లాయి. కీవ్ నగరంలో ఏడుగురు మృతిచెందారు. క్రీవిరీహ్ లో 10 మంది మృతిచెందగా, దొనెట్స్క్‌లోని పోక్రోవ్స్క్‌లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అత్యాధునిక కింజాల్ రాకెట్లను రష్యా ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వాయుసేన ఆరోపిస్తోంది. 40కి పైగా క్షిపణులతో తమ దేశంలోని ఐదు నగరాలను

మిగతా 2లో..

పుతిన్ నాకు మంచి మిత్రుడు

మోదీ మూడు రోజుల విదేశీ పర్యటన

రష్యా వార్షిక సమ్మిట్‌లో పాల్గొననున్న ప్రధాని

న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రధాని మోదీ మూడు రోజుల విదేశీ పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగా ముందుగా రష్యాలో పర్యటిస్తున్నారు. అక్కడ నిర్వహించే 22వ వార్షిక సమ్మిట్ లో పాల్గొన్నారు. ఈ సమ్మిట్ కు ఇతరు అగ్రదేశాలు కూడా ప్రతినిధ్యం వహిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ద్వైపాక్షిక సంబంధాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ తరువాత తొలిసారి ఆస్ట్రియా పర్యటన చేపట్టనున్నారు ప్రధాని మోదీ. ఇంధనం, దేశ భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు ఆకర్షణ,

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
09.07.2024

నీట్ లీకేజీ నిజమే

చేపట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకైంది అన్న విషయం స్పష్టమైంది. పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించ లేకపోయినా మేం నీట్ రీ-టెస్ట్‌కు ఆదేశిస్తాం. ఈ సందర్భంగా కేం ద్రానికి న్యాయస్థానం కీలక ప్రశ్నలు సంధించింది. పేపర్ లీక్ తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారు.. కానీ, అది 23లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం. అందువల్ల, లీక్ ఎలా జరిగింది అనేది తెలుసుకోవాలి. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో గుర్తించారా? ఎలా చేరిందో తెలుసుకున్నారా?లీకేజీతో లబ్దిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు?ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్‌లో ఉంచారు?వీటికి సమాధానాలు కావాలి. వీటన్నిటిపై సమగ్ర దర్యాప్తు జరగాలని ధర్మాసనం ఆదేశించింది. అన్నీ పరిశీలించిన తర్వాత దీనిపై తీర్పు చెబుతామని వెల్లడించింది. నీట్ వ్యవహారంపై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో తెలుపుతూ తమకు నివేదిక సమర్పించాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. ప్రశ్నపత్రం తొలిసారి ఎప్పుడు లీకైందన్న విషయాన్ని వెల్లడించాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి సూచించింది. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన 1563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్‌టీఏ విడుదల చేసింది. తాజా పరిణామాలతో అటు కౌన్సెలింగ్‌ను కూడా వాయిదా వేసింది.

నెలసరి సెలవులు తప్పనిసరి చేస్తే మహిళల అవకాశాలకు విఘాతం

న్యూఢిల్లీ(జనంసాక్షి):మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులను తప్పనిసరి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. నెలసరి సెలవులు మంచి నిర్ణయమే అయినప్పటికీ.. దానివల్ల మహిళలు ఉద్యోగ అవకాశాలకు దూరం కావొచ్చని అభిప్రాయపడింది.ప్రస్తుతం దేశంలో రెండు రాష్ట్రాల మహిళలకు నెలసరి సెలవులు ఇస్తున్నాయని, మిగతా రాష్ట్రాల్లోనూ దీన్ని పాటించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. 'మహిళలకు నెలసరి సెలవులు ఇస్తే వారు మరింత ఎక్కువగా ఉద్యోగాల్లో చేరేందుకు ప్రోత్సహించినట్లు అవుతుంది. అయితే, వీటిని తప్పనిసరి చేయాలని యజమానులను బలవంతపెడితే అది ప్రతికూల పరిస్థితులకు దారితీయొచ్చు. మహిళలను ఉద్యోగాల్లో నియమించుకునే అవకాశాలు కూడా తగ్గొచ్చు. అది మేం కోరుకోవట్లేదు. మహిళల ప్రయోజనాల కోసం కొన్నిసార్లు మనం చేసే ప్రయత్నాలు వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారొచ్చని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంతేగాక.. ఇది విధానపరమైన నిర్ణయమని, ఇందులో తాము జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం విస్తృత చర్చలు జరిపి ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించే అంశంపై నిర్ణయం తీసుకోవాలని సూచించింది. పిటిషనర్ తన అభ్యర్థనను కేంద్ర మహిళ, శిశు సంక్షేమశాఖ దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ నెలసరి సెలవులపై పిటిషన్ దాఖలవగా.. దానిపై విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. దానిపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేసింది. బిహార్ రాష్ట్ర ప్రభుత్వం 1992 నుంచే అక్కడి ప్రభుత్వ ఉద్యోగినులకు రెండు రోజుల నెలసరి సెలవును ఇస్తోంది. ఇక, ఇటీవల కేరళ ప్రభుత్వం కూడా విద్యార్థినులకు మూడు రోజుల పీరియడ్ లీవ్ ప్రకటించింది.

టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఫలితాల్లో 5 తప్పులు

ఫలితాలతోపాటు తుది ఆన్సర్ కీ ని కూడా కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఆన్సర్ కీలో కొన్ని తప్పులు దొర్లాయని గ్రూప్-1 అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ ప్రాథమిక కీలో వచ్చిన ఈ తప్పులను సరిచేయకుండా.. వాటిని టీజీపీఎస్సీ అధికారులు అలాగే ఇచ్చినట్లు అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం ఐదు తప్పులు దొర్లాయని, వాటిని టీజీపీఎస్సీ పరిగణనలోకి తీసుకోలేదని దేవేందర్, రాకేశ్ తదితర గ్రూప్ 1 అభ్యర్థులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఒకటి రెండు రోజుల్లో వెల్లడిస్తామని తెలిపారు. అయితే ఇప్పటికే కమిషన్ ఫైనల్ కీలో 2 ప్రశ్నల తొలగించింది. మరో ప్రశ్నకు రెండు ఆప్షన్లు కూడా కరెక్టుగా ఉండటంతో పరిగణనలోకి తీసుకున్నామని చెప్పింది. కాగా రాష్ట్రంలో 563 పోస్టుల భర్తీ కోసం జూన్ 9న 31 జిల్లాల్లో టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో 1:50 నిష్పత్తి ప్రకారమే అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేశారు. దీని ప్రకారం మొత్తం 28,150 మందికే మెయిన్స్ రాసే అవకాశం ఉంటుంది. అయితే ఈసారి షార్ట్‌ఫాల్ విధానం అమలు చేయడంతో మెయిన్స్‌కు హాజరయ్యేవారి సంఖ్య 31,382 మందికి పెరిగింది. అదనంగా 3,232 మందిని ఎంపిక చేయడంతో 1:57 నిష్పత్తిలో అభ్యర్థులను మెయిన్స్ రాసేందుకు ఎంపిక చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ల నెంబర్లను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. ప్రిలిమినరీ పరీక్ష కటాఫ్ మార్కుల వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్ 1 మెయిన్ పరీక్ష తేదీల్లో ఎలాంటి మార్పు ఉండబోదని, గతంలో ప్రకటించిన విధంగానే మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకు పాత 10 జిల్లాల వారీగా నిర్వహిస్తామని స్పష్టం చేసింది. పరీక్షలకు వారం ముందు నుంచి హాల్‌టికెట్లను విడుదల చేస్తామని తెలిపింది.మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు షార్ట్‌ఫాల్ విధానాన్ని టీజీపీఎస్సీ ఈసారి కొత్తగా అమలు చేసింది.

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీకి యుద్ధప్రాదిపదికన చర్యలు

బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధుల ందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి కరిక్యులమ్ ఉండాలి.. అటు పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగు ణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. నిర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం అనుసరిం చాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్ ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా ఉంటుందని సీఎం ప్రకటించారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

పుతిన్ నాకు మంచి మిత్రుడు

ఆరోగ్యం, విద్య, సంస్కృతి, పర్యాటకంతోపాటు ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రెండు దేశాల పరస్పర సహాయ సహకారాలపై దృష్టిపెట్టనున్నారు. గత పదేళ్లలో భారత్, రష్యా మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంతో ఇండియా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు పీఎం మోదీ.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ను తన స్నేహితుడిగా అభివర్ణించారు ప్రధాని మోదీ. ఆయనతో భేటీ నేపథ్యంలో ప్రపంచంలోని ప్రధాన సమస్యలపై చర్చించారు. అలాగే రష్యా - భారత్‌లో మరింత అభివృద్ధి జరిగేలా, శక్తివంతమైన భారతీయ సమాజాన్ని నిర్మించేందుకు అవకాశం కల్పించేలా కూడా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇక ఆస్ట్రియాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆ దేశ అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్ డెర్ బెల్లెన్, ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్‌లను కలిసే అవకాశం ఉంది. ఆస్ట్రియా, భారత్ కు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామి అని తనకు పూర్తి నమ్మకం ఉందని పీఎం మోదీ ధీమా వ్యక్తం చేశారు. అనేక దేశాల భాగస్వామ్యాలను గుర్తించి తమతో ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 40 ఏళ్ల తర్వాత భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి అని చెప్పుకొచ్చారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా అనేక కొత్త ఆవిష్కరణలు, సాంకేతికత రంగాలలో అభివృద్ధి చెందేందుకు కలసి లాభదాయకమైన పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి భేటీ కానున్నట్లు తెలుస్తోంది. భారతీయుల వృత్తినైపుణ్యానికి తగిన ప్రధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు ప్రధాని మోదీ.

మోదీకి ఘన స్వాగతం

ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్భా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. మోదీ కోసం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇవాళ రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. రష్యా ఐదవ తరం ÷టైర్ జెట్ సుఖోయ్ 57కు సంబంధించి ఇద్దరు నేతలు చర్చించ నున్నారు. యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారు చేయడంపై ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. ప్రధాని మోదీ రష్యా పర్యటనలో రక్షణ, చమురు రంగాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. ద్వైపాక్షిక సదస్సు పేరుతో మోదీ-పుతిన్ భేటీ జరుగుతున్నప్పటికీ.. ఈ సమావేశం ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్‌కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. చెన్నై-వ్లాడివోస్టాక్ కారిడార్‌లో పెట్టుబడి ప్రణాళిక కూడా సిద్ధంగా ఉంది. రష్యా పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ అక్కడి ప్రవాస భారతీయులతో సమావేశం కానున్నారు. భారతీయ సమాజాన్ని కూడా కలవనున్నారు. భారత్, రష్యాలు తమ ఆర్థిక సంబంధాలను పటిష్టం చేసుకునేందుకు దీర్ఘకాలిక దృక్పథాన్ని అనుసరిస్తున్నాయి. దీనిపై దృష్టి సారిస్తూ ఇరు దేశాలు ముందుకు సాగుతున్నాయి. భారతదేశం రష్యాను తన బలమైన స్నేహితుడిగా భావిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. వాటిలో ప్రధానంగా ÷టైర్ జెట్ ÷ాజ-57పై ఒప్పందం. భారతదేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్రమకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. మ్యాంగో ఆర్మర్-పియర్సింగ్ ట్యాంక్ రౌండ్ ఫ్యాక్టరీ డీల్, సైనిక లాజిస్టిక్స్ ఒప్పందంపై చర్చ, ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు ప్రాధాన్యత, ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చర్చ, రక్షణ, చమురు, గ్యాస్‌కు సంబంధించిన అంశాలపై ఇద్దరు నేతలు చర్చించనున్నారు. 2019 తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత తొలిసారిగా పుతిన్ ఆహ్వానం మేరకు మోదీ మాస్కో వెళ్తున్నారు. మాస్కోలో నివసిస్తున్న భారతీయులు ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలకనున్నారు. గత 10 ఏళ్లలో ప్రధాని మోదీ రష్యాలో పర్యటించడం ఇది ఆరోసారి.

ఉప ఎన్నిక వస్తే షర్మిళకు మద్ధతుగా ప్రచారం చేస్తా

రేవంత్‌రెడ్డి, 2007లో వైఎస్ ముందు అనేక విషయాలు ప్రస్తావించానని గుర్తు చేసుకున్నారు.మండలిలో మాట్లాడినప్పుడు వైఎస్ తనను ప్రోత్సహించేవారన్నారు. కొత్త సభ్యుల మాటలు కూడా వినాలని వైఎస్ చెప్పేవారని, ప్రతిపక్ష సభ్యుల విషయంలోనూ ఉదారంగా ఉండేవారని కొనియాడారు. కార్మికులు, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు వైఎస్ ప్రయత్నించేవారన్నారు. చేవెళ్ల-ఇచ్ఛాపురం పాదయాత్రతో 2004లో వైఎస్ అధికారంలోకి వచ్చారన్న రేవంత్, ఏ పదవీ రాకున్నా కూడా వైఎస్ పార్టీని వదల్లేదని తెలిపారు.ఈ రాష్ట్రంలో వైఎస్ షర్మిలమ్మ అలుపెరగని పోరాటం చేస్తున్నారని, 1999లో వైఎస్ పోషించిన పాత్రను షర్మిల ఇప్పుడు పోషిస్తుందని ప్రశంసించారు. ఏపీలో ప్రతిపక్షమే లేదన్న రేవంత్‌రెడ్డి, బాబు, జగన్, పవన్ అందరూ పాలకపక్షమే అని విమర్శించారు. ఏపీలో ప్రతిపక్ష నేత పాత్ర షర్మిల పోషిస్తున్నారని అన్నారు. వైఎస్ జయంతి సభకు వెళ్లాలని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, మల్లిఖార్జున ఖర్గే తనను కోరారన్న రేవంత్, అనివార్య కారణాల వల్ల ఖర్గే ఈ సభకు రాలేకపోయారని తెలిపారు."శాసనమండలి సమావేశాలు వస్తున్నాయంటే, సమస్యలను ప్రస్తావించాలని వైఎస్? రాజశేఖర్? రెడ్డి దృష్టిని ఆకర్షించాలని, రాత్రంతా చదువుకొని మరీ మండలికి వెళ్లిన రోజులు ఉన్నాయి. కొత్తగా సభలోకి వచ్చే సభ్యులు అవగాహనతో మాట్లాడుతున్నప్పుడు మనం సమాధానం ఇవ్వడం ద్వారా వాళ్లను ప్రోత్సహించాలి, తద్వారా నాయకత్వం బలపడుతుందని చెప్పి వైఎస్ఆర్ ఆనాడు మాట్లాడారు.గుంటూరు జిల్లా మంగళగిరి సి.కె.కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీసీసీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి సభ నిర్వహించారు. వైఎస్ఆర్ జయంతిలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి పాల్గొన్నారు. వారితో పాటు మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, పొన్నం, కొండా సురేఖ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ తతితరులు పాల్గొన్నారు.2029లో కాంగ్రెస్‌దే అధికారమని, షర్మిల సీఎం అవుతారని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. రాహుల్ ప్రధాని కావాలని వైఎస్ ఎప్పుడూ అనేవారన్న రేవంత్‌రెడ్డి, ఎంత కష్టమైనా షర్మిల ముళ్లబాట ఎన్నుకున్నారని తెలిపారు. నూటికి నూరుశాతం షర్మిలకు తోడుగా ఉంటామని, వైఎస్ అభిమానులకు అండగా ఉంటామని చెప్పేందుకే అందరం కలిసి వచ్చామన్నారు. కడపలో ఉపఎన్నికలు వస్తే ఊరూరా తిరిగే బాధ్యత తీసుకుంటానన్న, వైఎస్ స్వస్థలం కడప నుంచే మళ్లీ పోరాటం ప్రారంభిద్దామని పిలుపునిచ్చారు.

34 కార్పొరేషన్లకు ఛైర్మన్‌ల నియామకం

పరిషత్, వీరయ్య- అటవీ అభివృద్ధి సంస్థ, సుజాత- ఆర్యవైశ్య కార్పొరేషన్, గురునాథ్ రెడ్డి- పోలీసు హౌసింగ్ కార్పొరేషన్,గిరిధర్ రెడ్డి- సెట్విన్ ఛైర్మన్, జనక్ ప్రసాద్- కనీస వేతనాల అడ్వైజరీ బోర్డ్,విజయ బాబు- వ్యవసాయాభివృద్ధి కార్పొరేషన్,రాయుడు సత్య నారాయణ- హాండిక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, అనితా ప్రకాశ్ రెడ్డి- ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, సతీశ్ కుమార్- టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జబ్బార్- మైనార్టీ నాన్స్ కార్పొరేషన్, పుంజాల- సంగీత నాటక అకాడమీ.ఈరవత్రి అనీల్- మైనింగ్ కార్పొరేషన్, పల్లా నర్సింహారెడ్డి- అర్బన్ డెవలప్‌మెంట్, వెంకట్రామిరెడ్డి- కుడా ఛైర్మన్, నరేందర్ రెడ్డి- శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ,పటేల్ రమేశ్ రెడ్డి- స్టేట్ టూరిజమ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, ఎంఏ ఫహీ మ్- తెలంగాణ ఫుడ్స్‌బండారు శోభారాణి- ఉమెన్స్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్‌కార్పొరేషన్,ఎం. వీరయ్య- వికలాంగుల కార్పొరేషన్, కే.శివసేనా రెడ్డి- స్పోర్ట్స్ అథారిటీ,ఎన్. ప్రీతమ్- షెడ్యూల్డ్ క్యాస్ట్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్,నూతి శ్రీకాంత్- బీసీ కోఆపరేటివ్ ÷నాన్స్ కార్పొరేషన్, బెల్ల య్య నాయక్- ఎస్టీ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, కే. తిరుపతి- గిరిజన కోఆపరే టివ్ ఫైనాన్స్, జే. జైపాల్- వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థలకు చైర్మన్లుగా నియమితులయ్యారు.

యధాథతంగా డీఎస్సీ

విడుదలయ్యాయి. టెట్‌కు, డీఎస్సీకి భిన్నమైన సిలబస్ ఉండటంతో చదవడానికి సమయం సరిపోవడం లేదని పలువురు అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి యత్నించారు.ఈ నేపథ్యంలోనే డీఎస్సీ పరీక్షల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు లేదని ప్రకటన వెలువడటం గమనార్హం.

అలర్ల బాధితులకు అండగా ఉంటాం

ఒక బాలిక రాహుల్‌కు చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించాలని ఆ బాలిక రాహుల్‌ను కోరినట్లు ఆయన చెప్పారు. జిరిబంలో రాహుల్ గాంధీని కలుసుకునేందుకు వేలాది మంది తరలివచ్చారని, రాహుల్‌కు తమ కష్టాలు చెప్పుకుంటూ కన్నీరు పెట్టుకున్నారని మేఘచంద్ర తెలిపారు. జిరిబం నుంచి అస్సాంలోని సిల్చర్ మీదుగా రోడ్డు మార్గంలో ఇంఫాల్ విమానాశ్రయం చేరుకున్న రాహుల్ చురాంద్‌పూర్ ఇజిల్లాలోని తుయిబాంగ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. అక్కడ కూడా ఆయన నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలకు మద్దతు ఇవ్వడంతోపాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేయడమే రాహుల్ గాంధీ పర్యటన లక్షమని మేఘచంద్ర తెలిపారు. ఇటీవల జరిగిన ఘర్షణలలో తీవ్రంగా నష్టపోయిన బాధితుల సమస్యలను తెలుసుకోవడం పట్ల కాంగ్రెస్ చూపుతున్న చిత్తశుద్ధికి ఈ పర్యటనే నిదర్శనమని ఆయన అన్నారు. మణిపూర్‌లో గత ఏడాది మే నెలలో మైతీ, కుకీ జాతుల మధ్య ప్రారంభమైన హింసాత్మక ఘర్షణలలో 200 మందికిపైగా ఇరుపక్షాల ప్రజలు మరణించారు.

అస్సాం వరద బాధిత బాధితులకు రాహుల్ పరామర్శ

అస్సాం(జనంసాక్షి): కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అస్సాంలోని వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించారు. సోమవారం ఉదయం అక్కడికి చేరుకున్న ఆయన.. కచార్ జిల్లాలోని సిల్చార్‌ను సందర్శించారు. ఎయిర్‌పోర్టులో అస్సాం, మణిపూర్ కాంగ్రెస్ నేతలను ఆయన కలిశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను రాహుల్ గాంధీ సందర్శించారు. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడారు. అనంతరం మణిపూర్‌కు ఆయన ప్రయాణమయ్యారు. అక్కడ జిబామ్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని రాహుల్ గాంధీ సందర్శించనున్నారు. ఆ తరువాత మోయిరాంగ్, చురాచాంద్‌పుర్‌లో శిబిరాలను సందర్శించి బాధితులను ఆయన పరామర్శించనున్నారు. సాయంత్రం ఆయన రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలవనున్నారు. ఆ తరువాత విలేకర్ల సమావేశం నిర్వహించనున్నారు. అయితే, అస్సాంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరదలు ముంచెత్తుతున్నాయి. కొండచరియలు భారీగా విరిగిపడుతున్నాయి. వరదల్లో చిక్కి 78 మంది ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా కామ్‌రూప్, నాగౌన్, ధుబ్రి, కచార్, మెరిగావ్, హైలాకండి, దక్షిణ సల్మార, దిబ్రూగఢ్ సహా పలు జిల్లాలు వరదల దెబ్బకు అతలాకుతలమయ్యాయి. బరాక్, బ్రహ్మపుత్రలతో కలిపి మొత్తం ఆరు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మ కామ్‌రూప్‌లోని ఇప్పటికే రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మ కామ్‌రూప్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించిన విషయం తెలిసిందే.రాష్ట్రంలోని వేలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. వరదల కారణంగా 63,490 హెక్టార్ల సాగు భూమి నీట మునిగింది. అత్యధికంగా ధుబ్రి జిల్లాలో 7 లక్ష మందికి పైగా ప్రభావితమైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆ తరువాత దర్రాంగ్‌లో 1,86,108.. బార్పేటలో 1,39,399.. మెరిగావ్‌లో 1,46,045 మంది ప్రజలు ప్రభావితమయ్యారు. 4,103 మంది వరద బాధితులు 612 సహాయక శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నట్లు సమాచారం. కాగా, ఈ ఏడాది రాష్ట్రంలో ఆరుసార్లు వరదలు సంభవించాయి.

మునిగిన ముంబై

వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గోవండి ప్రాంతంలో 315 మి.మి., పోవాయ్‌లో 314 మిల్లీ మీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. వర్షం కారణంగా సెంట్రల్ రైల్వే సబర్బన్ సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. పట్టాలు మునిగిపోవడంతో చాలా లోకల్ రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. కొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబయి, ఠాణె, పాల్ఘర్, రాయ్‌గడ్‌లో ప్రతిరోజు దాదాపు 30లక్షల మంది సబర్బన్ లోకల్ రైలు సేవలను వినియోగిం చుకుంటారు. వర్షం కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు రహదారులపై మోకాలి లోతు నీరు రావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ కొనసాగుతోంది. అటు స్కూళ్లు, కాలేజీలకు నేడు సెలవు ప్రకటించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. సోమవారం కూడా ముంబయిలో భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు అంచనా వేశారు. ముంబయితో పాటు ఠాణె, పాల్ఘర్, కొంకణ్ బెల్ట్‌కు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక నిన్న ఠాణెలోని షాపూర్ ప్రాంతంలో ఓ రిసార్టును వరద నీరు చుట్టుముట్టగా.. అందులో చిక్కుకున్న 49 మందికి పైగా పర్యటకులను ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

అసోంను వదలని వరదలు

అస్సాంలో వరదల బీభత్సం కొనసాగుతోంది. ఆరున్నర లక్షల మంది ఈ వరద బారినపడ్డారు. ఈ వరదల వల్ల అక్కడి కజిరంగ నేషనల్ పార్క్‌లోని 129 వన్యప్రాణులు మృత్యువాత పడినట్లుగా అధికారులు వెల్లడించారు. కజిరంగా నేషనల్

మావోయిస్టు నేత హుస్సేన్ అరెస్ట్

మందమర్రి, జూలై 8 (జనంసాక్షి) : మావోయిస్టు నేత హుస్సేన్‌ను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. రెండు నెలలుగా మావోయిస్టు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సింగరేణి కార్మిక సంఘం(సికాస) పునర్నిర్మాణం కోసం మావోయిస్టు సానుభూతిపరులు కోల్‌బెల్ట్ ఏరియాలో కరపత్రాలు పంపిణీ చేస్తున్నారన్న సమాచారంతో రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ ప్రత్యేక టీం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సోమవారం కొందరు వ్యక్తులు సికాస పునర్నిర్మాణం కోసం మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియాల్లో తిరుగుతున్నారన్న రామకృష్ణాపూర్, మందమర్రి ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించారు. సీఐ మందమర్రి, ఎస్సై, ఆర్కె -1 మైన్ రోడ్డు ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి నల్లటి బ్యాగు భుజానికి వేసుకొని కనిపించాడు. అతనిని చూసి ఆపడానికి ప్రయత్నం చేయగా అతడు అక్కడినుండి పారిపోతుండగా అతనిని ఆపి పట్టుకొని అతని వద్ద బ్యాగును చెక్ చేశారు. ఆ బ్యాగులో మావోయిస్టుపార్టీ డాక్యుమెంట్స్, మావోయిస్టు వాల్ పోస్టర్స్, కరపత్రాలు కన్పించాయి. మందమర్రి సిఐ బెల్లంపల్లి ఏసీపికి సమాచారం ఇవ్వగా బెల్లంపల్లి ఏసిపి వచ్చి అతన్ని విచారించారు. తన పేరు మహ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్ మావోయిస్టు అని వెల్లడించారు. పంచనామా అతని వద్ద ఉన్న బ్యాగును సీజ్ చేశారు. హుస్సేన్‌ను కస్టడీలోకి తీసుకున్నారు.

అయితే ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మఫ్టీలో వచ్చిన పోలీసులు బలవంతంగా టాటా సుమో వాహనంలో ఎక్కించుకుని వెళ్లారని, ప్రాణం అరచేతిలో పెట్టుకుని భయంతో బతుకుతున్నామని హుస్సేన్ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

నిందితుని నేర నేపథ్యం...

మహ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్‌ది జమ్మికుంట. 1978 నుండి 1981 వరకు కేకె2మైన్ జనరల్ మాజ్దూర్‌గా పనిచేసి మావోయిస్టు భావజాలానికి ఆకర్షితుడై సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేసి మావోయిస్టు పార్టీలో చేరి వివిధ హోదాలలో పనిచేస్తూ ఉత్తర తెలంగాణ కమిటీ మెంబర్‌గా ఎదిగినాడు. సికాస వ్యవస్థాపక సభ్యుడిగా సికాస సిఓగా పనిచేశారు. ఆ కాలంలో ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్లో సుమారు 28 క్రిమినల్ కేసులు నమోదయి గతంలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినాడు. చివరిసారిగా 2009లో ఝార్ఖండ్ రాష్ట్రంలో బొకారో జిల్లాలో అరెస్టై 2013 వరకు జైలు జీవితం గడిపి బయటకు వచ్చాడు. ఇతనికి మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ మెంబర్ చంద్రన్న, బండి ప్రకాష్ అలియాస్ ప్రబాత్‌లు డబ్బులు పంపించి కోల్బెల్ట్ ఏరియాలో సికాస పునర్నిర్మాణానికి కృషి చేయవలసిందిగా ఆదేశించారు. అందులో భాగంగానే 2020 సంవత్సరం నవంబర్ లో క్యాతనపల్లి గ్రామానికి చెందిన గురజాల రవీందర్ ఇంటిలో సిసి మెంబర్స్ వారణాసి సుబ్రహ్మణ్యం, వారణాసి విజయలక్ష్మి మరికొంత మంది తో సమావేశమై ఆ సమావేశంలోని తీర్మణాలకు అనుగుణంగా మహ్మద్ హుస్సేన్ కోల్ బెల్ట్ ఏరియాలో సికాస పునర్నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నాడు. సిఆర్ సంఖ్య :55 /2021 సెక్షన్ 120.120(బి)రెడ్ విత్ 34 ఐపిసి సెక్షన్ 10.13.18.18(బి) యుఎపిఎపిఎస్ రామకృష్ణాపూర్‌లో నిందితుడుగా ఉన్నాడు.

నామినేటెడ్ పోస్టుల్లో సంగారెడ్డికి నో ఛాన్స్!



- జిల్లా నుంచి ఒక్కరిని ప్రకటించని అధిష్టానం
- ఆశావాహులకు నిరాశే
- పార్టీ కోసం సుదీర్ఘ కాలంగా పనిచేసిన వారికి మొండిచేయి
- 35మందిలో జిల్లానుంచి ఒక్కరు లేరు

సంగారెడ్డిప్రతినిధి, జూలై 8 (జనంసాక్షి) : నామినేటెడ్ పదవుల జాబితా కొందరికి మోదం కలిగిస్తే మరికొందరికి ఖేదం మిగిల్చింది. కాంగ్రెస్ ప్రకటించిన నామినెటెడ్ పోస్టుల్లో జిల్లాకు మొండిచేయి చూపింది. కాంగ్రెస్ ప్రభుత్వం 35మందితో కూడిన జీవోను విడుదలు చేసింది. ఇందులో జిల్లా నుంచి ఒక్కరికీ కూడా స్థానం లభించకపోవడం గమనార్హం. సుధీర్ఘ కాలంగా పనిచేసిన వారికి నిరాశే మిగిలింది. పార్టీ బలోపేతంతో పాటు కాంగ్రెస్ గెలుపు కోసం క్యాడర్ తీవ్ర శ్రమించారు. కానీ వారికి నామినేటెడ్ అందని ద్రాక్షగా మారింది. నామినేటెడ్ పోస్టుల కోసం కళ్లలో ఒత్తులోసుకోని చూసిన వారికి ఆనంద బాష్పాలు కాక కన్నీరును మిగిలించింది.

నామినేటెడ్‌పై ఆశపెట్టుకున్న వారికి భంగపాటు

నామినేటెడ్ పదవి వస్తుందనే ఆశతో ఉన్న వారికి భంగపాటు కలిగింది. మొన్నటి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడినవారు, ఎమ్మెల్యే టికెట్లు దక్కనివారు నామినేటెడ్ పోస్టులపై గంపెడాశతో ఉన్నారు. గత ప్రభుత్వం నామినేటెడ్ చేసిన పోస్టులను ఇటీవల రద్దు చేస్తూ కొత్త ప్రభుత్వం ఉత్తర్వులివ్వగా, ఆయా పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతామని ప్రకటించింది. పార్టీ కోసం పనిచేసే వారితో వాటిని నింపుతామని తెలిపింది. ముందే కీలక పోస్టులను దక్కించుకునేందుకు నేతలు కొందరు పార్టీ అగ్రనేతల చుట్టూ తిరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి.

ఒకటి అనుకుంటే మరోటి

గంపెడు ఆశలతో నామినేటెడ్ పదవి వస్తుందని ఆశపడ్డ వారికి నామినేటెడ్ పదవుల జాబితాలో కనిపించకపోవడంతో వారంతా అయోమయంలో పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కుతుందని జిల్లా నుంచి చాలా మంది ఆశ పెట్టుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా టికెట్ ఆశించారు. కానీ వారి ఆశలన్నీ తలకిందులయ్యాయి. కార్పొరేషన్ ఛైర్మన్‌ల పదవికి జిల్లానుంచి స్థానం దక్కకపోవడంతో లబోదిబో మంటున్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారు నామినేటెడ్ పై చాలా ఆశాలే పెట్టుకున్నారని చెప్పాలి. పదేండ్లుగా పని చేస్తే కార్పొరేషన్ పదవుల్లో చోటు దక్కకపోవడంపై కొందరు నాయకులు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది.

జిల్లా నుంచి ఒక్కటి లేదు

కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో కష్టపడ్డ వారికి జిల్లా నుంచి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్‌నేతలు కొందరు గుసగుసలాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో ఒక చైర్మన్ పదవి కూడా ఇవ్వకపోవడం దారుణమని వాపోతున్నారు. పార్టీ గెలుపు కోసం రేయింబవళ్లు ఇంటిని వదిలేసి క్యాడర్ పటిష్ట కోసం పనిచేశామని తమకు సముచిత స్థానం కల్పించడంలో అధిష్టానం మక్కువ చూపకపోవడంతో రుసరుసలాడుతున్నారు. కష్టపడ్డ వారిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని వారిలో వారే మదనపడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పటాన్చెరు నియోజకవర్గంలోని కొంతమంది కాంగ్రెస్ నాయకులు నామినేటెడ్ పోస్టులు వస్తాయని గంపడాశతో ఉన్నప్పటికీ రాకపోవడంతో నిరాశకు గురి అయినట్లు తెలుస్తోంది.

చెర వీడింది

- ఏజెన్సీ ద్వారా మోసపోయి పరాయి దేశంలో ఇరుక్కుపోయిన బయ్యారం యువకుడు
- ఎట్టకేలకు కాంబోడియా నుండి స్వస్థలానికి చేరుకున్న తెలంగాణ యువకుడు

బయ్యారం, జూలై 08(జనంసాక్షి): హైదరాబాద్ కు సంబంధించిన ఓ ప్రైవేట్ ఏజెన్సీ సాఫ్ట్వేర్ ఉద్యోగం కోసం కాంబోడియాకు వెళ్లి,అక్కడ సైబర్ నేరాలు చేసే ముఠా చేతిలో చిత్రహింసలు అనుభవించిన తెలంగాణవాసి ప్రకాష్ అనే వ్యక్తికి ఎట్టకేలకు ఆ చెర నుంచి విముక్తి లభించింది. అక్కడ 45 రోజులపాటు నరకం అనుభవిం చిన అతడు..తిరిగి తన స్వస్థలమైన గంధంపల్లికి (మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం) సురక్షితంగా తిరిగొచ్చాడు. ఏజెన్సీ ద్వారా ఆస్ట్రేలియాకు వెళ్లేందుకు ప్రయత్నించగా,కాంబో డియా దేశంలోని ఫ్నోమ్పెన్ సిటీకి పంపించారు. ఏజెన్సీ వారు సాఫ్ట్ ఇంజనీరింగ్ ఉద్యోగం అని చెప్పి పంపగా అక్కడివారు అతడితో సైబర్ నేరాలు చేయించేందుకు ప్రయత్నించారు. వారు చెప్పిన పని చేసేందుకు ససేమిరా అనడంతో కంపెనీ వాళ్లు వేధిం పులకు గురిచేశారు. అతడికి మత్తు ఇంజెక్షన్లు ఇస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేశారు.దీంతో అతడు వాట్సాప్ ద్వారా తన దుస్థితి గురించి అన్న ప్రశాంత్ కు తెలియజేశాడు. తనను గదిలో బంధించి, ఆహారం ఇవ్వకుండా చిత్రహింసలకు గురి చేస్తున్నారంటూ వీడియో కాల్లో విలపించాడు. ఆ వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో స్పందించిన మహబూబాబాద్ ఎస్పీ సుధీర్రాంనాథ్ కేకన్..అక్కడి ఎంబసీ అధికారులతో మాట్లాడి, ప్రకాష్‌ను కాపాడేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మరోవైపు.. మానుకోట మాజీ ఎంపీ మాలోత్ కవిత కూడా కాంబోడియాలో తనకు తెలిసినవారికి ఈ విషయాన్ని తెలియపరిచి ప్రకాశ్‌కు సహాయం అందించాలని కోరారు. వీరందరి ప్రయత్నాలకు తోడు.. అక్కడున్న భారత ఎంబసీ అధి కారుల ద్వారా న్యాయపోరాటం చేసిన ప్రకాశ్ ఎట్టకేలకు తిరిగి సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నాడు. శనివారం ఢిల్లీకి వచ్చి.. అటునుండి ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్‌కు చేరుకున్నాడు. రాత్రి స్వస్థలం గంధంపల్లికి చేరుకున్నాడు.45 రోజుల అనం తరం ప్రకాశ్ రావడంతో కుటుంబసభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది.దీనిపై బయ్యారం సీఐ రవికుమార్ సోమవారం ప్రకాష్‌ను కాంబోడియాలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, ఏజెన్సీకి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ తాము స్వదేశానికి వస్తామని అనుకోలేదని,తమను ఇక్కడికి తీసుకురావడానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు, అక్కడి ఎంబసీ అధి కారులకు కృతజ్ఞతలు తెలిపాడు.

ఆరోగ్యశ్రీ సృష్టికర్త, అభాగ్యుల ఆరోగ్య ప్రదాత డాక్టర్ వైఎస్సార్

- మానకొండూరు శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్ బ్యూరో, జులై 08 (జనం సాక్షి) : మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని సోమవారం రోజు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లతో కలిసి వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... డాక్టర్. వైయస్సార్ పిసిసి అధ్యక్షునిగా, ప్రతిపక్ష నేతగా పదవులు అలంకరించి ఆ పదవులకు వన్నె తెచ్చిన వ్యక్తి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సేవలు అందించడంతోపాటు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా విద్యార్థులకు చేయూత అందించారని తెలిపారు. అనంతరం నగరంలోని పద్మనగర్ లో భవిత వృద్ధుల ఆశ్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి లతో పాటు పలువురు నాయకులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మడుపు మోహన్, శ్రావణ్ నాయక్, చర్ల పద్మ, సమద్ నవాబ్, వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య నాగుల సతీష్ , బత్తిని చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లకుర్మలకు కేబినేట్‌లో చోటు కల్పించాలి: బీర్ల ఐలయ్య

హైదరాబాద్, జూలై8 (జనంసాక్షి) : తాను మంత్రి పదవిని ఆశిస్తున్నానని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. తాను సీఎంను అడిగానని ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. గొల్లకుర్మలకు మంత్రిపదవి ఇవ్వాలని సీఎం, డిప్యూటీ సీఎం, మిగతా మంత్రులను కూడా కలిశామని అన్నారు. నల్లగొండ పార్లమెంటు పరిధిలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రిపదవులున్నాయని, భువనగిరి సెగ్మెంట్ పరిధిలో ఒక్కరికీ లేదని అన్నారు. భువనగిరి సెగ్మెంట్ పరిధిలో తనకు అవకాశం కల్పించాలని కోరినట్టు చెప్పారు. ఎన్నడూ గొల్లకుర్మలు లేకుండా మంత్రి వర్గం లేదని ఐలయ్య గుర్తు చేశారు. గొల్ల కుర్మల ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించాలని అన్నారు. ఏపీలో ముగ్గురికి మంత్రి వర్గంలో ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. 50 లక్షల పై చిలుకు జనాభా వున్న గొల్లకుర్మలకు ప్రభుత్వంలో పదవులు ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎవరొచ్చినా చేర్చుకుంటామని చెప్పారు.

17 నుంచి 25 వరకు మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా సదస్సులు

- వామపక్ష పార్టీల ప్రకటన

హైదరాబాద్, జూలై 8 (జనంసాక్షి) : ఈ నెల 17 నుంచి 25 వరకు మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా సదస్సులు నిర్వహించాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. రాష్ట్రంలో బీజేపీ ఓట్లు-సీట్లు పెరిగిన నేపథ్యంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు సంబంధించిన సంస్థలు మైనార్టీల మీద దాడులు మరింత విస్తృతంగా చేస్తున్నాయని, మెదక్ పట్టణంలో 4గంటల పాటు ఆస్తుల విధ్వంసం చేయడంతోపాటు, బక్రీద్ సందర్భంగా ఆదిలాబాదు, మేడ్చల్, రంగా రెడ్డి, జనగామ తదితర ప్రాంతాల్లో గోరక్షణ పేరుతో దాడులు చేసారని, ప్రజలపట్ల మతపరమైన భావోద్వేగాలు, ఘర్షణలు పెంచే వాతావరణం సృష్టిస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రజల మధ్య శాంతియుత సహజీవన వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చుతున్నారని, కేంద్రంలో బీజేపీ మూడవసారి అధికారంలోకి రావడం, మోడీ మళ్ళీ ప్రధానమంత్రి కావడంతో దేశ వ్యాపితంగానే ఇలాంటి ఘర్షణలు సృష్టిస్తున్నారని, మన రాష్ట్రంలోనే కాదు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌ఘర్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో మైనార్టీల మీద దాడులు చేసారని తెలిపారు. పేదల మధ్య మతంపేరుతో చిచ్చుపెట్టడం ప్రజా ప్రయోజనాలకు నష్టం కలుగుతుందని, రాష్ట్రంలో మత సామరస్యం కాపాడుకోవాలని, రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని వాడుకునే ప్రయత్నాలను వ్యతిరేకించాలని, ఇందుకోసం తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్యపరి చేందుకు వామపక్ష పార్టీలు రాష్ట్ర వ్యాపితంగా క్యాంపెయిన్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపాయి. ఈ నెల 17 నుంచి 25 వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో సదస్సులు నిర్వహిం చాలని పిలుపునిచ్చాయి. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, డీజీ నరసింహారావు, సీపీఐ నుండి ఇ.టి. నరసింహా, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నుండి రమ మరియు రామచందర్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నుండి గోవర్ధన్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నుండి ఎం శ్రీనివాస్, ఆకుల పాపయ్య, ఎంసీపీఐ నుండి వనం సుధాకర్, ఎస్‌యుసీఐ(యు) నుండి రవితేజ, ఆర్ఎస్‌పీ నుండి జానకి రాములు వామపక్షాల చర్చల్లో పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో 6 కాలనీల రహదారి మూసివేత

- తాత్కాలిక దిమ్మెలను శాశ్వతంగా తొలగించండి
- కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర

కరీంనగర్ బ్యూరో, జులై 08 (జనం సాక్షి) : కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలో దాదాపు 500 నివాస గృహాలు, 1500 జనాభా కలిగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ, క్రిస్టియన్ కాలనీ, హుస్సేన్ నగర్, తమిళ కాలనీ, వినాయక నగర్, చాపల కాలనీల ప్రజలు కరీంనగర్ - హైదరాబాద్ ప్రధాన రహదారి మీదుగా రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాజీవ్ రహదారి మీదుగా ప్రయాణించకుండా తాత్కాలిక దిమ్మెలు ఏర్పాటుచేసి రాకపోకలు కొనసాగించకుండా చేసి, రహదారి మూసివేసిన విషయంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని కోరుతూ శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిందం నరసయ్య , బొంతల కళ్యాణ్ చంద్ర సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి, ఎల్ఎండి పోలీస్ అధికారులకు, రాజీవ్ రహదారిని పర్యవేక్షిస్తున్న హెచ్ ఆర్ కే కి సమస్యను విన్నవించి ఇట్టి సమస్యపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా కరీంనగర్ హైదరాబాద్ రాజీవ్ రహదారి నిర్మాణ సమయంలో ఆరు కాలనీలు, అలుగునూర్ సబ్ స్టేషన్, ఎస్సారెస్పీ కార్యాలయాలు, పే అండ్ అకౌంట్ ఆఫీస్, మండల విద్యాధికారి కార్యాలయం, మహిళా ప్రాంగణం, ప్రభుత్వ టీచర్ ట్రైనింగ్ సెంటర్, మానసిక వికలాంగుల పాఠశాల పలు దేవాలయాలు ఉన్నందున , రహదారి మీదుగా రాకపోకలు కొనసాగించడానికి ఇక్కడి ప్రాంతంలో పాయింట్ ఏర్పాటు చేయాలని 2012 లో సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు, రోడ్డు గుత్తేదారులకు ఫిర్యాదు చేయడంతో రాకపోకలకు కొనసాగించడానికి వీలుగా ఇక్కడ పాయింట్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. తదనంతరం ఇక్కడి ప్రాంతంలో జరిగిన ఓ ప్రమాద కారణంగా తాత్కాలిక దిమ్మెలు ఏర్పాటు చేసి రోడ్డును మూసివేశారన్నారు. దాదాపు పది సంవత్సరాలుగా తాత్కాలిక దిమ్మెలు ఇక్కడి ప్రాంతంలోనే పెడుతూ రహదారిపై ప్రయాణించకుండా ఆంక్షలు పెడుతూ ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఇక్కడి వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అవసరమైన ఇక్కడి రహదారిని వినియోగంలోకి తీసుకువచ్చి , రాజీవ్ రహదారి మీదుగా రాకపోకలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. లేకపోతే ప్రత్యామ్నాయ దారినైనా చూయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కరీంనగర్ నగరపాలక సంస్థలో ఆరు కాలనీలు ఉన్నట్టు ఎలాంటి ఆనవాళ్లు నేటికీ లేవని , స్వాగతతోరణం తోపాటు రోడ్డు ఇరువైపులా రెండు సిటీ బస్ స్టాప్లు ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

కరీంనగర్ పేరును మార్చాలన్న రాజేందర్‌రావు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- జమియతుల్ ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్

కరీంనగర్, జూలై 08 (జనంసాక్షి) : కరీంనగర్ పేరును మార్చాలని వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాలా రాజేంద్ర రావు తక్షణమే ఉపసంహరించుకోవాలని, సెక్యులర్ పార్టీలో కొనసాగుతూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని జమీయతుల్ ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడుముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. రాజేందర్రావు వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో అధికారంలోకి రావడానికి ముస్లిం మైనార్టీ లందరూ శక్తి వంచన లేకుండా అండగా నిలిస్తే అభివృద్ధి చేయాలి తప్ప చారిత్రక నగరాల పేర్లు మార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. యూపీ తరహా బుల్డోజర్ పాలనను ఆదర్శంగా తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు దళితులు, మైనార్టీల మధ్య దశాబ్దాల కాలం నుంచి విడదీయరాని అనుబంధం ఉందని, ఈరెండు వర్గాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం లో భాగంగానే విభజించు పాలించు అనే బిజెపి, సంఘ్ పరివార్ ల ఎజెండాను, రాజేందర్ రావు ఫాలో అవుతున్నట్టు కనిపిస్తోందని విమర్శించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను మొదటిసారి పార్లమెంటుకు పంపించింది మైనార్టీలేనని లేనని గుర్తు చేశారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించే వాళ్లలో మైనారిటీలు, అంబేద్కరిస్టులతో సమానంగా ఎప్పుడు అగ్రభాగాన ఉంటారని చెప్పారు. రాజేంద్ర రావు తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని కరీంనగర్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ అధిష్టానం ఈ తప్పును సరిదిద్దుకోవాలని లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలు క్షమించరని సూచించారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మైనారిటీలు అందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓటు వేస్తే రాజేందర్ రావు సెక్యులర్ పార్టీలో కొనసాగుతూ అనవసరమైన వ్యాఖ్యలు చేయడం ఒక వర్గాన్ని సంప్రమాశ్చర్యాలకు గురిచేసిందన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
9 జూలై 2024

పిల్లల్లో అతిసారాన్ని ఆపుదాం

ఆరోగ్యవంతమైన దేశానికి ఆరోగ్యకరమైన పిల్లలు అవసరం. మన దేశంలో పిల్లల మరణాలకు అతిసారవ్యాధి ప్రధాన కారణంగా ఉంది. కలుషిత ఆహారం, కలుషిత నీరు త్రాగడం వలన ఈ వ్యాధి సంభవిస్తుంది. మన దేశంలో శిశు మరణాలు ఒక ముఖ్యమైన సమస్యగా తయారైనప్పటికీ పిల్లల మరణాల రేటును తగ్గించడంలో కొంత పురోగతి సాధించడం చెప్పుకోదగ్గ విషయం. పిల్లల మరణాలకు కారణాలు అనేకం. ఇవి ప్రాంతం సామాజిక ఆర్థికస్థితిని బట్టి మారుతూ ఉంటాయి. అతిసారానికి బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు ప్రధాన కారకాలు. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో అత్యంత సాధారణ వైరల్ వ్యాధికారకాలలో రోటవైరస్, నోరోవైరస్, అడెనోవైరస్, ఆస్ట్రోవైరస్లు బాక్టీరియల్ వ్యాధికారక కారకాలలో ఎస్చెరిచియా కోలి, సాల్మోనెల్లా, షిగెల్లా, కాంపిలోబాక్టర్లు పరాన్నజీవి వ్యాధికారకాలలో క్రిప్టోస్పోరిడియం, గియార్డియా, ఎంటమీబా ఉన్నాయి. రోటవైరస్, ఈ.కోలి అన్ని వయసుల పిల్లలలో అత్యంత సాధారణ వ్యాధి కారకాలు. పరాన్నజీవి వ్యాధి కారకాలు మూడు నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలలో ప్రబలంగా ఉంటాయి. అతిసారం వల్ల కలిగే అత్యంత తీవ్రమైన ముప్పు నిర్జలీకరణం. విరేచనాల సమయంలో నీరు, ఎలక్ట్రోలైట్లు (సోడియం, క్లోరైడ్, పొటాషియం, బైకార్బోనేట్) వంటివి విరోచనాలు, వాంతులు, చెమట, మూత్రం, శ్వాస ద్వారా బయటకు పోతాయి. ఈ నష్టాలను భర్తీ చేయనప్పుడు నిర్జలీకరణం సంభవిస్తుంది.

అతిసారం అనేది పిల్లలు ఎదుర్కొనే సాధారణ వ్యాధి. మిషన్ ఇంద్రధనుష్, రోటావైరస్ వ్యాక్సిన్, స్టాప్ డయేరియా ప్రచారానికి మధ్య సంబంధం ఉంది. 2014 సం.లో రోటావైరస్ వ్యాక్సిన్‌ను ప్రవేశపెట్టిన మొదటి దేశం భారతదేశం. జాతీయ జలజీవన్ మిషన్, స్వచ్ఛభారత్ అభియాన్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నెట్‌వర్క్ విస్తరణ దేశంలో డయేరియా కేసులతోపాటు మరణాల తగ్గింపుకు గణనీయంగా దోహదపడ్డాయి. ఇంతకుముందు ప్రభుత్వం డయేరియాను తగ్గించడానికి పక్షం రోజులకోసారి ప్రచారం నిర్వహించేది. అది ఇప్పుడు చాలా విస్తృతమైన సమగ్రమైన ప్రచారానికి పునరుజ్జీవింపజేయబడింది. దేశంలో డయేరియా నిర్వహణ వ్యూహాన్ని బలోపేతం చేసేందుకు ఈ ప్రచారం దోహదపడుతుంది. పిల్లలలో నానాటికీ పెరుగుతున్న డయేరియా సమస్యను పరిష్కరించడానికి శిశు మరణాలను సున్నాకి తీసుకురావడానికి ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తన దీర్ఘకాల ఇంటెన్సివ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్నైట్ ని స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌గా రీబ్రాండ్ చేసింది. 2014 లో ప్రారంభించబడిన ఈ చొరవ నివారణ , రక్షణ మరియు చికిత్స వ్యూహాన్ని పెంచడం, ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్స్ (ఓఆర్‌యస్), జింక్ వినియోగాన్ని పెంచడంపై దృష్టి పెడుతుంది. ప్రచారం 2024 యొక్క నినాదం 'నివారణ, పారిశుద్ధ్యం, ఓఆర్‌యస్‌తో అతిసారాన్ని జాగ్రత్తగా చూసుకోండి', ఇది నివారణ , పారిశుద్ధ్యం సరైన చికిత్స యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

ప్రచార దశ: స్టాప్ డయేరియా ప్రచారం రెండు దశల్లో అమలు చేయబడుతుంది. 14 జూన్ నుండి 30 జూన్ 2024 వరకు ప్రారంభ దశ మరియు 1 జూలై నుండి 31ఆగస్టు 2024 వరకు ప్రచార దశ . ఈ కాలంలోని ప్రధాన కార్యకలాపాలలో డయేరియా సమర్థవంతమైన నిర్వహణ కోసం ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ఇళ్లకు ఆశా వర్కర్ల ద్వారా ఓ ఆర్ యస్, జింక్ కోప్యాకేజీల పంపిణీ, ఆరోగ్య సౌకర్యాలు అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ఓ ఆర్ యస్, జింక్ కార్నర్‌ల ఏర్పాటు మొదలైన కార్యక్రమాలు ఉన్నాయి. ఇందులో అవగాహన ప్రయత్నాలను తీవ్రతరం చేయడం కూడా ఉంది. అదనంగా సమగ్ర సంరక్షణ నివారణను నిర్ధారించడానికి డయేరియా కేసు నిర్వహణ కోసం ప్రచారం సదుపాయాన్ని బలోపేతం చేస్తుంది.

స్టాప్ డయేరియా దృష్టిదాల్చే ప్రాంతాలు : ఆరోగ్య సౌకర్యాల సరైన నిర్వహణ, వినియోగాన్ని నిర్ధారించడం, అవసరమైన వైద్య సామాగ్రి లభ్యతను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉంచడం లాంటి ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం సురక్షితమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించడానికి కఠినమైన నాణ్యత నియంత్రణ చర్యలు స్థిరమైన పద్ధతులను అమలు చేయడం లాంటి పారిశుద్ధ్య ప్రాప్యతను మెరుగుపరచడం మెరుగైన పోషకాహార కార్యక్రమాల ద్వారా అతిసార వ్యాధులకు ప్రధాన కారణమైన పోషకాహార లోపాన్ని పరిష్కరించడం వంటి పోషకాహార కార్యక్రమాలను పెంచడం ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడం లాంటి అంశాలపై స్టాప్ డయేరియా ప్రచారం దృష్టి పెట్టడం జరుగుతుంది. ఈ ఫోకస్ ప్రాంతాలు డయేరియా నిర్వహణ నివారణకు సమగ్ర విధానాన్ని రూపొందించడం, చివరికి పిల్లల మరణాలను తగ్గించడం, మొత్తం ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, తాగునీరు పారిశుద్ధ్య శాఖ, స్త్రీ శిశు అభివృద్ధి శాఖ , పాఠశాల విద్య గ్రామీణాభివృద్ధి పట్టణాభివృద్ధి శాఖ వంటి వివిధ మంత్రిత్వ శాఖలతో కలిసి పని చేస్తోంది. ఈ బహుళ రంగాల విధానం పిల్లల మరణాలను తగ్గించడానికి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి సమగ్రమైన ప్రభావవంతమైన కార్యక్రమాన్ని అందించడానికి ఉద్దేశించిన స్టాప్ డయేరియా ప్రచారానికి మెరుగైన సమన్వయం అమలును నిర్ధారిస్తుంది.

డయేరియాకు కారణాలు: విరేచనాలతో మరణించే పిల్లలు తరచుగా పోషకాహార లోపంతో బాధపడుతుంటారు. దీనివలన వారు డయేరియా బారిన పడే అవకాశం ఉంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో పోషకాహార లోపానికి అతిసారం ప్రధాన కారణం. అతిసార వ్యాధి వ్యక్తి నుండి వ్యక్తికి కూడా వ్యాపిస్తుంది. వ్యక్తిగత పరిశుభ్రత సరిగా లేకపోవడం వల్ల తీవ్రతరం అవుతుంది. ఆహారాన్ని అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తయారుచేసినప్పుడు లేదా నిల్వ చేసినప్పుడు అతిసారం రావడానికి మరొక ప్రధాన కారణంగా చెప్పొచ్చు. అసురక్షిత గృహనీటి నిల్వ నిర్వహణ కూడా ఒక ముఖ్యమైన ప్రమాద కారకం. కలుషిత నీటిలో ఉండే చేపలును ఆహారంగా తీసుకోవడం కూడా వ్యాధికి దోహదపడతాయి.

డీజే మోహన్‌రావు
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

నల్లనేలలో ప్రత్యేక రాజకీయశక్తి?

కోల్ బెల్ట్ ప్రాంతం లో ఇప్పుడున్న రాజకీయ పార్టీ లకు భిన్నంగా ప్రాంతీయ రాజకీయ శక్తి ఏర్పాటు కు అవకాశం ఉన్నదా?ప్రాంతం ప్రయోజనం లక్ష్యంగా కొందరు ఇదే విషయం మీద గంటల తరబడి చర్చించారు. తమ ఆలోచనను గత మూడు వారాలుగా చాలా మంది తో వీరు పంచుకుంటున్నారు. ఏదో ఒకటి మనం చేయాలి! మన ప్రాంతం అన్ని రంగాల్లో వెనుక బడి పోతుంది.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

వెనుక బడేసారు! కాదు, కాదు, వెనుక బడేస్తున్నారు.నిర్లక్ష్యం చేశారు. ఈ చర్చ ఇప్పుడు సర్వత్రా వినిపిస్తున్నది, కనిపిస్తున్నది. నిరుద్యోగులు సైతం ఒక్కటి అవుతున్నారు.సింగరేణి విస్తరించి ఉన్న నల్ల నేల లో త్వరలో రాజకీయ పార్టీ లకు అతీతంగా ఒక రాజకీయ శక్తి, అంటే నూతన పార్టీ ఏర్పాటు,ఆవిర్భావానికి అవకాశాలను కొంత మంది వివిధ రంగాల్లోని మేధావి వర్గం, ముఖ్యంగా కార్మిక, సేవా,పాత్రికేయ రంగం నుంచి ముఖ్యమైన, పరిమిత సంఖ్య లో కూర్చుని కొన్ని గంటలు చర్చలు జరిపారు. గోదావరిఖని లోని ఒక హోటల్ హాల్ లో ఈ సమావేశం జరిగింది. కోల్ బెల్ట్ లో ఎక్కువ శాతం గెలుస్తున్న ప్రజాప్రతినిధులు అందరు కూడ పెద్దగా కోల్ బెల్ట్ ను పట్టించుకోవడం లేదు. స్థానికేతరులకు ఇక్కడి ఆయా రాజకీయ పార్టీ లు టిక్కెట్ లు ఇవ్వడం, వారి వెంట తప్పని సరి పరిస్థితుల్లో కార్యకర్తలు తిరిగి వారిని గెలిపించడం, వారు పెద్దగా ఈ ప్రాంతం ను పట్టించుకోక పోవడం, కొందరు స్థానికులు గెలిచినా వారు సైతం కోల్ బెల్ట్ పట్ల శ్రద్ధ చూపకపోవడం, కరెప్ట్ గా మారడం లాంటి విషయాలు కూడ చర్చకు తెచ్చారు. సింగరేణి ప్రాంతం లో ఇప్పుడున్న బొగ్గు బావులు, ఒకటి, రెండు పవర్ ప్లాంట్ లు, ఆర్ఎఫ్సిఎల్, సిమెంట్ కంపెనీలు తప్ప గత నాలుగు దశబ్దాలు గా ఒక్క పరిశ్రమ రాలేదు.

దశాబ్ద కాలంగా కొత్త బావులు లేవు!

కొత్త గా బొగ్గు బావులు గత దశాబ్ద కాలం లో ఒక్కటి కూడ రాలేదు. 1990 దశకం నుంచి ప్రైవేటికరణ, నూతన, ఆర్థిక పారిశ్రామిక విధానాల కారణంగా సింగరేణి ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. 26 సార్లు గోల్డెన్ హ్యాండ్ షేక్, విఆర్ఎస్ అమలు చేసి కార్మికుల సంఖ్యను తగ్గించేసారు. ఉత్పత్తి 17 మిలయన్ టన్నుల నుంచి 70 మిలయన్ ల కు పెరిగింది. 20 ఏండ్లుగా సంస్థ లాభాల్లో నడుస్తున్నది. సింగరేణి నుంచి పన్నులు,డివిడెంట్లు వేల కోట్లు పిండు కునుడు తప్ప, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పైసా పెట్టబడి పెట్టడం లేదు. బడ్జెట్ లలో కేటాయింపు లేదు. పైగా ఈ ప్రాంతం అభివృద్ధికి సింగరేణి వేల కోట్ల డిఎంఎఫ్టి నిధులు ఇస్తూ వస్తున్నది. వాటినే ఎమ్మెల్యే లు కలెక్టర్ ల ద్వారా వినియోగిస్తూ తాము అభివృద్ధి కి నిధులు తెచ్చినట్లు చెప్పుకుంటారు. సింగరేణి కి అనుబంధ పరిశ్రమలు రాలేదు. పేరుకే కోల్ బెల్ట్ పారిశ్రామిక ప్రాంతం కాని, ఉద్యోగాలు లేవు. ఈ పరిస్థితి లో ఈ ప్రాంతం ఆస్తిత్వం కోసం పోరాటం అవసరం, ఒక నూతన శక్తి అవసరం, ఈ ప్రాంతం వనరులు, ఈ ప్రాంతం లో ప్రతిపక్షం లో అయినా, అధికార పక్షంలో అయినా, చట్ట సభల్లో అయినా, స్థానిక సంస్థల్లో అయినా స్థానికులే ఉండాలి!అప్పుడే ఇక్కడి అన్ని సమస్యలకు ఒక పరిష్కారం లభిస్తుంది, అనే అభిప్రాయం కూడ ఈ సమావేశంలో వ్యక్తం అయింది. అయితే ముందు ఒక బలమైన ప్రజా సంఘంగా ఏర్పడడమా? వేదికగా ఏర్పడడమా? రాజకీయ పార్టీ గా ముందుకు రావడమా? అనే క్లారిటీ సమావేశం లో రాలేదు.

కోల్ బెల్ట్ ప్రయోజనం లక్ష్యంగా!

ఏది ఏమైనా, ఎలా ఉన్నా, అందరినీ కలుపుకుని ప్రాంత ప్రయోజనాలు లక్ష్యంగా ముందుకు సాగాలని, పాలకులకు కోల్ బెల్ట్ సమస్యలను ఎప్పటికప్పుడు దృష్టికి తీసుకుని వెళ్లడం ముఖ్యం గా, ఎజెండగా ఈ సమావేశం భావించింది. త్వరలో మరో విస్తృత సమావేశం ఏర్పాటు చేయాలని నిర్వాహకులు అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశం జరిగి మూడు వారాలు కావస్తున్నది. ఈ నెల చివర మరో సమావేశం ఉంటుందని నిర్వాహక భాద్యతలు చూసిన గోదావరిఖని మిత్రుడు ఒకరు చెప్పారు. నిజానికి పై సమావేశం లక్ష్యం పవిత్రమైనదే! ఇందులో ఎలాంటి అనుమానాలు అక్కర లేదు! అయితే ప్రారంభంలో ఉన్న స్టాండ్ చివరి వరకు ఈ సమూహానికి ఉంటుందా? ఆ మాటల్లో ఉన్న చిత్తశుద్ధి చివరంటూ ఉంటే కాస్త కష్టం అయినా ఉద్దేశం ప్రాంతం ప్రయోజనాలతో కూడుకున్నది కాబట్టి సక్సెస్ అవుతుంది.ఇందుకు చిత్తశుద్ధి, నిజాయితీ అవసరం! అయితే నిత్యం జనంలో ఉండే వారికే ఇది సాధ్యం అవుతుంది.

లక్ష్యం పవిత్రమైనది!

లక్ష్యం పవిత్రమైనది అయితే, దాని ముందు డబ్బు కూడ పని చేయదు! ప్రజల కోసం రాజకీయాలు చేస్తే తప్పని సరిగా ఆలస్యం గా అయినా ప్రజల మద్దత్తు ఉంటుంది.తెలంగాణ సాధన ఉద్యమం లో కోల్ బెల్ట్, ఇక్కడి బొగ్గు గని కార్మికులు, వారి కుటుంబసభ్యులు ముందు వరుసలో ఉన్న విషయం జగమెరిగిన సత్యం! ఉద్యమం లో కీలకంగా వ్యవహరించిన వారిలోని కొందరు కీలకం అయిన వ్యక్తులే పై సమావేశం లో పాల్గొనడం కొసమెరుపు, ఏది ఏమైనా ఇదో మంచి ఆలోచన, ప్రతీ తెలంగాణ ఉద్యమకారుడి గుండెల్లో ఉన్న అభిప్రాయం అనక తప్పదు!ఫలో ఆల్ ది బెస్ట్ చెప్పేద్దాం!

హత్యలు ఎన్‌కౌంటర్లవుతాయా?

హత్యలకు శిక్షలుంటాయి, ఎన్‌కౌంటర్లను గొప్పగా కీర్తిస్తున్నారు. మెడల్స్ ఇస్తున్నారు, ఆక్సిలరి ప్రమోషన్స్ ఇస్తున్నారు. కాని ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే. హత్యలకు ఖచ్చితంగా న్యాయపరమైన శిక్షలు ఉండాలని అర్ధ శతాబ్ధ కాలంగా డిమాండ్ చేస్తూ వస్తుంది. దాని ఆవిర్భావం కూడా బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగానే జరిగింది. ఇప్పుడు ఎన్‌కౌంటర్లనేది బూటకం అనే పదం అవసరం లేకుండానే హత్య చేయాలనుకున్న రాజ్యం ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నాయి. వాటికి శిక్షలు లేని హత్యలుగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా సాగిందే 'దిశ' అనుమానితుల ఎన్‌కౌంటర్ కూడా. దీనిలో సజ్జనార్ ప్రధాన భూమిక నిర్వహించినప్పటికి సుప్రీం కోర్టు నియమించిన సిర్‌పుర్‌కర్ కమీషన్ నివేదిక కూడా ఇది ఇది బూటకపు ఎన్‌కౌంటర్ అని తేల్చినప్పటికి కూడా న్యాయపరమైన విచారణ ముందుకు సాగకుండా సిర్‌పుర్‌కర్ కమీషన్ నివేదికనే పక్కకు తోసిన విధానం ప్రజాస్వామ్యమవుతుందా?

సత్యాన్ని శోధించడంమంటేనే రెండు వైపుల మాట్లాడగలిగితేనే నిజం ప్రజలకు చేరుతుంది. అది అర్ధశతాబ్ధకు పౌరహక్కుల సంఘం కార్యచరన. ఎన్‌కౌంటర్ అంటే ప్రభుత్వ హత్యలనే సత్యాన్ని సామాన్యులకు కూడా అవగాహన కలుగుతుంది. ప్రభుత్వాలు మీడియాలను తమ గెప్పెల్లో పెట్టుకొని భారీ ఎన్‌కౌంటర్, భారీగా ఆయుధాల స్వాధీనం, ఎక్కువ మంది నాయకత్వమే మరణించడం అంటూ చాలా చాలా ప్రకటనలు చేస్తూ విప్లవోద్యమంపై ప్రజలు పెట్టుకున్న ఆశలను దెబ్బకొట్టడానికి ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మానసిక దాడి అని మనందరం అర్ధం చేసుకోవాలి. ప్రభుత్వాలు పాతిక సంవత్సరాలుగా అడవి, ఆదివాసి ఉద్యమం మీద ఉక్కుపాదం మోపాయి. జన్‌జాగరణ్ మంచ్ పేరుతో కలెక్టర్లే ప్రత్యక్షంగా ప్రారంభించిన ఉద్యమ ఆదివాసీలపై యుద్ధం 1990 నుండి 2024 ఆపరేషన్ కగార్ యుద్ధం వారుకు సాగుతున్నాయి. ఈ కగార్ యుద్ధం వరకు ప్రభుత్వాలో కోట్ల కొలది రూపాయలను లక్షలాది బలగాల పోలీస్ దాడులతో ఆదివాసుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఇది 2005లో మొదలైన సాల్వాజుడుం సృష్టికర్త మహేంద్రకర్ణ మరణంతో నిలుపుదల చేయగలిగారు. దానికి ఢిల్లీ యూనివర్సిటి ప్రొఫెసర్ నందిని సుందర్ పిటీషనర్‌గా జస్టిస్ సుదర్శన్ రెడ్డి తీర్పుతో దానికి తెరపడినట్లే అని ప్రజాస్వామ్యవాదులు భావించారు. కాని అది సాల్వాజుడుం ఆగి ఆగకముందే 2009లో ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో వేలాది సిఆర్‌పిఎఫ్ బలగాలు అదే విధంగా సాల్వాజుడుం బలగాలతో కలిసి దాడులు సాగించాయి. ఈ దాడులు ఎంతవరకు సాగాయంటే సామాజిక కార్యకర్త గాందేయవది హిమాంశు కుమార్ 519 కేసులను సుప్రీం కోర్టులో తానే పిటీషనర్‌గా దాఖలు చేసాడు. గత రెండేళ్ళ క్రితం విచారణకు వచ్చిన ఆ కేసు ఎటువంటి విచారణకు నోచుకోకపోగా ఈ కేసులను విచారించడం విప్లవోద్యమాన్ని బలపర్చినట్లుగానే ఆరోపణలు చేసి ఇలా పిటీషనర్‌గా ఉన్నందుకు అతనికి 5లక్షల రూపాయల జరిమానా విధించిన న్యాయవ్యవస్థ నిజస్వరూపాన్ని మనం అర్ధం చేసుకోవాలి. 2016లో మిషన్ 16 పేరుతో ఎస్‌పి కల్లూరి ఆదివాసీ హక్కుల కార్యకర్త సోనిసోరి మీద జర్నలిస్టుల మీద ప్రధానంగా మాలిని సుబ్రహ్మణ్యం అనే స్రోల్ మహిళా జర్నలిస్టు మీద భౌతికంగా దాడులకు పాల్పడ్డారు. ఏది ఏమైనప్పటికి కూడా ఆదివాసీ చైతన్యం ఉద్యమాన్ని బలపరచి ముందుకు తీసుకెళ్ళాయి తప్ప ఏ మిలిటరీ ఆపరేషన్ వారి ఉద్యమాలను నిశ్శబ్ధం చేయలేక పోయాయి. ఆదివాసీలు నిర్బంధాలను ఎదుర్కోవడమే కాదు, నిర్బంధాలను ఎదిరించి నిలబడ్డారు కూడా. ఆదివాసీలు ఈ నేల మాది, ఈ నేలపై హక్కు మాది అంటున్న విషయాలను చర్చించకుండా ప్రభుత్వాలు దాటేస్తూ 1996లో పేసా చట్టం తీసుకువచ్చి గ్రామసభ తర్మాణమే ఫైనల్ అని చెప్పిన ప్రభుత్వాలే పేసా చట్టాన్ని కూడా పట్టించుకోని నేపథ్యంలోనే ఆదివాసీ ఉద్యమాలు బలపడ్డాయనే నగ్న సత్యాన్ని మనందరం గుర్తు చేసుకోవాలి. ప్రభుత్వం తాను ఆదివాసీల కోసం నిర్దేశించిన చర్యలను అమలు పరచకుండా అక్కడ ఉన్న మావోయిస్టు ఉద్యమాన్ని సాకుగా చూసించి ఆదివాసీలపై నిర్బంధాన్ని అమలు చేస్తూ గత పాతిక సంవత్సరాలలో వేలాది మంది ఆదివాసీలను హతమార్చిన స్థితిని మనందరం చూడవచ్చు.

1980లో మావోయిస్టు ఉద్యమం దండకారణ్యంలో ప్రవేశించే నాటికి అప్పటికి కేవలం ఫారెస్టు కాంట్రాక్టర్ల దోపిడీలే ఆదివాసీలపై ప్రధానంగా కొనసాగాయి. కానీ కోట్లాది విలువ కలిగిన వనరుల ఉనికి తెలుసుకున్న తరువాత అమెరికా సామ్రాజ్యవాదం ఆదానీ లాంటి కార్పొరేటర్ల దోపిడీలో ఉద్యమం ఆదివాసీలు తమ హక్కులను సాధించుకోవడానికి ఇంకా బలపడాల్సిన తప్పని పరిస్థితికి నెట్టబడి ఉన్నాయి.

భారత ప్రభుత్వానికి 1993 వరకు ప్రత్యేకంగా ఎటువంటి ఖనిజాలకు సంబంధించి విధానం లేదు. 1957 చట్టంలోనే గనుల త్రవ్వకాన్ని ప్రైవుటు వ్యక్తులకు సంస్థలకు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఆర్థిక సరళీకరణ క్రమం మొదలయిన తర్వాత 1988లో తీసుకువచ్చిన చట్టాలు ఖనిజాల సంరక్షణ, అభివృద్ధి నిబంధనలు ప్రైవేటీకరణను మరింతగా పెంచాయి. 1993లో మొట్టమొదటిసారిగా వచ్చిన జాతీయ ఖనిజ విధానం పూర్తిగా సామ్రాజ్యవాదుల కనుసన్నల్లో, బహుళజాతి సంస్థలతో కుమ్మక్కై ఈ విధానాన్ని 1994లో మరింతగా సవరించి ఇనుప ఖనిజం, రాగి, మాంగనీస్, సీసం, ప్లాటినం మొదలయిన ఖనిజాలలోకి విచ్చలవిడిగా ప్రైవేటు సంస్థలు, బహుళజాతి సంస్థలు ప్రవేశించడానికి వీలు కల్పించారు. ఇలా కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్ ఆఫ్రికా దేశాలకు చెందిన ఎన్నో బహుళజాతి సంస్థలు దేశంలోకి నేరుగా కాని, దళారుల ద్వారా కాని ప్రవేశించడానికి వీలు కల్పించాయి. ఖనిజాల గనులన్నిటిలోకి ప్రవేశించాయి. 2009లో గనుల, ఖనిజాల చట్టంను సులభతరం చేస్తూ ఒక ముసాయిదాను తయారు చేసి రాష్ట్రాలలోని గనుల లీజును క్రమబద్ధీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వమే పూనుకొని రాష్ట్రాల ఖనిజ విధానాన్ని తయారు చేసింది. దీని వలన చత్తీస్‌ఘడ్‌లో ఉన్న 28 రకాల కోట్లాది విలువైన ఖనిజాలను బహుళజాతి కంపెనీలకు అప్పగించడానికి మధ్యభారతాన్ని భారత అర్ధ సైనిక, సైనిక బలగాలతో నింపేసి ఆదివాసీలకు కనీస ప్రాథమిక హక్కులు లేకుండా ప్రభుత్వాల పాలన కొనసాగుతుంది. ఆదివాసీ ఉద్యమాన్ని అణచివేయడానికే నేడు గగనతల దాడులు కూడా కొనసాగిస్తున్నది. ప్రజలుగా ప్రజాస్వామిక వాదులుగా ప్రజలపై వైమానిక దాడుల్ని నిలువరించడంలో గొంతువిప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం.

నేడు భారత ప్రభుత్వం భారత ప్రజలపైనే యుద్ధానికి సిద్ధమైంది. ఆ యుద్ధం 2005లో సాల్వాజుడుంతో ప్రారంభమై నేడు ఆదివాసీలపై నిలబడే వాళ్ళను దేశద్రోహులుగా, ఆదివాసీల హక్కులను అణచివేస్తున్న ప్రభుత్వం వైపు నిలబడ్డవాడిని దేశభక్తుడుగా ప్రభుత్వాలు ప్రచారం చేస్తున్నాయి. కానీ ఇది విరుద్ధమైన ప్రకటన. ప్రజలవైపు నిలబడ్డవాళ్ళే ఎప్పటికైన దేశభక్తులు అవుతారు. ప్రభుత్వం 20 ఏళ్ళుగా ఆదివాసీ ఉద్యమాలను అణచలేకపోయినా, వారిపై విజయం సాధించలేకపోయినా ఇప్పటికి కూడా ప్రభుత్వం గెలుస్తుందని ఆశ ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచించేవాళ్ళెవరికి లేదు. నేడు ఆపరేషన్ కగార్ పేరుతో కేవలం నాలుగు నెలల కాలంలోనే 92 మందిని (ఇంకా పెరగవచ్చు) హత్యచేసి ఎన్‌కౌంటర్ అంటున్నారు. ఇందులో జనవరిలో జరిగినటువంటి 6 నెలల మంగ్లీ పాప తప్ప మిగతావన్ని కూడా కేవలం మూడు నెలల్లోనే జరిగాయి. అందుకే పౌరహక్కుల సంఘంగా ప్రభుత్వమే హత్యలు చేస్తూ, ఎన్‌కౌంటర్‌గా ప్రచారం చేస్తే, అది సరైన విధానం కాదు. ప్రభుత్వాలు ఇప్పటికే ప్రజల విశ్వాసాలను కోల్పోయాయి. ప్రభుత్వాలు ఓటింగ్ కోసమైనా తమల్ని ఎన్నుకోవడం కోసమైనా సరే ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఓట్లను కొంటున్నాయి. ప్రతిపక్ష పార్టీల్లో బలంగా పనిచేసిన వాల్ళు లొంగదీసుకుంటున్నాయి, లేకపోతే హత్య చేస్తున్నాయి. దాంతోనే సగం విశ్వాసాలు ప్రజలు కోల్పోతున్నారు. అదే విధంగా గత అర్ధ శతాబ్ధం పైగా విప్లవోద్యమాలు దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలను నిర్మిస్తుంటే ఆ ఉద్యమకారులను ఇప్పటికే వేలాదిగా ఎన్‌కౌంటర్ పేరుతో హత్యచేసిన ఘనత గతంలో పాలన చేసిన అన్ని ప్రభుత్వాలవె. అయితే ప్రభుత్వాలు ఇంత రాజ్యాంగ ప్రజాస్వామిక ఉల్లంఘనలకు పాల్పడుతూ ప్రజలు మాత్రం రాజ్యాంగ బద్ధంగా చట్టబద్ధంగా మెలగాలని ప్రచారం చేస్తున్నారు. ఇది నైతికత నిజాయితి ఉన్న ప్రభుత్వాలు చేయకూడని పనిగా మేము భావిస్తున్నాము.

ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే అనే నిజం తెలుస్తున్నప్పటికి హత్యలు కూడా ఒక తూటాతో చంపి ఎన్‌కౌంటర్ అనడం లేదు. పురుషుల శరీరాలైతే వారిలో ఏ భాగం కూడా చిత్రహింసలకు గురికాని భాగం ఉందంటే ఎవరం నమ్మలేం. మహిళలైతే వారు మరణించే ముందు వారి శరీరాలపై అమలవుతున్న రాజ్యహింస, లైంగిక హింసలతో ఎవరూ కూడా తట్టుకోవడం లేదు. వారు వాటిని అనుభవించుతున్నందుకు ఎంత మనోక్షోభకు గురవుతున్నారో మనం కనీసం ఊహించలేము. వారిపై ఒకరకమైన లైంగిక హింసను ప్రయోగిస్తూనే వాటిని వీడియోలు తీసి జైలులో బంధీలను బెదిరిస్తున్నట్లుగా కొంతమంది ద్వారా తెలుస్తున్నది. ఎందుకు ఉద్యమాకులంటే ప్రభుత్వానికి ఇంత అసూయ, కోపం. నిజమైన ఎన్‌కౌంటర్ అయితే తూటా గాయాలుంటాయి, మనుషులు చనిపోతారు. దాన్ని కొంత మనం అంగీకరించవచ్చు, కాని నేడు జరుగుతున్న హత్యాకాండ అంతా కూడా ముందుగానే పట్టుకోవడం, చుట్టుముట్టడం, విషాహారం ఇచ్చి వాళ్ళను ముందుగానే బంధీలుగా పట్టుకోవడం, వాళ్ళు నిద్రలో ఉన్నప్పుడు పట్టుకోవడం, ఇవన్నీ కూడా వాళ్ళను అరెస్టు చేసి న్యాయబద్ధంగా శిక్షించే మెందుగా ఉన్న సందర్భాలు. కాని ప్రభుత్వం ఎక్కడ కూడా చట్టబద్ధతను పాటించడం లేదు. పాటించకపోగా తానే కిరాతకంగా, నిర్దాక్షిణ్యంగా పాశవికంగా హత్యలు చేస్తూ, ఎన్‌కౌంటర్‌గా మనల్ని నమ్మంటున్నాయి. మనం ఎలా నమ్ముతాం. పౌరహక్కుల సంఘం శవాలకు కూడా హక్కులుంటాయని నినదించిన సందర్భాలు ఉన్నాయి. చివరికి శవాల స్వాధీన కమిటి, బూటకపు ఎన్‌కౌంటర్ల వ్యతిరేక కమిటితో శవాల గౌరవ అంతిమయాత్రను నిర్వహించిన విధానం అమలులోకి తెచ్చారు. కాని నేడు శవంగా మారడానికి ముందే మనుషులపై అమలవుతున్న అమానవీయ హింసను అది ఎన్‌కౌంటర్ కాదని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడాల్సింది శవాలు ఎలాగో మాట్లాడలేవు. శవాలపై హింసను చూస్తున్న మనం ఖచ్చితంగా మాట్లాడాలి. ఇది ఖచ్చితంగా ఎన్‌కౌంటర్లు కావు. ఎన్‌కౌంటర్ పేరుతో జరుగుతున్న కిరాతకమైన పాశవికమైన హత్యలు.

కాబట్టి ఈ ఆపరేషన్ కగార్ పేరుతో జరిగిన ఎన్‌కౌంటర్లు 27 మార్చ్ 2024 బీజాపూర్ జిల్లా చీపురుబట్టి ఎన్‌కౌంటర్, 3 ఏప్రిల్ 2024 బీజాపూర్ కోర్చిల్ ఎన్‌కౌంటర్, 16 ఏప్రిల్ 2024 కాంకేరి జిల్లా చోటాబెటియా ఎన్‌కౌంటర్,లలో జరిగిన 92 మంది ఎన్‌కౌంటర్ హత్యలు మహిళలైతే మనం మాట్లాడుకోవడానికి కూడా అనువుకాని విధంగానే హింస కొనసాగింది. చివరి 30 ఏప్రిల్ 2024 టేకామెట్ కాకూర్ ఎన్‌కౌంటర్‌లో వృద్ధులు అనే కనీసం జాలి కూడా ల

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తా

ఈటెల రాజేందర్

మల్కాజిగిరి,జూలై 8 (జనంసాక్షి)

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి కాలనీలో తిరుగుతానని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజలు అత్యధిక మెజారిటీతో 3 లక్షల 91 వేల మెజారిటీతో గెలిపించినందుకు సోమవారం మల్కాజిగిరిలోని లక్ష్మీ సాయి గార్డెన్‌లో ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఎంపీగా గెలిచిన తర్వాత మొదటిసారిగా మల్కాజిగిరిలో అడుగుపెట్టిన సందర్భంగా,బిజెపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరిలోని ప్రతి కాలనీకి, ప్రతి బస్తీకి తానే వస్తానని ఒక కార్పొరేటర్ ఎలాగైతే కాలనీలలో బస్తీలలో తిరుగుతాడో అలాగే నేను కూడా మీ వద్దకు తిరుగుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రావణ్ కుమార్, రాజ్యలక్ష్మి,మల్లారెడ్డి,ఆర్కే శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, డిఎన్ వెంకటేష్, బాల్ లింగం, వికే మహేష్, వాసంశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ ముదిరాజ్, నరహరి, తేజ బిజెపి సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో కబ్జాల కూల్చివేత

రాజేంద్రనగర్, జూలై 8(జనం సాక్షి)

ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడితే ఊరుకునేది లేదని చట్టపరమైన క్రిమినల్ కేసును నమోదు చేస్తామని గండిపేట మండల తహసిల్దార్ కె. శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సోమవారం గండిపేట మండలం హిమాయత్ సాగర్ సర్వే నెంబర్ 37 లో 1200 గజాల స్థలం, కిస్మత్పూర్ సర్వేనెంబర్ 132లో ఉన్న ప్రభుత్వ స్థలంలోలో రాజేంద్రనగర్ పోలీసులు బందోబస్తు మధ్య అక్రమ రేకుల షెడ్ల నిర్మాణాలను జెసిబి సహాయంతో రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. ఈ కూల్చివేతలు చేస్తున్న సమయంలో కొందరు ఇది తమ స్థలమని రెవెన్యూ అధికారులతో వారించారు. దీంతో ఎంతకీ వినకపోవడంతో రాజేంద్రనగర్ పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- వన మహోత్సవం లక్ష్యసాధనకు కృషి చేయాలి
- అధికారులతో కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 08 (జనంసాక్షి)

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ కలెక్టర్ గౌతమ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి మీటింగ్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన, అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో (124) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

వనమహోత్సవం లక్ష్యసాధనకు కృషి చేయాలి

అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. ప్రధానంగా ప్రస్తుత-2024 సీజన్లో ఆయా శాఖల వారీగా వన

మహోత్సవంలో భాగంగా నాటాల్సిన మొక్కలకు, సంబంధించిన లక్ష్యాలను గుర్తుచేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవుపలికారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున విరివిగా మొక్కలు నాటాలని, దీన్ని ప్రాధాన్యత అంశంగా తీసుకుని, నిర్ణీత గడువులోపు లక్ష్యం పూర్తిచేయాలని సూచించారు. లక్ష్యాల సాధన కోసం అనువైన స్థలాలను గుర్తిస్తూ, మొక్కలు నాటడంతోపాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని, ఏకకాలంలో ఈ పనులు జరగాలని ఆయన ఆదేశించారు. రూరల్, గ్రామపంచాయతీలలో మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమం, అధికారులు చేపట్టాలన్నారు.

త్వరలో బయోమెట్రిక్ అమలు..కలెక్టర్

జిల్లా కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని త్వరలో అమలు చేస్తున్నామని కలెక్టర్ గౌతమ్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పుస్తకాల విలువ వెలకట్టలేనిది

ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్

కుత్బుల్లాపూర్ జూలై 8 (జనం సాక్షి)

పుస్తకం విలువను వెలకట్టలేమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. సోమవారం జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని షిరిడి హిల్స్‌లో సామాజిక కార్యకర్త దాసు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ గ్రంథాలయ కార్యాలయాన్ని డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేపీ వివేకానంద మాట్లాడుతూ పుస్తకం వజ్రం కంటే విలువైనది అన్నారు. ప్రస్తుత యాంత్రిక జీవనంలో పుస్తకాన్ని చదవడం వలన మానసిక ప్రశాంతతతో పాటు జ్ఞానం లభిస్తుందన్నారు. ఒక మంచి పుస్తకం 100 మంది స్నేహితులతో సమానమన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గ్రంథాలయం ఏర్పాటు చేయాలనే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అశోక్, బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, సీనియర్ నాయకులు ఇద్దరి మారయ్య, యేసు రత్నం, ఇందిరా గౌడ్, విటల్, బ్రహ్మానంద చారి, భద్రప్ప, రాంబాబు, అనిల్, ఎస్ రాజు, కరుణాకర్, నాగేష్, ఎస్ మహేందర్, స్వామి దాసు, షిరిడిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ చంద్రశేఖర్, ఏం శేషు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్

చేవెళ్ల,జూలై 08 (జనంసాక్షి)

గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ ఆఫీస్ ముందు మండల పార్టీ కార్యదర్శి ఎమ్ సత్తిరెడ్డి అధ్యక్షతనలో ఇండ్ల పట్టాల కోసం ధర్నా నిర్వహించి ఆర్డీవో సాయిరాంకు గుడిసెలు వేసుకున్న అర్హులైన వారికి ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ...చేవెళ్ల మండల కేంద్రంలోని 75 వ సర్వే నెంబర్‌లో గత 16 నెలలుగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నీళ్లు కరెంటు లేకున్నా వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, అదేవిధంగా మంచినీరు కరెంటు మొబైల్ టాయిలెట్స్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని

ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభులింగం, జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికెఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్, శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్, చేవెళ్ల మండల సహాయ కార్యదర్శి ఎండి మక్బూల్, డాక్టర్ శౌరీలు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, ప్రధాన కార్యదర్శి శివయ్య, రఘు, నారాయణ, మధులత, విజయమ్మ, జయమ్మ, ఆనందం, నరసింహులు పాల్గొన్నారు.

మంచి విద్యావంతులను తయారు చేయడమే లక్ష్యం

మొయినాబాద్ జూలై 08 (జనం సాక్షి)

తమ విద్యా సంస్థల్లో అభ్యసించే విద్యార్థులను మంచి విద్యావంతులను తయారు చేయడమే లక్ష్యమని పరిశోధనలు చేసేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ క్రిస్టోఫర్‌లు పేర్కొన్నారు. మండలంలోని హిమాయత్ నగర్ గ్రామంలోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో పిహెచ్డి చదువుతున్నాం వరంగల్ జిల్లాకు చెందిన కొనకంచి శ్రీలేఖ జీవ సాంకేతిక శాస్త్ర విభాగంలో ఇన్ విట్రో డెటర్మినేషన్ ఆఫ్ యాంటీ క్యాన్సర్ ఆక్టివిటీస్ ఆఫ్ డై అ రైల్ ఎట్టా నాయిడ్స్ డేరివ్ ఫ్రమ్ గరుగ పిన్నాట రాక్ బి అనే అంశంపై ప్రొఫెసర్ మురళీకృష్ణ పర్యవేక్షణలో పరిశోధన చేయగా సోమవారం యూనివర్సిటీలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ క్రిష్టోఫర్ లు శ్రీలేఖను సోమవారం అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశోధనల ద్వారానే మంచి విషయాలు వెలుగులోకి వస్తాయని... విద్యార్థులు పరిశోధనలు చేయడం అభినందనీయమని

చెప్పారు. పరిశోధనలు చేసే విద్యార్థులకు తమ యూనివర్సిటీ అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరుగుతుందని చెప్పారు. మంచి విద్యావంతులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య రవీందర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య జగదీశ్వర్, సైన్స్ డీన్ ఆచార్య సుందరం, రాజు ఇతర అధ్యాపకులతో పాటు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

దారూర్ మండలాన్ని మాడల్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ రూరల్ జూలై 8 (జనం సాక్షి)

వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు దారూర్ మండలాన్ని మాడల్ మండలం ¬ తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటానని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం గారు ఎంపీపీ విజయలక్ష్మి ఎంపీటీసీ సభ్యుల పదవీ విరమణ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుపల్లి నిర్మాణానికి ఇప్పటికే 110 కోట్లు విడుదల చేశామని అన్నారు. అనంతగిరి వీల్స్ అభివృద్ధి చేయడానికి 500 కోట్లు కేటాయించి పర్యటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తామన్నారు వికారాబాద్ జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం పెద్ద పెద్ద కంపెనీలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులు పదవులు ఆశించకుండా ప్రజాసేవ ఎల్లప్పుడూ చేస్తూ ఉంటే ప్రజలు వారి వెంటే ఉంటారని మళ్ళీ ఎన్నికల్లో గెలుపు సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాములు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్, కో ఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్ తాసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నరసింహులు, గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవేటర్ వాల్ పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ఇంటింటా ఇన్నోవేటర్ 2024 6 వ ఎడిషన్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను నారాయణపేట కలెక్టరేట్ ప్రజావాణి గదిలో సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విడుదల చేశారు.గ్రామీణ ఆవిష్కర్తలు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమం అని ఆమె తెలిపారు. తెలంగాణ అంతటా ఆవిష్కరణల కోసం పెంపొందించే వాతావరణాన్ని కల్పించే అంకితభావంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో, నివాసాలలో చేసిన నూతన ఆవిష్కరణల వీడియోలను పూర్తి వివరాలతో 9100678543 నెంబర్ కు ఆగస్టు 3 వ తేదీలోపు వాట్సప్ చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్, ఏఎస్ డబ్ల్యూ ఓ కన్యాకుమారి, కలెక్టరేట్ ఏవో నర్సింగ్ రావు, ఈ డీ ఎం విజయ్, టీఎస్ ఐసి జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు ఎమ్మెల్యే భరోసా

అధైర్యం వద్దు ఆరోగ్యంపై దృష్టి నిలుపు

నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 08(జనంసాక్షి):

అధైర్య పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అండగా ఉంటానని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు మునిసిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన మడిగల గోపాల్ కొద్దిరోజుల క్రితం గుండెకు సంబంధించిన చికిత్స తీసుకొని నివాసంలో విశ్రాంతి పొందుతున్న సంగతి తెలుసుకొని ఆయనను పరామర్శించి అధర్య పడవద్దు అని భరోసా కల్పించారు. మెరుగైన ఆరోగ్యానికి ఆహార నియమాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాసులు నాయకులు మిడిదొడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు సామాజిక సేవలు ఎంతో అవసరం

- హైదరాబాద్ శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరయ్య ప్రజాపతి
- హిమాయత్ నగర్ యువకుడికి ప్రతిభా పురస్కారం

మొయినబాద్ జూలై 08 (జనం సాక్షి)

సమాజ సేవ ఉపాధి కల్పించడంతోనే పేదరిక నిర్మూలనకు సహకరించిన వారవుతారని హైదరాబాద్ శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరయ్య ప్రజాప్రతి అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ గ్రామంలో గత 15 సంవత్సరాల నుంచి శివ మంజు క్లే ఐడల్ మ్యానుఫ్యాక్చర్ ట్రేడర్స్ తో మట్టి గణపతి విగ్రహాలు హోల్సేల్ ధరలకు విక్రయించడంతోపాటు నగరంలోని పలు ప్రభుత్వ సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకు లక్షల మట్టి గణపతులను ప్రతి సంవత్సరం విక్రయిస్తున్నారు. ఈ గణపతులు తయారు చేయడానికి పలువురికి జీవనోపాధి కల్పిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతి లను తయారు చేస్తుండడంతో గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై నగరంలో మట్టి గణపతులను చూసి శివ మంజు క్లీన్ మ్యానుఫ్యాక్చర్ నిర్వహకులు శివను గవర్నర్ తమిళసై అభినందించారు. దీంతో శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సి వరకవీ సిద్ధప్ప జయంతి వేడుకల్లో భాగంగా తొలి తెలుగు తెలంగాణ రాష్ట్ర శాలివాహన సామాజిక కవి అయినటువంటి సిద్ధప్ప జయంతి లో భాగంగా పలువురు యువకులను అభినందిస్తూ వారు చేస్తున్న సేవలు పలువురికి జీవనోపాధి కల్పిస్తున్న వారిని గుర్తించి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కులవృత్తి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి ప్రతిభ కనబరిచిన వారిలో పర్యావరణ పరిరక్షణకు ఉపయోగిస్తున్న మట్టి గణేశుల తయారీని అభినందిస్తూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివమంజు క్లే ఐడల్ హిమాయత్ నగర్ వారిని ఘనంగా సన్మానించి షీల్డ్ బహుకరించారు ..ఈ సందర్భంగా చైర్మన్ వీరయ్య ప్రజాప్రతి మాట్లాడుతూ సామాజిక సేవ కళా రంగం క్రీడారంగం కులవృత్తి వాణిజరంగం కవులు రచయితలు నృత్యాలు సంగీత చిత్రలేఖన శిల్పిలో వారి కృషి పట్ల అభినందిస్తూ ప్రతిభ కనబరిచిన శాలివాహన పురుషులను పురస్కారంతో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. సమాజంలో అందరికీ ఉపయోగపడేలా ఉన్నవాటిని నిర్వహించినప్పుడే వారికి మంచి గుర్తింపు లభిస్తుందని సూచించారు. మట్టి గణపతిలను తయారీలో శివ మంజు క్లే ఐడల్ మ్యానుఫ్యాక్చర్ హోల్సేల్ ధరలకు నగరంలోని ప్రభుత్వ సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో విక్రయిస్తున్నారని గుర్తించి సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు .ఈ సన్మాన కార్యక్రమంలో ట్రస్ట్ డెవలప్మెంట్ అధికారి లక్ష్మీరాజ్యం ట్రస్ట్ సభ్యులు రాజు వెంకటరామయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ జానకిలతో కలిసి

మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని, రాష్ట్ర మంత్రులతో పాటుగా, ప్రభుత్వ సలహాదారులు, ఎంపిలు, ఎమ్మెల్సిలు, ఎమ్మెల్యే లతో కలిసి ఉమ్మడి జిల్లా కు సంబంధించిన పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించే 'సమీకృత జిల్లా అధికారుల సముదాయం 'సమావేశ మందిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఏర్పాట్ల పై ఎమ్మెల్యే పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిడి డి ఆర్డిఎ నర్సింహులు, డిపిఆర్ఓ శ్రీనివాసులు, డిఎఫ్ఓ సత్యనారాయణ, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ మరియు అధికారులు పాల్గొన్నారు.

లింకు రోడ్లతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం

ఎమ్మెల్యే వివేకానంద గౌడ్

కుత్బుల్లాపూర్ జూలై 8 (జనం సాక్షి)

లింకు రోడ్ల ద్వారా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించవచ్చని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్‌లో డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూదేవి హిల్స్ లో ఉన్న హై టెన్షన్ లైన్ కింద నుండి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం కేపీ వివేకానంద మాట్లాడుతూ లింకు రోడ్లను ఏర్పాటు చేయడం వలన జగద్గిరిగుట్ట ప్రజలకు భూదేవి హిల్స్ మీదుగా కూకట్పల్లికి వెళ్లే రహదారి సులభతరం అవుతుందన్నారు. లింకు రోడ్లు వేయడం వలన ట్రాఫిక్ సమస్య పరిష్కరించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా భూదేవి హిల్స్, లెనిన్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, కొలుకుల జైహింద్ ,సీనియర్ నాయకులు ఎత్తరి మారయ్య, విటల్ ముదిరాజ్, కృష్ణ, సోమయ్య, కె.వి.రాజు, అయోధ్య, తారా సింగ్, దాసు, మల్లా చారి, త్రివేణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 08(జనంసాక్షి):

నాగర్ కర్నూల్ మునిసిపాలిటీలో ప్రజలు అధికంగా విద్యుత్ మురికి కాలువల మరియు చెత్త బండ్ల నిర్వహణపై ఫిర్యాదులు చేస్తున్నారని కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కౌన్సిలర్ల సహకారంతో ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి సూచించారు. సోమవారం మునిసిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కేంద్రం విస్తరిస్తున్న సందర్భంలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి తన వద్దకు తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. పారిశుద్ధ్యం తాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి సారించకపోతే ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే వాటిని పరిష్కరించేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తూ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జిల్లా మెడికల్ కళాశాల స్థాయిని పెంచేందుకు 300 నుంచి 600కు అనుమతులు నివ్వడం జరిగిందని త్వరలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పూర్తి ప్రతిపాదనలను సిద్ధం చేసి అనుమతులు తీసుకుంటామని త్వరలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. శానిటేషన్ సమస్య పట్టణంలో అధికంగా ఉందని జిల్లా ఆసుపత్రిలో కూడా నెలకొని ఉందని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని ముఖ్యంగా మున్సిపల్ అధికారులు ఫిర్యాదులకు స్పందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రించండి

ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి

సంగారెడ్డి ప్రతినిధి, జూలై 8 (జనంసాక్షి)

జిల్లావ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీ నియంత్రించాలని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ యాదవ్ కలెక్టర్ వల్లూరి క్రాంతికి వినతి పత్రం అందజేశారు. ప్రజావాణిలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అనంతరం రమేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేసి మధ్యతరగతి కుటుంబాలకు విద్యను అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా విద్యాధికారి నిర్లక్ష్యంతోనే ఫీజుల నియంత్రణ చేయలేకపోతున్నారన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జిల్లా విద్యాధికారి పాఠశాలలను సందర్శించలేదని ఎవరైనా ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్య తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపోయినప్పటికీ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సదాశివపేట, సంగారెడ్డి, పటాన్చెరు, జహీరాబాద్, నారాయణఖేడ్ పట్టణాలలోని ప్రైవేట్ పాఠశాలలో అధిక పీజీ వసూలు చేస్తున్నారు. వారి పైన కలెక్టర్, డీఈవో చర్య తీసుకొని ప్రైవేట్ పాఠశాలలో తనిఖీ చేయాలని తీన్మార్ మల్లన్న టీం డిమాండ్ చేస్తుందన్నారు.

నూతన ఆవిష్కరణలపై దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో జులై 08 (జనంసాక్షి)

మన చుట్టూ ఉన్న సమస్యలను సులభంగా పరిష్కరించే నూతన ఆవిష్కరణలపై తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేటివ్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే 'ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. సోమవారం ఐడిఓసీలోని కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏం నగేష్‌తో కలిసి 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ గోడపత్రిక ఆవిష్కరించారు. సాధారణ జీవనవిధానంలో వయసుతో సంబంధం లేకుండా వృత్తి, వ్యాపారాల్లో ఎదురయ్యే సమస్యలు, సవాళ్లను తమ స్వీయ ఆలోచనల ఆధారంగా స్థానికంగా ఉన్న పరికరాలతో నూతన వస్తువులను రూపొందించి ప్రదర్శించడమే దీని ఉద్దేశ్యమని తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు వారి అద్భుతమైన ఆలోచనలు ప్రాజెక్టులను ఇందులో సమర్పించవచ్చని అన్నారు. ఈ ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలకు ఆగస్టు 15న అవార్డు ప్రదానోత్సవం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా ఇన్నోవేషన్ మిత్ర పేరుతో ప్రత్యేక నిపుణుల్ని నియమించినట్లు చెప్పారు. మూడు నెలల కాలానికి (జులై-సెప్టెంబర్ 2024) వీరు ఆన్-గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసి, జిల్లా అధికారులు, ఎన్జీఓలు, పౌర సమాజ సంస్థలు గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమవడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. జిల్లాలోని ఔత్సాహికులైన ఆవిష్కర్తలు 100 పదాలతో తాము రూపొందించిన ఇన్నోవేటర్ వివరాలు, నాలుగు ఫొటోలు, 2 వీడియోలు, ఆవిష్కర్త పేరు, వయస్సు, వృత్తి, గ్రామం, జిల్లా పేరుతో ఆగస్టు 3 లోపు 9100678543 నెంబర్కు వాట్సప్ పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ సెల్ జిల్లా సమన్వయకర్త శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

డీఎస్పీ ఎన్ లింగయ్య

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్ లింగయ్య ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 06 మంది బాధితులు డిఎస్పీ ని కలిసి సమస్యలను తెలిపి అర్జీలు ఇవ్వడం జరిగింది.వారి సమస్యలను విన్న డీఎస్పీ సంబంధిత సిఐ, ఎస్ఐ పోలీసు అధికారులకు ప్రత్యక్షంగా ఫోన్ లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించినచో చాలా వరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు, బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్నా దర్యాప్తు పూర్వాపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు కంప్లైంట్ చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుంచుకోవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, జూలై 8 (జనం సాక్షి)

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బియం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి 45 ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగరావులతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్

వనపర్తి బ్యూరో జులై 08 (జనంసాక్షి)

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఐ.డి ఒ సి ప్రజావాణి హాల్లో, జడ్పీ సీఈఓ యాదయ్యతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదులను పరిష్కరించి ఆన్లైన్ లో నమోదు చేయాలని, పరిష్కారం కాని వాటికి ఉన్నతాధికారులకు, లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మఖ్తల్‌లో భారీ చోరీ

66 తులాల బంగారం, 50వేల నగదు అపహరణ

మక్తల్ జూలై 08 (జనంసాక్షి)

మక్తల్ పట్టణ కేంద్రంలోని సంగంబండలో ఉన్న ద్వారక నగర్‌లో నివాసం ఉంటున్న చిగుళ్ళపల్లి రాఘవేంద్ర అనే వ్యక్తి ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. సమాచారాన్ని తెలుసుకున్న ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మధ్య రాత్రి తమ ఇంటి సభ్యులందరూ గాఢ నిద్రలో ఉండగా మధ్య రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వంటగది తలుపులు విరగొట్టి ఇంటిలోకి ప్రవేశించారు. బీరువాలో ఉంచిన 66 తులాల బంగారం, 50,000 నగదును గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లినట్లు తెలిపారు తెల్లవారుజామున ఇంట్లోకి వెళ్లి చూస్తే బీరువా తలుపులు తెరిచి బట్టలు చిందరవంతరంగా పడి ఉన్నాయని యజమాని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు చుట్టుపక్కల ఉన్న సిసి కెమెరాలను పరిశీలిస్తున్నారు.

ఉమ్మడి జిల్లా అభివృద్ధే లక్ష్యం..!

ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పాలమూరు మొత్తం అభివృద్ధి చెందాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజాపాలన జరుగుతుందని, ముఖ్యమంత్రి పాలనలో ఒక నూతన ఒరవడి కొనసాగిస్తూ, ప్రతి వారం పదిరోజులకు రాష్ట్రంలోని ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహించే సమీక్షల్లో ఉమ్మడి జిల్లాల్లో ఉన్న అన్ని సమస్యల పైన సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన సమస్య గా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు గురించి ఉంటుందని ఆయన చెప్పారు. ఇప్పటివరకు పలు సమస్యల పైన మంత్రులతో , అధికారులతో ఇప్పటికే సమీక్ష చేయడం జరిగిందని, మంత్రులు ముఖ్యమంత్రికి ప్రెసెంటేషన్ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు . నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఉమ్మడి జిల్లా మొత్తానికి ఉపయోగపడే విధంగా అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు వీలైనన్ని నిధులు కూడా ప్రభుత్వం నుంచి తెచ్చేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. మెడికల్ కాలేజీ లో అవసరమైన మేరకు అధ్యాపకులు మరియు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. గత బిఆర్ఎస్ పాలనలో విద్య, వైద్యం వివక్షకు, విధ్వంసానికి గురైనట్లు ఆయన ఆరోపించారు. పశ్చిమ పాలమూరు జిల్లా వలసతోటి ఆగమైందని అందుకే 5 వేల కోట్లతో కొడంగల్, నారాయణ పేట ఎత్తిపోతల పథకంతో పాటుగా పలు అభివృద్ధి పనులను చేపట్టాలని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలంతా పట్టుబట్టి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని, మాకు ప్రాంతంతో, పార్టీలతో పనిలేదని పాలమూరు అభివృద్ధి యే ప్రధానం అని ఆయన స్పష్టం చేశారు. పాలమూరు యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాకు సంబంధించినదని, ఉమ్మడి జిల్లాల్లో ఉన్న వివిధ సంస్థలు ఈ సంస్థ పరిధిలోనే కొనసాగుతాయని, పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయల నిధులు రావడంతో ఉమ్మడి జిల్లా విద్యావ్యవస్థకు మంచి రోజులు వచ్చినట్లు తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో లా కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటుకు అడుగుల పడుతున్నట్లు ఆయన తెలిపారు. బూత్ పూర్, జడ్చర్ల, మహబూబ్ నగర్ ట్రైజంక్షన్ వద్ద ప్రభుత్వ భూములు ఉన్నాయని, దానిని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఏర్పాటు చేస్తే మూడు రాష్ట్రాలకు లబ్ది చేకూరుతుందని ఆయన గుర్తు చేశారు. విద్య, వైద్యం మరియు స్కిల్ డెవలప్మెంట్ పరంగా అభివృద్ధియే ప్రధానంగా తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్ , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐఎన్టిసి రాములు యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, పార్టీ నాయకులు ఫయాజ్ , తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

మొక్కలు విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం నారాయణపేట మండలం అప్పక్ పల్లి మెడికల్ కాలేజీ దగ్గర వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, వర్షాలు సకాలంలో పడాలంటే మొక్కలు విరివిగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

వ్యాపారుల చేతిలో చెరువు శిఖం కబ్జా

కబ్జా నుండి కాపాడాలని కాంగ్రెస్ నాయకుల వినతి

చేర్యాల జూలై 08 (జనంసాక్షి):

చేర్యాల మండలంలోని నాగపురి గ్రామ శివారులో నల్ల పోచమ్మ చెరువు శిఖం భూమిని రియల్ ఎస్టేట్ కబ్జాదారుల నుండి కాపాడాలని కోరుతూ నల్ల పోచమ్మ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేర్యాల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గూడెపు మహేష్, డైరెక్టర్ ఆరుట్ల వినీత్‌లు మాట్లాడుతూ.. నాగపురి గ్రామ రెవెన్యూ శివారులో 22 ఎకరాల 2 గుంటల భూమిలో ఎఫ్ టీఎల్ పరిధిలో 13 ఎకరాల భూమి ఉన్నదని, గతంలో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పర్యవేక్షణలో ఉమ్మడి వరంగల్ మెదక్ అసిస్టెంట్ డైరెక్టర్ సమక్షంలో చేర్యాల, జగదేవపూర్ తహసిల్దార్‌లు, నాగపురి, తీగల్ నర్సాపూర్ గ్రామాల ప్రజా ప్రతినిధులు కలిసి చెరువు శిఖం భూమిని ఎఫ్‌టిఎల్ హద్దులు నిర్ణయించి పంచనామ చేసి ఏప్రిల్ 2014సంవత్సరంలో ఆర్సి నంబర్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్నేసి అక్రమంగా కబ్జా చేసి ప్లాట్లు కొట్టి ఇంటి నిర్మాణాలు చేపట్టారని పేర్కొన్నారు. నల్ల పోచమ్మ దేవస్థాన చెరువు శిఖం భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ పాలకవర్గం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆరుట్ల వినీత్, వెంకటస్వామి, విజయలక్ష్మి, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ గీతకు వైద్యరత్న పురస్కారం ప్రధానం

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

జిల్లా కేంద్రంలో గీత హాస్పిటల్ ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ సమాజంలో పేద ప్రజల బాగుకోరకు జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఆమె అందించిన వైద్యసేవాలను గుర్తించి వైద్య రత్న పురస్కారాన్ని హైదరాబాద్ మదర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించిన జాతీయ డాక్టర్స్ డే సెలబ్రేషన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫ్లానింగ్ బోర్డ్ వైస్ చేర్మెన్ డాక్టర్ చిన్న రెడ్డి రాష్ట్ర బిసి కమిషన్ చేర్మెన్ కృష్ణ మోహన్ రావులు గజ మాల శాలువతో సత్కరించి పురస్కారాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రాణం పోసే దేవుడు కన్నా ప్రాణం నిలిపే వైద్యులు మిన్న అని దైవ సమానులు వైద్యులని సమాజంలో పేదలకు డాక్టర్ గీత విశ్వనాథ్ అందించిన వైద్యసేవలు అభినందనీయమన్నారు.

ఎంపీ సురేష్ షెట్కార్‌ను కలిసిన కాసుల బాలరాజ్

నాగర్కర్నూల్ జులై 08 (జనం సాక్షి)

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్గా కాసుల బాలరాజ్ నియామక ఉత్తర్వులు సోమవారం రావడంతోఎంపీ సురేష్ శెట్కార్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని దానికి నిదర్శనమే కాసుల బాలరాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, నగేష్ శెట్కార్, మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్ పాల్గొన్నారు.

మయూరి నగర్ కమిటీకి అభినందనలు తెలిపిన కార్పోరేటర్ పుష్పమ్మ

రామచంద్రాపురం/అమీన్పూర్బీ జులై 07 (జనంసాక్షి)

రామచంద్రాపురం డివిజన్లోని మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని కార్పొరేటర్ పుష్ప నాగేష్ సోమవారం అభినందించారు. మయూరి నగర్ నూతన అధ్యక్షులు మాధవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు కార్పొరేటర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సభ్యులను కార్పొరేటర్ సన్మానించారు. మయూరి నగర్ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కమిటీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాజు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాణిక్య రెడ్డి, రమేష్ బాబు, జలముల బాలరాజు, అంజయ్య, కృష్ణ, వీరిశెట్టి, సత్యనారాయణ, కమలాకర్ రెడ్డి, ప్రభు గౌడ్, చక్రవర్తి, రాజు, కోటేశ్వర్ రావు, భాస్కర్, మోహన్ రెడ్డి, రాజేశ్వర్, నాగభూషణం, లింగం, శ్రీధర్, వసీం కాలనీ వాసులు పాల్గొన్నారు.

నెల్సన్ మండేలా

నల్ల జాతి సూర్యుడు

ది జర్నీ ఫ్రమ్ ప్రిసనర్ టు ప్రెసిడెంట్

మండేలా గురుంచి చాలా మందికి తెలియని విషయాలు:

నెల్సన్ మండేలా యొక్క అసలు పేరు రోలిహ్లాహ్లా, దీని అర్థం "చెట్టు కొమ్మను లాగడం" లేదా "సమస్యలు కలిగించేవాడు" అని శోసాలో అర్థం. ఆఫ్రికన్ పిల్లలకు ఇంగ్లీషు పేర్లు పెట్టే ఆచారాన్ని అనుసరించి, అతని మొదటి రోజు పాఠశాలలో అతని ఉపాధ్యాయుడు నెల్సన్ అనే పేరు పెట్టాడు. రాజకీయ కార్యకర్తగా ఉన్న సమయంలో, మండేలా గుర్తుపట్టకుండా ఉండటానికి అనేక మారుపేర్లను ఉపయోగించారు. అతని మారుపేర్లలో ఒకటి "డేవిడ్ మోత్సమయి", అతను ఏ ఎన్ సి కి మద్దతునిచ్చేందుకు ఆఫ్రికా అంతటా ప్రయాణిస్తున్నప్పుడు ఈ పేరుని ఎక్కువగా ఉపయోగించాడు. 1994లో మండేలా పేరు మీద ఆర్కిడ్ పూల జాతికి పేరు పెట్టారు. "డెంద్రోబియం నెల్సన్ మండేలా" అని పిలిచే ఈ పువ్వు మండేలా లెగసీని ప్రతిబింబించే చిహ్నం. మండేలా 2010 ఫిఫా ప్రపంచ కప్ ముగింపు వేడుకలో దక్షిణాఫ్రికాలో చివరిసారిగా బహిరంగంగా కనిపించాడు.

నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం జూలై 18, దీనిని మండేలా డే అని కూడా పిలుస్తారు, ఇది నెల్సన్ మండేలా పుట్టినరోజు అయిన ఈరోజును ప్రతి సంవత్సరం అతని జ్ఞాపకంగా జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి నవంబర్ 2009లో అధికారికంగా ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. 1918 జూలై 18లో జన్మించిన నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో 27 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. 1990లో జైలు నుండి విడుదలైన తర్వాత వర్ణవివక్షను రూపుమాపేందుకు 1994లో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించటానికి చర్చలకు నాయకత్వం వహించి దక్షిణాఫ్రికా యొక్క మొట్టమొదటి నల్లజాతి అధ్యక్షుడయ్యాడు. అతను అధ్యక్ష పదవిలో ఉండగా చేసిన పరిపాలన, అతని చర్యలు, న్యాయం, సమానత్వం మరియు మానవ హక్కుల కోసం పోరాటానికి చిహ్నంగా అతడిని మార్చాయి. మండేలా దినోత్సవం కేవలం అతని జీవితం, అతని జ్ఞాపకాలు నెమరువేసుకొనే రోజు మాత్రమే కాదు, ప్రపంచాన్ని ఉన్నత స్థానానికి మార్చడానికి అంతర్జాతీయంగా ఉన్న వ్యక్తులకు వారియొక్క కర్తవ్యబోధనకు పిలుపు కూడా అని చెప్పవచ్చును.

అసలు ఎందుకు మండేలా అన్ని సంవత్సరాలు జైలు జీవితం గడపవలసి వచ్చింది?

ఒక్కమాటలో చెప్పాలంటే "వర్ణవివక్ష". ఆరోజుల్లో దక్షిణాఫ్రికాలో జాతి విభజన మరియు వర్ణ వివక్షపై వ్యతిరేకంగా పోరాడినందుకు, దానికి నాయకత్వ పాత్ర కారణంగా నెల్సన్ మండేలా 27 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించవలసి వచ్చింది. నెల్సన్ మండేలా ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ లో ప్రముఖ సభ్యుడు. ఇది వర్ణవివక్షను అంతం చేయడానికి అంకితమైన సంస్థ. అతను ఏ ఎన్ సి యొక్క యూత్ లీగ్ కు కో ఫౌండర్. 1961లో మండేలా ఏ ఎన్ సి యొక్క సాయుధ విభాగం ఉమ్ఖోంటో వి సిజ్వే (స్పియర్ ఆఫ్ ది నేషన్)ని స్థాపించి, ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు వ్యతిరేకంగా విధ్వంసక కార్యకలాపాలను నిర్వహించడానికి సహాయం చేశాడు, ఇది ప్రాణనష్టం కలిగించకుండా వర్ణవివక్ష పాలనపై ఒత్తిడి తెచ్చే లక్ష్యంతో మాత్రమే ఈ సాయుధ విభాగం పనిచేసేది. మండేలాను మొదటిసారిగా 1956లో అరెస్టు చేసి 155 మంది ఇతర కార్యకర్తలతో పాటు దేశద్రోహం కేసు పెట్టారు. సుదీర్ఘ విచారణ తర్వాత 1961లో నిందితులందరినీ నిర్దోషులుగా విడుదల చేశారు. 1962లో చట్టవిరుద్ధంగా దేశం విడిచిపెట్టి, కార్మికులను సమ్మెకు ప్రేరేపించినందుకు మండేలాను మళ్లీ అరెస్టు చేసి ఐదేళ్ల జైలు శిక్ష విధించారు. 1963లో అతను ఈ శిక్షను అనుభవిస్తున్నప్పుడు మండేలా మరియు ఇతర ఏ ఎన్ సి నాయకులను రివోనియా ప్రధాన కార్యాలయంలో అరెస్టు చేశారు. ఇది ప్రసిద్ధ రివోనియా విచారణకు దారితీసింది. ప్రభుత్వంపై విధ్వంసం, రాజద్రోహం, హింసాత్మక కుట్ర వంటి అభియోగాలు మోపారు. విచారణ సమయంలో మండేలా డాక్ నుండి తన ప్రసిద్ధ ప్రసంగం చేసాడు, అక్కడ అతను వర్ణవివక్షను అంతం చేయడానికి "నేను చనిపోవడానికి సిద్ధంగా ఉన్నాను" అని పేర్కొన్నాడు. 1964 జూన్ 12 న మండేలా మరియు మరో ఏడుగురు నిందితులకు జీవిత ఖైదు విధించబడింది, వారు నాలుగు ఆరోపణలపై దోషులుగా తేల్చబడ్డారు. మండేలా మొదట్లో రాబెన్ ఐలాండ్ జైలులో ఖైదు చేయబడ్డాడు, అక్కడ అతను పోల్స్‌మూర్ జైలుకు మరియు తరువాత విక్టర్ వెర్స్టర్ జైలుకు బదిలీ చేయబడి 27 సంవత్సరాల జైలు శిక్షను అనుభవించాడు. వర్ణవివక్ష వ్యతిరేక పోరాటానికి అచంచలమైన నిబద్ధత అతని రాజీ లేని పోరాటం వలన మండేలా జైలు శిక్ష చాలా కాలం కొనసాగింది. దక్షిణాఫ్రికా ప్రభుత్వం మండేలా ప్రభావాన్ని అణిచివేసేందుకు మరియు వర్ణవివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని అరికట్టడానికి అతన్ని చాలా కాలం పాటు జైలులో ఉంచింది. వర్ణవివక్ష పాలనపై పెరుగుతున్న దేశీయ మరియు అంతర్జాతీయ ఒత్తిడి మధ్య 27 సంవత్సరాల జైలు శిక్ష తర్వాత మండేలా చివరకు 1990 ఫిబ్రవరి 11న విడుదలయ్యారు. అతని విడుదల వర్ణవివక్షను అంతం చేయడానికి నాంది పలికింది. నెల్సన్ మండేలా యొక్క సుదీర్ఘ జైలు జీవితం వర్ణవివక్ష పై పోరాటంలో మిలియన్ల మందికి ఆశాజ్యోతిని చేసింది. దక్షిణాఫ్రికాను ప్రజాస్వామ్యం వైపు నడిపించే అతని సామర్థ్యం అద్భుతమైన నాయకుడిని మరియు రాజనీతిజ్ఞుడిని చేసింది.

నెల్సన్ మండేలా వర్ణవివక్షకు వ్యతిరేకంగా చేసిన పోరాటానికి, శాంతి, మానవ హక్కులను ప్రోత్సహించడానికి చేసిన కృషికి గుర్తింపుగా అనేక అవార్డులు అందుకున్నారు. దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షను శాంతియుతంగా అంతం చేయడానికి, ప్రజాస్వామ్యాన్ని స్థాపించడానికి చేసిన కృషికి 1993లో నోబెల్ శాంతి బహుమతిని ప్రదానం చేయబడింది. అంతేకాకుండా ఆర్డర్ ఆఫ్ మెరిట్ (యునైటెడ్ కింగ్‌డమ్, 1995), ఆర్డర్ ఆఫ్ సెయింట్ జాన్ (యునైటెడ్ కింగ్‌డమ్, 2004), ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడం (యునైటెడ్ స్టేట్స్, 2002), ఆర్డర్ ఆఫ్ లెనిన్ (సోవియట్ యూనియన్, 1990), కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ కెనడా (కెనడా, 1998) అవార్డులు దక్కాయి. అంతేకాకుండా మండేలాకు హార్వర్డ్ విశ్వవిద్యాలయం, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం మరియు ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో సహా ప్రపంచవ్యాప్తంగా 50 కంటే ఎక్కువ విశ్వవిద్యాలయాల నుండి గౌరవ డిగ్రీలను పొందారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న1990 లో, అంతర్జాతీయ గాంధీ శాంతి బహుమతి 2000 లో ప్రధానం చేయబడ్డాయి. ఒలింపిక్ ఆర్డర్ (గోల్డ్, 1994) అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీచే ప్రదానం చేయబడింది.

మండేలాకు గాంధీ ఆదర్శం:

నెల్సన్ మండేలా భారతదేశంతో బలమైన సంబంధాన్ని కలిగి ఉన్నారు మరియు మహాత్మా గాంధీ యొక్క అహింస సిద్ధాంతం ద్వారా గాఢంగా ప్రభావితమయ్యారు. గాంధీ సత్యాగ్రహం సూత్రాల ద్వారా మండేలా ఎంతో స్ఫూర్తి పొందారు. వర్ణవివక్ష వ్యతిరేక ఉద్యమంలో తన స్వంత వ్యూహాలను ప్రభావితం చేసినా కూడా హింసను ఆశ్రయించకుండా అణచివేతను నిరోధించడానికి గాంధీ యొక్క విధానాన్ని అతను ఒక శక్తివంతమైన పద్ధతిగా భావించాడు. సామాజిక న్యాయం మరియు మానవ హక్కుల పై గాంధీ యొక్క ప్రభావం మండేలాతో ప్రతిధ్వనించింది. ఇద్దరు నాయకులు జాతి వివక్ష మరియు అన్యాయం యొక్క లోతుగా పాతుకుపోయిన వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడారు. భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా గాంధీ చేసిన పోరాటం దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా మండేలా చేసిన పోరాటానికి సమాంతరంగా ఉంది. మండేలా తరచుగా గాంధీని తన సొంత పోరాటానికి ప్రేరణగా సూచించేవారు. నెల్సన్ మండేలా మరియు భారతదేశం మధ్య సంబంధం, అలాగే మహాత్మా గాంధీతో అతని అనుబంధం, న్యాయం, సమానత్వం మరియు అహింసాత్మక సిద్ధాంతాన్ని ప్రభావితం చేసింది. వర్ణవివక్ష వ్యతిరేక పోరాటంలో భారతదేశం యొక్క మద్దతుతో పాటు మండేలా యొక్క నాయకత్వంపై గాంధీ ప్రభావం దృఢమైన బంధంగా నిలిచింది.

నెల్సన్ మండేలా 2013 డిసెంబర్ 5న 95 సంవత్సరాల వయస్సులో మరణించారు. అతని మరణం దక్షిణాఫ్రికా మరియు ప్రపంచంలో ఒక శకానికి ముగింపు పలికింది, ఎందుకంటే అతను వర్ణవివక్షను నిర్మూలించడంలో అతని పాత్రని, శాంతి, న్యాయం పట్ల అతని అంకితభావం వలన ప్రపంచ వ్యాప్తంగా గౌరవించబడిన వ్యక్తుల్లో అగ్రగణ్యుడు. నెల్సన్ మండేలా జీవితం ఒక పట్టుదల, క్షమాగుణం, న్యాయం మరియు సమానత్వం పట్ల అంకితభావానికి నిదర్శనం. అతని వారసత్వం ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛ మరియు మానవ హక్కుల కోసం పోరాడటానికి ప్రజలను ప్రేరేపిస్తూనే ఉంటుంది, ఎంత ప్రతికూల పరిస్థితి ఎదురైనా కూడా ఒక వ్యక్తి యొక్క దృఢత్వం, ధైర్యం చరిత్ర గతిని మార్చగలవని మనకు గుర్తుచేస్తుంది. ప్రపంచ శాంతి, సయోధ్య కోసం మండేలా యొక్క ప్రభావం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా మిగిలిపోతుంది అనటంలో ఎటువంటి సందేహం లేదు.

ఇమ్మడి సంధ్య సతీష్
కోదాడ

మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ జూలై 8 (జనం సాక్షి) : మహిళా సాధికారతతోనే దేశం అభివృద్ధి చెందుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సోమవారం సూరారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్ ఎస్సీ మహిళా కమ్యూనిటీ హాల్లో స్వయం శక్తి పట్టణ మహిళా ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల స్కూలు యూనిఫామ్ కుట్టు మిషన్ సెంటర్‌ను డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సాధికారత తోనే కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు శంకరయ్య, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, భాస్కర్, మద్దెల సత్యనారాయణ, ప్రశాంత్, మహిళా సంఘం నాయకురాలు దేవ కరుణ, సంధ్య, షబానా, భ్రమరాంబ, అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

మేయర్ లతా ప్రేమ్ గౌడ్

రాజేంద్రనగర్, జూలై 8 (జనంసాక్షి) : సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు తగిన చర్యలు తీసుకునే విధంగా ఇంటింటికి అవగాహన కల్పించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బిజెయంసి కౌన్సిల్ సమావేశ మందిరం నందు పురపాలక శాఖ ఆరోగ్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విష జ్వరాలకు దోమలు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో లార్వా ద్వారా వృద్ధి చెందుతాయని ఇంటి పరిసరాల్లో ఖాళీ ప్రదేశాలలో దోమలు వృద్ధి చెందకుండా మునిసిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తగు జాగ్రత్తలు వహించాలని, ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని, రోడ్లపై వేయడం వల్ల అంటు వ్యాదులు ప్రబలే అవకాశం ఎక్కువ ఉంటుందని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ బి. శరత్ చంద్ర డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి, మెడికల్ అధికారి డా.పద్మ, ఎస్యుఓ శ్రీనివాస్, సిఎచ్ఓ విమల, డా.షర్బుద్దిన్, ఆర్ఓ, ఆర్ఐలు, శానిటరీ ఇన్స్పెక్టర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, ఎఎన్ఎం లు శానిటరీ జవాన్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మత్స్య ఉత్పత్తులు కోట్ల మందికి ఉపాధి చూపడమే కాకుండా, వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జిస్తున్నాయి. దేశంలో మత్స్య రంగం 2.80 కోట్ల మత్స్యకారులు, చేపల పెంపకందారులకు ప్రత్యక్ష ఉపాధిని కల్పిస్తోంది. చేపలు, రొయ్యలకు మేత తయారీ సంస్థలు, మత్స్య ఉత్పత్తుల శుద్ధి, ఎగుమతి పరిశ్రమలు, రవాణా రంగంలోని కార్మికులు, విక్రయదారులు మొత్తంగా 14.5 కోట్ల మందికి ఈ రంగం ఉపాధి కల్పిస్తోందని జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు గణాంకాలు చెబుతున్నాయి. 2019-20లో మత్స్య ఉత్పత్తుల ఎగుమతి ద్వారా రూ.46 వేల కోట్లకుపైగా ఆదాయం వచ్చింది.

మత్స్యరంగంలో అపార అవకాశాలు

చేపల ఉత్పత్తిలో మన దేశం మూడోస్థానంలో ఉంది. ఆక్వాకల్చర్ ద్వారా చేపల ఉత్పత్తిలో మనది ప్రపంచంలో రెండో స్థానం. నాణ్యమైన చేపలు, రొయ్యల కోసం అమెరికా, చైనా సహా ఎన్నో దేశాలు మనవైపు చూస్తుండటం ఈ రంగంలో మన స్థాయిని చాటడమే కాకుండా, ఈ రంగం అభివృద్ధిలో దేశానికున్న అవకాశాలనూ వెల్లడిస్తోంది.

మత్స్యరంగ అభివృద్ధికి 2015 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం నీలి విప్లవం పేరిట ఓ పథకాన్ని ప్రారంభించింది. 2018-19లో రూ.7,522 కోట్లతో ప్రారంభించిన మత్స్యరంగ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఎఫ్ఐడీఫ్) దేశంలో చేపల ఉత్పత్తిని పెంచేందుకు సముద్ర, లోతట్టు ప్రాంతాల్లో మత్స్య రంగానికి అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పనకు తోడ్పడుతోంది. మత్స్య కారులు, చేపల రైతులకు పెట్టుబడి అవసరాలను తీర్చడంలో సహాయ పడటానికి కిసాన్ క్రెడిట్ కార్డుల సౌకర్యాల్నీ ప్రభుత్వం వర్తింపజేసింది. చేపల పెంపకం, వాటి విక్రయం తదితర అంశా ల్లో మత్స్యకారులను సంఘటిత పరచేందుకు దేశవ్యాప్తంగా మత్స్యకార సహకార సంఘాలు ఏర్పాటయ్యాయి.

గతేడాది రూ.20,050 కోట్లతో 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై)'కు శ్రీకారం చుట్టారు. ఇందులో కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు, లబ్దిదారుల వాటా కూడా ఉంటుంది. దేశంలో మత్స్య రంగంలో ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద పథకం. ఇందులో రూ.12,340 కోట్లను మత్స్యకారుల సంక్షేమ పథకాలకు, మరో రూ.7,710 కోట్లను ఈ రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి కేటాయించారు. మత్స్య ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడం, మత్స్యకారులు, చేపల రైతుల సంక్షేమం, ప్రైవేటు రంగ భాగస్వామ్యానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం, వ్యాపార సౌలభ్యాన్ని పెంచ డం, ఆవిష్కరణలను, అంకుర సంస్థలను ప్రోత్సహించడం, ఆక్వాకల్చర్‌లో నూతన, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడానికి అనువైన ఏర్పాట్లు చేయడం ఈ పథకంలో కీలకాంశాలు. ఈ పథకం 2020-21 నుంచి 2024-25 వరకు అయిదేళ్లపాటు అమలులో ఉంటుంది.

అదనంగా 55లక్షల మందికి ఉపాధి..

2018-19 నాటికి 137 లక్షల మెట్రిక్ టన్నులున్న చేపల ఉత్పత్తిని 2024-25 నాటికి 220 లక్షల మెట్రిక్ టన్నులకు, మత్స్య ఉత్పత్తుల ఎగుమతి ఆదాయాన్ని రూ.46,589 కోట్ల నుంచి లక్ష కోట్ల రూపాయలకు పెంచాలన్నది లక్ష్యం. ఆక్వాకల్చర్‌లో ప్రస్తుత జాతీయ సగటు ఉత్పత్తి హెక్టారుకు మూడు టన్నులు. దీన్ని అయిదు టన్నులదాకా పెంచాలని పీఎంఎంఎస్‌వై నిర్దేశించింది. అంతేకాదు- ఈ రంగంలో సుమారు 55 లక్షల మందికి అదనంగా ఉపాధి అవకాశాలు కల్పించాలన్న భారీ లక్ష్యం కూడా దీని ముందుంది.

తెలుగు రాష్ట్రాల చొరవ..

సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర ఉత్పత్తుల ఎగుమతులను రెట్టింపు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఎనిమిది ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నారు. తద్వారా రాష్ట్రంలో ప్రస్తుతం రూ.16,350 కోట్లుగా ఉన్న చేపలు, రొయ్యల ఎగుమతి 2030 నాటికి రూ.37,575 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు దేశంలో ఆక్వా కల్చర్‌లో ఆంధ్రప్రదేశ్‌దే మొదటిస్థానం. చేపలు, రొయ్యల సాగులో ఏపీ వాటా దాదాపు 37 శాతం. తరవాతి స్థానంలో పశ్చిమ్ బంగ, గుజరాత్ ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం చేపలు, రొయ్యల సాగులో స్వయంసమృద్ధి కోసం నాలుగైదేళ్లుగా ప్రణాళికాబద్ధంగా సాగుతోంది. తీరప్రాంతం లేకున్నా లోతట్టు నీటివనరులు ఎక్కువగా ఉండటం వల్ల వాటిలోనే చేపలు, రొయ్యల పెంపకం చేపట్టింది. రొయ్యలు, చేప పిల్లల ఉచిత పంపిణీ, రాయితీపై సామగ్రి అందించడం వంటి కార్యాచరణతో అడుగులు వేస్తోంది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు గోవా వంటి రాష్ట్రాల్లోనూ లోతట్టు ప్రాంతాల్లో చేపల పెంపకం, శీతల మత్స్య జాతుల పెంపకాన్ని చేపట్టాలని పీఎంఎంఎస్‌వై నిర్దేశించిం ది. ఈ దిశగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాల్సి ఉంది.

దేశమంతటా విస్తరించాలి..

లోతట్టు ఆక్వాకల్చర్‌లో ఉత్పాదకతను పెంచడం, చేపలు, రొయ్యల పెట్టుబడి, రవాణా, విక్రయాల్లో వచ్చే నష్టాలను 25 శాతం నుంచి 10 శాతానికి తగ్గించడం, వినియోగానికి నోచుకోని భూముల్లో ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడం, దేశీయంగా చేపల తలసరి వినియోగాన్ని అయిదారు కిలోల నుంచి 12 కిలోలదాకా పెంచడం వంటి బృహత్తర లక్ష్యాలతో అమలులోకి వచ్చిన పీఎంఎంఎస్‌వై వాటిని సాధించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం అవసరం. ఇప్పటికే ఈ పథకంలో ఏడాది గడిచిపోయింది. ఆక్వాకల్చర్‌లో ముందున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, పశ్చిమ్ బంగ, ఒడిశా వంటి రాష్ట్రాలే పీఎంఎంఎస్‌వై అమలులోనూ చొరవ చూపుతున్నాయి. మిగతా రాష్ట్రాల్లోనూ చేపల పెంపకానికి ఉన్న అన్ని అవకాశాలను వినియోగించడంపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిపెడితే- చౌకగా ప్రజలకు పోషకాహారం అందడం సహా ఉపాధికి వెన్నుదన్నుగా నిలుస్తుంది. కొవిడ్‌తో గత సంవత్సరం ఆటంకాలు ఏర్పడినా- మత్స్య ఎగుమతుల్లో ఆశాజనకమైన పరిస్థితి ఉండటం, వృద్ధి రేటు పెరగడం ఈ రంగంపై మరిన్ని ఆశలు పెట్టుకోవచ్చన్న సంకేతాలు అందిస్తోంది. అరకోటి మందికి పైగా అదనంగా ఉపాధి కల్పించే వనరుగా దీన్ని తీర్చిదిద్దాలన్న పీఎంఎస్‌ఎస్‌వై లక్ష్యం నెరవేరాలంటే ప్రభుత్వాలు సమష్టిగా అడుగులు వేయాలి. ఈ రంగం మౌలిక వసతులు, మార్కెటింగ్‌లో అడ్డంకులను అధిగమించి పురోభివృద్ధి చెందితే- ఉపాధికే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకూ గట్టి ఊతంగా నిలుస్తుంది.

అభివృద్ధికి అవకాశాలెన్నో..

దేశంలోని 7,517 కి.మీ. తీరప్రాంతం కోట్ల మంది మత్స్యకారులకు ఉపాధి చూపుతోంది. జలాశయాలు, చెరువులు వంటి లోతట్టు నీటి వనరుల్లో చేపల సాగు లక్షల మందికి జీవనాధారంగా ఉంది. ఇదికాక చేపలు, రొయ్యలు వంటి మత్స్యజాతుల సాగు దేశంలో కొన్నేళ్లుగా వేగం పుంజుకుంది. దేశంలో మత్స్యరంగం 2014-15 నుంచి 2019-20 వరకు సగటున ఎనిమిది శాతానికి పైగా వార్షిక వృద్ధిరేటు సాధించింది. ఆక్వా సాగులో ఇది 10 శాతాన్ని దాటింది. భారత్‌లో గత అయిదేళ్లలో చేపల ఉత్పత్తి సగటు వార్షిక వృద్ధి 7.53 శాతంగా నమోదైంది. ఈ గణాంకాలన్నీ మత్స్యరంగ అభివృద్ధికి ఉన్న అవకాశాల్ని కళ్లకు కడుతున్నాయి.

- ఉన్వీత, హైదరాబాద్

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
09 జులై 2024
తెలంగాణ

మహిళలు చదువులో ముందుండాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నలగొండ బ్యూరో, జూలై 8, (జనంసాక్షి) : పురుషులతో సమానంగా మహిళలు చదువుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.సోమవారం అయన నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "భేటీ బచావో బేటి పడావో" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాలికలు చదువుకున్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందని,అందువల్ల ఆడపిల్లలను,మహిళలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రత్యేకించి బాలికలకు, మహిళలకు కల్పించాల్సిన హక్కులను వారు పొందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. చదువుతోపాటు, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. నల్గొండ జిల్లాలో పూర్వపు కలెక్టర్ ప్రస్తుతం ఆర్ అండ్ బి శాఖ సెక్రెటరీ దాసరి హరిచందన ట్రాన్స్ జెండర్ల అభివృద్ధి కోసం స్వయం ఉపాధి కల్పించే నిమిత్తం వారికి శిక్షణ కార్యక్రమాలు ఇచ్చి వారి కాళ్ళపై వారు నిల బడేలా చేసేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఎస్పీజీ రెడ్డి తన స్వంత నిధులు సుమారు 30 నుండి 40 లక్షల రూపాయల వ్యయంతో హోటల్ నిర్మాణం చేసి ఆ హోటల్లో ట్రాన్స్ జెండర్లు పనిచేసేందుకు అవకాశం కల్పించడం సంతోషమని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న ట్రాన్స్ జెండర్స్ అందరికీ వారు స్వయం ఉపాధి పొంది వారి కాళ్ళ పై వారు నిలబడేలా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా మంత్రి నల్గొండ జిల్లా లో శిక్షణ పొందిన ట్రాన్స్ జెండర్స్ కు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయాన్ని ప్రకటించడమే కాకుండా ,వాటిని అందజేశారు. ట్రాన్స్ జెండర్లకు స్వయం ఉపాధిలో భాగంగా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను సైతం అప్పజెప్తామని తెలిపారు. ట్రాన్స్జెండర్లను అందరితో సమానంగా చూడాలని, వారి హెల్త్ విషయంలో సైతం జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళకు వారి హక్కుల పట్ల విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ట్రాన్సజెండర్ల సంక్షేమంలో భాగంగా ఢిల్లీలో సైతం తన వంతు కృషిని చేస్తానని తెలిపారు.ఆర్ అండ్ బి సెక్రటరీ దాసరి హరిచందన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో తాను కలెక్టర్ గా పని చేసిన సమయంలో అనేక మంది ట్రాన్స్ జెండర్స్ భిక్షాటన చేస్తూ ఆధార్ కార్డులు,గుర్తింపు కార్డులు లేక ఇబ్బందులు పడేవారని, వారి కాళ్ళ మీద వారు నిల బడేలా స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వారికి శిక్షణ కార్యక్రమాలను ఇప్పించడం జరిగిందని తెలిపారు. వారికి మహిళా శక్తి క్యాంటీన్లు, ఇతర స్వయం ఉపాధి పనులను అప్పగిస్తే ఆర్థికంగా వారు పైకి ఎదుగుతారని, భిక్షాటన చేయాల్సిన అవసరం లేదని తెలిపారు.మహిళలు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా వారు ఉపయోగించిన సానిటరీ నాప్కిన్లను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా ఎలా వాడాలో అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉందని అన్నారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 179 మంది ట్రాన్జెండర్లు ఉండగా, వారిలో 110 మందికి శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి చర్యలు తీసుకోవడం సంతోషమని, వారికి ఎలాంటి వడ్డీ లేకుండా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇచ్చి ప్రైవేటు, ప్రభుత్వ సెక్టార్లలో ఉపాధి కల్పించేందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ శిశు సంరక్షణ అందరి బాధ్యతని, ప్రత్యేకించి బాలికలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారి సక్కుబాయి,చిట్యాల మున్సిపల్ చైర్మన్ వెంకట్ రెడ్డి ,ఎస్పీజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెలో సీసీ రోడ్డు నిర్మిస్తాం : భట్టి విక్రమార్క

పలు గ్రామాల్లో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ముదిగొండ,జులై8(జనంసాక్షి)

మధిర నియోజకవర్గ ముదిగొండ మండలంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు విస్తృతంగా పర్యటించి, పలు గ్రామాల్లో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రూ. 440.00 లక్షల అంచనా వ్యయంతో వల్లాపురం నుండి గంధసిరి వరకు బిటి రోడ్డు నిర్మాణం, రూ. 750.00 లక్షల అంచనా వ్యయం తో గంధసిరి నుండి పెద్దమండవ వరకు బిటి రోడ్డు, రూ. 325.00 లక్షల అంచనా వ్యయంతో గంధసిరి నుండి అమ్మపేట శ్రీ వెలగొండ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు బిటి రోడ్డు నిర్మాణం, రూ. 545.00 లక్షల అంచనా వ్యయంతో గంధసిరి నుండి బాణాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణం, రూ. 430.00 లక్షల అంచనా వ్యయంతో పెద్దమండవ నుండి మల్లారం బిటి రోడ్డు, రూ. 290.00 లక్షల అంచనా వ్యయంతో వల్లభి నుండి మంగాపురం బిటి రోడ్డు, రూ. 300.00 లక్షల అంచనా వ్యయంతో వల్లభి మల్లారం రోడ్డు నుండి ఆంజనేయస్వామి టెంపుల్ వరకు బిటి రోడ్డు, రూ. 280.00 లక్షల అంచనా వ్యయంతో మల్లారం నుండి మల్కాపురం వరకు బిటి రోడ్డు, రూ. 230.00 లక్షల అంచనా వ్యయంతో మల్లారం నుండి గండ్రాయి వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంఖుస్థాపన లు చేశారు. వన మహోత్సవం పురస్కరించుకుని వల్లాపురం గ్రామంలో ఆయన మొక్కలు నాటారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మంచి రహదారుల నిర్మాణం పూర్తి చేస్తానని, గ్రామాల్లో అంతర్గతంగా ప్రతి ఇంటి వాకిలి ముందు సిసి రోడ్ల నిర్మాణాలు చేస్తానని ఉపముఖ్యమంత్రి తెలిపారు. మంజూరయిన రహదారులు నాణ్యతాపరంగా ఎక్కడా రాజీపడ కుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం టౌన్, జూలై 8(జనంసాక్షి): జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో సమావేశ మయ్యారు. జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించా లన్నారు. నగరాల్లో త్రాగునీటి కొరత తలెత్తకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ పకడ్బందీగా చేయాలన్నారు. యువతకు మత్తు పదార్థాలు అందించే ముఠాలను గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు.కలెక్టరేట్ కు వచ్చిన మంత్రికి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అర్జీలు సమర్పించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మంత్రి, వాటిని కలెక్టర్ కు అందజేస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.

సూర్యాపేట జిల్లా నూతన ఆవిష్కరణలకు వేదిక కావాలి

ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
నూతన అవిష్కరణలకు సూర్యాపేట జిల్లా వేదిక కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ను అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు, కాలేజీలలో చదువుతున్న విద్యార్థులు ఆవిష్కరణల మీద ఇంట్రెస్ట్ ఉన్నటువంటి వారు వారి యొక్క ఆవిష్కరణలు మూడు నిమిషాలు వ్యవధిలో వాళ్ళ వీడియో తీసి సెల్ నెంబర్ 9100678543కు వాట్సాప్ చేయాలని తెలిపారు.విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు, పాఠశాలలతో పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమం పై విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఆ యొక్క ఇన్నోవేషన్ లను తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వారు సెలెక్ట్ చేసి స్వాతంత్ర దినోత్సవం నాడు పెరేడ్ గ్రౌండ్ లో వారి ఇన్నోవేషన్ ప్రదర్శనకు అవకాశం ఇస్తారని తెలిపారు.ఈ అవకాశంను గ్రామ,పట్టణ,మండల, జిల్లా పాఠశాలల విద్యార్థులు, గైడ్ టీచర్ సహకారంతో మంచి ఇన్నోవేషన్స్ జిల్లా నుంచి రాష్ట్రానికి పంపి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వివి అప్పారావు,డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డిఎంహెచ్ఓ డాక్టర్ కోట చలం, డిపిఓ సురేష్ కుమార్ , డిటిడిఓ శంకర్, డిడబ్ల్యుఓ వెంకటరమణ, డిఈఓ అశోక్, జిల్లా సైన్స్ అధికారి దేవరాజు , జిల్లా కోఆర్డినేటర్ రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి ప్రజాదర్బార్

పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రికి వినతి పత్రాలు అందజేసిన ప్రజలు

నల్గొండటౌన్, జులై 08 (జనంసాక్షి)
రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ కు వినతులు వెలువత్తాయి. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయ సమీపంలో గల మున్సిపల్ పార్కులో మంత్రి మూడు గంటల పాటు ప్రజా దర్బారు నిర్వహించారు. నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వివిధ సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను ఓపికగా విన్న మంత్రి కొన్ని సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మరి కొన్ని సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొంతమంది పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు పనుల తనిఖీ

సీతారామ, ఎన్ఎస్పి ప్రాజెక్టుల లింక్ కెనాల్ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం బ్యూరో, జూలై 8(జనంసాక్షి): సీతారామ, ఎన్ఎస్పి ప్రాజెక్టుల లింక్ కెనాల్ పనుల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఏన్కూరు మండలం హిమాంనగర్ వద్ద క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సహకారంతో ఎర్త్ వర్క్ పూర్తయినట్లు, స్ట్రక్చర్ ల పనులు పురోగతిలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. సుమారు 70 కోట్ల ఖర్చుతో లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టని ఆయన తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులు బాధ పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. భూములకు నష్ట పరిహారం అందజేయడం త్వరితగతిన చేయాలన్నారు. భూసేకరణ క్రింద కోల్పోయిన భూమి కాకుండా, దాని ప్రభావంతో వ్యవసాయానికి ఉపయోగం లేని భూములు ఉంటే, అట్టి రైతులకు న్యాయం చేయాలన్నారు. భూ సేకరణ సమస్యలుంటే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తేవాలన్నారు. పనులు ఆగకూడదని, లేబర్, మెషినరీ పెంచి అనుకున్న సమయానికి పూర్తి అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగించి, నెలాఖరుకు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశిం చారు. ఈ సందర్భంగా నీటిపారుదల సిఇ శ్రీనివాస రెడ్డి, ఎస్ఇ శ్రీనివాస రెడ్డి, ఇఇ అర్జున్, డిఇ చంద్ర శేఖర్, జెఇ సాగర్, ఏన్కూరు మండల తహశీల్దార్ శేషగిరిరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

మోసం జరిగింది.. న్యాయం చేయండి

బాధితురాలు జంగం పద్మ ఆరోపణ

ఖమ్మం టౌన్,జులై 8 (జనంసాక్షి)
లోను ఇప్పిస్తానని తన దగ్గర ఉన్న ఇంటి పట్టాను తీసుకుని తనకు తెలియకుండానే అమ్మినట్లుగా తనను మోసం చేసి నమ్మించి ఫోర్జరీ సంతకాని గుమ్మడి రమేష్ అనే వ్యక్తి చేసి వంగూరి సుజాత అనే మహిళకు అమ్మాడు అని బాధితురాలు జంగం పద్మ (%ఔ/ా%) జంగం ఏసుబాబు (లేటు) స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేసింది . తనకు 2003వ సంవత్సరంలో దానవాయిగూడెం సర్వే నెంబర్ 827 లో 84-33 చదరపు గజాల విస్తరణను అప్పుడు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ డిపార్ట్మెంట్ ద్వారా ఇంటి స్థలాన్ని అప్పగించిందని పేర్కొన్నారు . తను కూలినాలి చేసుకుంటూ జీవితం కొనసాగిస్తుందని అది తప్ప ఉండటానికి గూడు ఏమీలేదని ఎక్కడికిపోయినా తనకు న్యాయం జరగట్లేదని అందు వలన మీడియాను ఆశ్రయించమని అన్నారు . దయవుంచి తనకు తగిన న్యాయం చేయలని మీడియా ముఖంగా అధికారులను వేడుకుంది . అట్టి విషయాన్ని కలెక్టర్ మరియు ఎమ్మార్వో , పెద్దమనుషులు , ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు . అయినా కానీ తనకు తగిన న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు .

పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, జూలై8 (జనంసాక్షి): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం హిమాం నగర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయా, పాఠ్యాంశాలు జరుగు తున్నాయా, మధ్యాహ్న భోజనం వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్ పనులు పూర్తయినట్లు, మైనర్ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. మిగులు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రం ద్వారా గ్రామంలో గర్భిణులను 100 శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ చేసి, రెగ్యులర్ పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరా, లైట్లు, ఫ్యాన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పాఠశాల లోపల, ఆవరణ అంతయు పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో పాటు నేలపై కూర్చొని, వారి విద్యా ప్రమాణాలు పరిశీలించారు. పిల్లలతో మమేకమై, వారిని ఉత్సాహపరిచారు.

వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

- ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి
- సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ప్రత్యేక అధికారులు హాస్టల్స్ ను ఆకస్మికంగా పరిశీలించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి . (జనంసాక్షి): వన మహోత్సవానికి శాఖల వారిగా ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్. లతతో కలసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖల వారిగా వన మహోత్సవంలో భాగంగా ఇచ్చిన లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.జిల్లాకు 53 లక్షల 45 వేల మొక్కల లక్ష్యం కాగా 798100 మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.జిల్లాలో వర్షాలు పడుచు న్నందున జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ, వైద్య అనుబంధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిసరాల పరిశుభ్రత, మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. గ్రామాల్లో పాత ఇండ్లను గుర్తించి నివేదిక అందించాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకై నిధులను మంజూరి చెయడం జరిగిందని అన్నారు.పాఠశాలలో మౌలిక వసతుల పనులు జరుగుతున్నాయని,నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని సూచించారు.ప్రజా పాలన దరఖాస్తుల కొరకు అన్ని మండల కార్యాలయాలలో, మున్సి పాలిటీ లలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉంచవద్దని, సమస్య లు ఉంటే దానికి గల కారణాలను అర్జీదారులు తెలుపాలని సూచించారు.మహిళా శక్తిలో భాగంగా మహిళా సంఘాలకు మీ సేవా కేంద్రాలు, క్యాం టీన్లు, ఇతర కార్యక్రమంలో ఉత్సాహంగా ఉన్న లబ్దిదారులను గుర్తించి ఆయా రంగాలపై ప్రత్యేక తర్ఫీదు కల్పించాలని సూచించారు.వసతి గృహాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియ మిస్తున్నట్లు తెలిపారు.వారు వారానికి రెండు సార్లు హాస్టళ్లను, విద్యార్థుల యొక్క బోధన సదుపాయా లను, పరిశుభ్రతపై స్పెషల్ క్లాసులను పరిశీలన చేసి నివేదికలు అందించాలని ఆదేశించారు.ప్రతి హాస్టల్స్ లో కంప్లైంట్ బాక్స్ తప్పక పెట్టాలని సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు జిల్లాలోని గ్రామ, మండల స్థాయిలలో ప్రభుత్వ పథకాలను ప్రతి మంగళవారం, శుక్రవారం తనిఖీలు చేయా లని సూచించారు. తహశీల్దార్లు సీఎంఆర్ పై దృష్టి సారించాలని, రేషన్ పంపిణీ సరిగా చేస్తున్నారా లేదా అని అధికారులు పరిశీలించాలన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 59 దరఖాస్తులు, డిఆర్డీఓ 8, మెడికల్ 6 మొత్తం దరఖాస్తులు 98 అందాయని తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ అప్పారావు, డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డిపిఓ సురేష్ కుమార్, సిపిఓ కిషన్, సంక్షేమ శాఖల అధికారులు లత, శంకర్, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ? - ఫలించని దిద్దుబాటు చర్యలు

ముంబయి,జూలై8 (జనంసాక్షి):
అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. ఇది మరింతగా అగాధంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.83.47 కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యథేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకు పోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగి పోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగి పోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నం టడం చకచకా జరిగి పోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.83.47 వైపు చూస్తున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంట నూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకు నేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితి లోకి రూపాయి పడిపోతున్న ప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొ న్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికం గా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్ తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు

చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్ప త్తుల ధరలు భారీగా పెరగ నున్నాయి. చమురు ధరలు ఎగిసిపడ నున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోప నుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతులపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతు లను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తు న్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికితోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారంపై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపు లో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొం టుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతా యని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తు న్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ రాజన్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.



ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు..

24,300 ఎగువన నిఫ్టీ

ముంబయి (జనంసాక్షి):
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభ మైన మార్కెట్లు..ఇంట్రాడేలో కాస్త కోలుకున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోగా.. ఐటీసీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఇటీవల ఈక్విటీలు గరిష్ఠాలకు చేరిన నేపథ్యంలో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపుతుండడమే దీనికి కారణం. సెన్సెక్స్ ఉదయం 79,915.00 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,996.60) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 79,731.83 – 80,067.46 మధ్య చలించింది. చివరికి 36.22 పాయింట్ల నష్టంతో 79,960.38 వద్ద ముగిసింది. నిఫ్టీ 3.30 పాయింట్ల నష్టంతో 24,320.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.50గా ఉంది. సెన్సెక్స్‌లో టైటాన్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఏషియన్ పెయింట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్, టాటా మోటార్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 85.70 వద్ద, బంగారం ఔన్సు 2381 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

జెరోదాలో మళ్లీ సాంకేతిక సమస్య..

సోషల్ మీడియా వేదికగా యూజర్ల అసహనం!

దిల్లీ (జనంసాక్షి):
ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ ప్లాట్‌ఫామ్ జెరోదాలో మరోసారి సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ దృష్టికి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా వేదికగా తమ అసహనాన్ని వెలిబుచ్చుతున్నారు. యాప్‌లో సోమవారం ఉదయం ప్లేస్ చేసిన ఆర్డర్లు ఎగ్జిక్యూట్ కాలేదని జెరోదా యూజర్లు ఫిర్యాదు చేశారు. క్యాన్సిల్ చేసి డబ్బు వాపస్ తీసుకోవడానికీ వీలు కాలేదని తెలిపారు. ఆర్డర్ ప్రాసెసింగ్‌లో ఉన్నందున డబ్బు ఉపసంహరించుకోలేరని చూపినట్లు వివరించారు. వీటికి సంబంధించిన స్క్రీన్‌షాట్లను యూజర్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. దీంతో జెరోదా కీవర్డ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.సాంకేతిక సమస్య తలెత్తినట్లు జెరోదా సైతం ధ్రువీకరించింది. తమ యూజర్లలో కొంతమంది ఆర్డర్ స్టేటస్‌ను కొంతసేపు తెలుసుకోలేకపోయారని తెలిపింది. ఈ సమస్యను పరిష్కరించామని వెల్లడించింది. ఇప్పుడంతా సజావుగానే సాగుతోందని తెలిపింది. సమస్య తలెత్తిన ఆర్డర్ల స్టేటస్‌లను అప్‌డేట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఈ సమస్యపై విచారం వ్యక్తంచేసిన సంస్థ.. యూజర్లకు క్షమాపణలు

చెప్పింది.గత తొమ్మిది నెలల్లో జెరోదాలో ఇలా సాంకేతిక సమస్యలు తలెత్తడం ఇది ఆరోసారి. జూన్‌లో యూజర్లు రెండుసార్లు సమస్యను ఎదుర్కొన్నారు. కొన్నిసార్లయితే, అసలు యాప్ పనిచేయకుండా పోయింది. జూన్ 3న మార్కెట్లు రికార్డు గరిష్ఠాల వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఆరోజు కూడా జెరోదాలో సమస్య తలెత్తింది. దీంతో యాప్ పనితీరుపై యూజర్లు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారు.

పొదుపు ఖాతాల్లో మరిన్ని సదుపాయాలు: ఐఓబీ

చెన్నై: ప్రభుత్వ రంగ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ), పొదుపు ఖాతాల (ఎస్‌బీ అకౌంట్)పై మరిన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు బ్యాంక్ ఎండీ, సీఈఓ అజయ్ కుమార్ శ్రీవాస్తవ వెల్లడించారు. బ్యాంక్ వెబ్‌సైట్ ద్వారా 'ఎస్‌బీ మ్యాక్స్', 'ఎస్‌బీఐ హెచ్‌ఎన్ఐ' పొదుపు ఖాతాల్లో ఈ సదుపాయాలను పొందొచ్చన్నారు. ఇందువల్ల వివిధ ఛార్జీలు పడవని, రాయితీలు, సులభతర పరిష్కారాలు లభిస్తాయని అజయ్ కుమార్ వెల్ల డించారు. ఖాతాదార్లు రుణ ఖాతా స్టేట్‌మెంట్లను, డిజిలాకర్ అప్లికేషన్/వెబ్‌సైట్ ద్వారా నేరుగా పొందే వీలునూ బ్యాంక్ కల్పిస్తోంది.

ఇడుపులపాయలో వైఎస్ జయంతి వేడుకలు

వేర్వేరుగా నివాళి అర్పించిన జగన్, షర్మిల

ఇద్దరితోనూ ప్రార్థనల్లో పాల్గొన్న విజయమ్మ

కడప, జూలై8 (జనంసాక్షి):
వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకుని ఇడుపులపాయలో జగన్, షర్మిలలు వేర్వేరుగా నివాళి అర్పించారు. తొలుత వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఇడుపులపాయలో తన తండ్రికి నివాళులు అర్పించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసిన తరువాత తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్దకు చేరుకున్నారు. వైఎస్ జగన్ కంటే ముందే వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరకున్న తల్లి విజయమ్మను.. వైఎస్ జగన్ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ దివంగతనేత వైఎస్ఆర్ స్మారకంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాతోపాటు కడప జిల్లా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో ఒక సందేశాన్ని ఇచ్చారు. వైఎస్ఆర్ 75వ పుట్టిన రోజు తమకు పండుగ రోజని.. అలాగే కోట్లాది కుటుంబాలు ఇవాళ మహానేతను జ్ఞాపకం చేసుకుంటున్నాయని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు రాజన్న పుట్టిన రోజు సందర్భంగా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం మీరు చూపిన మార్గం తమకు శిరోధార్యం అని కీర్తించారు. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో చూపిన ధైర్యసాహసాలు తమకు మార్గం అని అన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా, కోట్లాది కుటుంబాల క్షేమమే ధ్యేయంగా చివరివరకూ తాము కృషి చేస్తామని తెలిపారు.అనంతరం వైఎస్ఆర్ తనయ వైఎస్ షర్మిల కూడా ఇడుపులపాయకు చేరుకుని తండ్రి రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించారు. ఆమెతో కూడా తల్లి విజయమ్మ పాల్గొనడం ఆసక్తిని కలిగించింది. ఒక తల్లిగా ఇద్దరు బిడ్డలను సమానంగా చూస్తానన్న సందేశాన్ని దివంగత నేత వైఎస్ఆర్ ఘాట్ సాక్షిగా తెలిపారు. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతో పాటు భర్త అనిల్, కొడుకు, కోడలు, కుమార్తె, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ ఘాట్ లో తండ్రికి నివాళి అర్పించిన తరువాత వైఎస్ షర్మిల మంగళగిరి బయలుదేరి వెళ్లారు. ఇరు పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అన్నా చెల్లెళ్లు ఇటీవల రాకీయంగా విడిపోయారు. దీంతో వారి మధ్య సఖ్యత కూడా కొరవడింది. దీంతో వేర్వేరుగా నివాళి అర్పించారు.

అమల్లోకి వచ్చిన ఉచిత ఇసుక విధారం

జీవో విడుదల చేసిన చంద్రబాబు ప్రభుత్వం

ఉదయం నుంచే స్టాక్ పాయింట్స్ వద్ద వహనాలు బారులు

హర్షం వ్యక్తం చేస్తున్న కార్మికులు, ప్రజలు

అమరావతి,జూలై8 (జనంసాక్షి):
ఏపీలో ఉచిత ఇసుక పాలసీ అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో వచ్చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఇసుక జీవోను సోమవారం మధ్యాహ్నం విడుదల చేసింది. పాత ఇసుక విధానం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2024 ఇసుక విధానం రూప కల్పన వరకూ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. కాగా.. సోమవారం నుంచి ఉచిత ఇసుక పాలసీ అమలులోకి వస్తుండటంతో ఉదయం నుంచే స్టాక్ పాయింట్స్ వద్ద వహనాలు బారులు తీరాయి. అయితే ఉదయం ఇసుక పాలసీపై ప్రభుత్వం నుంచి జీవో ఇంకా విడుదల కాకపోవడంతో అధికారులు ఎదురు చూపులు చూశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు.. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జీవో విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మధ్యాహ్నానికి ఉచిత ఇసుక పాలసీపై ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. అధికారుల మధ్య సమన్వయ లోపమే జీవో విడుదలకు ఆలస్యం అని కింద స్థాయి అధికారులు తెలిపారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేయగా.. అందుకు అనుగుణంగా జిల్లాల యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసింది. ముందుగా అన్ని చోట్లా స్టాక్ ఉన్న కేంద్రాల్లో ఇసుక డంప్‌ల నుంచి ఉచితంగా ఇసుకను అందిస్తుంది. ఇందుకోసం రూపాయి కూడా చెల్లించ నవసరం లేదు. అయితే, నిర్వహణ ఖర్చుల కింద టన్నుకు రూ.20, సీనరేజ్ కింద టన్నుకు రూ.88 వసూలు చేస్తారు. నిల్వ కేంద్రాల నుంచి తరలించే ఇసుకకు వే బిల్లులు జారీ చేస్తారు. అదే వాగులు, వంకలు, చిన్న చిన్న నదుల్లోని ఇసుకను ఎండ్ల బండ్ల ద్వారా ఫ్రీగా తీసుకెళ్లొచ్చు. సమీప గ్రామాల ప్రజలు తమ నిర్మాణ అవసరాలు, అక్కడి ప్రభుత్వ నిర్మాణాలకు ఎండ్ల బండ్ల ద్వారా మాన్యువల్‌గా ఇసుకను తరలించుకోవచ్చు. ఇప్పటివరకూ కాంట్రాక్టర్లు కొన్ని జిల్లాల్లో చిన్న నదుల్లో సైతం ఇసుక తవ్వి విక్రయించేవారు. అయితే, నూతన ప్రభుత్వ నిర్ణయంతో ఉచితంగానే ప్రజలకు ఇసుక అందనుంది. ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రభుత్వం నిఘా ఉంచుతుంది. కమర్షియల్ అవసరాల కోసం ఎవరైనా లారీల్లో ఇసుకను భారీగా తరలించేందుకు యత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు చేపడతారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా.. అక్రమ రవాణా జరగకుండా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేక నిఘా

ఉంచనున్నారు. ఆయా జిల్లాల్లో ఇసుక నిల్వలన్నీ కలెక్టర్లు స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 43 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు గనుల శాఖ అధికారులు అంచనా వేశారు. సెప్టెంబర్ వరకూ 88 లక్షల టన్నుల అవసరం ఉంటుందని, ఏడాది కాలానికి 3.20 కోట్ల టన్నుల ఇసుకకు డిమాండ్ ఉంటుందని అంచనా వేశారు. సోమవారం నుంచి ఆయా జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఎంత మేరకు ఇసుక అందుబాటులో ఉంటుందో కలెక్టర్లు ప్రకటించనున్నారు. దీన్ని ఎవరి పర్యవేక్షణలో అందజేయాలో కలెక్టర్లు, స్థానిక ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. నిల్వ కేంద్రాల్లో ఇసుక ధర తెలిసేలా బ్యానర్లు ఏర్పాటు చేస్తారు. రీచ్ నుంచి దూరంగా ఉన్న నిల్వ కేంద్రానికి ఇసుక తరలించి ఉంటే రవాణా ఖర్చు కింద టన్నుకు, కి.మీకు రూ.4.90 పైసలు.. నిర్వహణ ఖర్చు కింద టన్నుకు రూ.20 తీసుకోనున్నారు. వీటన్నింటికీ కలిపి 18 శాతం జీఎస్టీ వేస్తారు. స్టాక్ పాయింట్లలో అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అక్కడ ఇసుక ఎంతనేది కలెక్టర్లు నిర్ణయిస్తారు. కాగా, ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాల్లో బోట్స్‌మెన్ సొసైటీల ద్వారా తవ్వించిన ఇసుక టన్నుకు రూ.225 చొప్పున తీసుకోనున్నారు.
అయితే, ఉచిత ఇసుకకు దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి అధికారిక సమాచారం లేకపోయినప్పటికీ.. అధికారిక పోర్టల్‌ను అధికారులు సిద్ధం చేశారు. ఇందులోనే దరఖాస్తు చేసుకునే ఛాన్స్ ఉండొచ్చు. ఉచిత ఇసుకకు సంబంధించిన పూర్తి వివరాలు సైతం ఇందులో ఉంటాయని తెలుస్తోంది. కాగా, రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలు కావడంపై భవన నిర్మాణ కార్మికులు, గుత్తేదారులు, సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ వ్యయం తగ్గుతుందని.. తమకు ఉపాధి లభిస్తుందని కార్మికులు చెబుతున్నారు.

అసోంను వదలని వరదలు

కజిరంగ పార్క్‌లో వన్యప్రాణుల మృత్యువాత

జంతువుల రక్షణకు శ్రమిస్తున్నామన్న సిఎం హిమంత బిశ్వశర్మ

గువాహటి, జూలై 8 (జనంసాక్షి):
అస్సాంలో వరదల బీభత్సం కొనసాగుతోంది. ఆరున్నర లక్షల మంది ఈ వరద బారినపడ్డారు. ఈ వరదల వల్ల అక్కడి కజిరంగ నేషనల్ పార్క్‌లోని 129 వన్యప్రాణులు మృత్యువాత పడినట్లుగా అధికారులు వెల్లడించారు. కజిరంగా నేషనల్ పార్క్‌లోకి భారీగా చేరిన వరద నీటిలో ఖడ్గమృగం ఇబ్బందిపడుతున్న వీడియోను రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఇటీవల కజిరంగాలో వరద పరిస్థితుల గురించి తెలుసుకుంటున్నప్పుడు, వరద నీటిలో చిక్కుకొని ఒంటరిగా ఉన్న ఓ ఈ ఖడ్గ మృగాన్ని గమనించి, దానిని వెంటనే రక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించాను. రాష్ట్రాన్ని ముంచెత్తుతున్న వరదలు మానవులకు, వన్యప్రాణులకు ప్రమాదకరంగా మారాయి. ప్రజల సంరక్షణార్థం రాష్ట్రంలోని సహాయక బృందాల బృందం 24 గంటలు శ్రమిస్తున్నాయని శర్మ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. వరదల కారణంగా ఇప్పటివరకు 6 ఖడ్గమృగాలు, 100 హాగ్ జింకలు, రెండు సాంబార్, ఒక ఒట్టర్ సహా 114 వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోయాయి. మరికొన్ని హాగ్ జింకలు, ఖడ్గమృగాలు, సాంబార్ సహా 96 వన్యప్రాణులను రక్షించారు. కాగా 2017 సంవత్సరంలో సంభవించిన భారీ వరదలకు ఈ పార్క్‌లోని 350 వన్యప్రాణులు మృత్యువాత పడ్డాయి. ఈ ఏడాది వరదలకు రాష్ట్రంలో 24 లక్షల మంది ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర దాని ఉప నదులు ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. కమ్రూప్ జిల్లాలో కొండ చరియలు విరిగిపడడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. వరదలు, కొండచరియలు విరిగిపడడం, తుపానుల కారణంగా ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 64కి చేరింది.

వికసిత్ భారత్‌కు ప్రజల ఓటు

దేశాభివృద్ధి కోసమే మోడీ ఆలోచన

బిజెపి కార్యవర్గ సమావేశాల్లో పురంధేశ్వరి

రాజమహేంద్రవరం, జూలై8 (జనంసాక్షి):
వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రజలు ఓటు వేశారని భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. రాజమహేంద్రవరంలో నిర్వ హించిన భాజపా రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్డీయే కూటమి విధానాలకు అనుకూలంగా ప్రజలు ఓటు వేశారన్నారు. ఐదో ఆర్థికశక్తిగా భారత్ ఎదగడం వల్లే అభివృద్ధి సాధ్యమైందని చెప్పారు. దేశాభివృద్ధి కోసమే ప్రధాని నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ ఆలోచిస్తారని కేంద్ర మంత్రి మురుగన్ అన్నారు. మూడోసారి బాధ్యతలు చేపట్టాక పేదలకు 3 కోట్ల ఇళ్ల పథకంపై ప్రధాని మోదీ మొదటి సంతకం చేశారని చెప్పారు. రైతుల ఖాతాలకు రూ.20 వేల కోట్లను జమచేస్తూ రెండో సంతకం

చేశారని గుర్తు చేశారు. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు. వైసీపీ పాలన ఏపీలో ఎమర్జెన్సీని తలపించిందని పురందేశ్వరి వ్యాఖ్యలు చేశారు. జగన్ పాలనలో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు. జగన్ ఎంత నొక్కేసారో ప్రజలు గమనించి ఎన్నికల్లో ఓడించారని తెలిపారు. బాధ్యతతో మెలుగుతూ ఏపీ అభివృద్ధికి సహకరిద్దామని ఎంపీ పురందేశ్వరి వెల్లడించారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా భారతదేశం ఎదిగిందన్నారు. 2019లో బీజేపీకి 23 కోట్ల ఓట్లు వచ్చాయని.. 2024 ఎన్నికల్లో 24 కోట్ల ఓట్లు వచ్చాయని తెలిపారు. బీజేపీకి గత ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో ఓట్ల సంఖ్య పెరిగిందన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఎంపీ సీట్ల సంఖ్య కొంచెం తగ్గిందన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిందన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి ఏపీకి సుపరిపాలన అందిస్తుందని ప్రజలు అధికారం ఇచ్చారని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.రాజమండ్రిలో నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, కేంద్ర మంత్రులు మురుగన్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎంపీలు సీఎం రమేష్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కామినేని శ్రీనివాస్, ఆదినారాయణ రెడ్డి, విష్ణుకుమార్ రాజు, సుజనాచౌదరి, ఈశ్వరరావు, పార్థసారథి హాజరయ్యారు. కార్యక్రమంలో సోము వీర్రాజు తదితర కూడా పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
09.07.2024

ఇంటింటా ఇన్నోవేటర్ తయారు కావాలి

పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో, జూలై 8 ,(జనం సాక్షి) సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్ ని ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మీరు ఏమైనా ఆవిష్కరణ చేసివుంటే, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ కు అన్ని వివరాలు టి ఎస్ ఐ సి వాట్సాప్ నెంబర్ కు +91 9100 678543 ఆవిష్కరణ పూర్తి వివరాలు పంపించగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రఘువరన్ గారు, ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ ,శ్రీనివాస్,కలెక్టరేట్ ఏవో హనుమంతరావు, ఈ డిస్ట్రిక్ మేనేజర్ మమత, డిస్ట్రిక్ ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ జలంధర్ పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

మల్లాపూర్ జూలై08(జనం సాక్షి) మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్, హుస్సేన్ నగర్, రాఘవపేట్, నడికుడ, మొగిలిపేట్, ఓబులాపూర్, సంగేనీశ్రీరాంపూర్, దామరాజ్ పల్లి, వాల్గొండ, మల్లాపూర్, గొర్రెపల్లి, వేంపల్లి వెంకట్రావుపేట్, రేగుంట, సాతారం, గుండంపల్లి, ఫ్యాక్టరీ చిట్టాపూర్, సిర్పూర్, కుస్తాపూర్, రత్నాపూర్ మొత్తం (6,307,308) ఆరవై మూడు లక్షల ఏడువేల మూడు వందల ఎనిమిది రూపాయల విలువ గల 63 కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ జడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ కాటిపల్లి సరోజన ఆది రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ గారు,దేవా మల్లన్న మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

సమస్యలను పరిష్కరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్

సిరిసిల్ల టౌన్ జూలై 8 (జనంసాక్షి) సంక్షేమ పథకాలు అందించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను కోరినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ తెలిపారు. సోమవారం నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మూషం రమేష్ మాట్లాడుతూ సిరిసిల్లలోని శాంతినగర్ లో 200 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినా నిరుపేదలకు పంపిణీ చేయలేదని అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని తెలిపారు, గృహ జ్యోతిని అందరికీ వర్తింపచేయాలని, పోడు భూముల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, జవ్వాజి విమల, సూరం పద్మ, అన్నల్దాస్ గణేష్ ,తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

నిజామాబాద్ (జనంసాక్షి) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, డీపీఓ తరుణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే అభివృద్ధి

విమర్శలుమాని పాలనపై దృష్టి సారించండి
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

సిరిసిల్ల టౌన్ జులై 8(జనంసాక్షి): తిట్లు బంద్ చేసి రాజకీయ విమర్శలను పక్కనపెట్టి సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం సిరిసిల్లలో మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండప అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసి పది లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. కళ్యాణ మండప ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. కుల సంఘాలు రాజకీయాల కతీతంగా పేద ప్రజలకు చేదోడువాదుడుగా ఉంటేనే ఆ కుల సంఘం కు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కుల సంఘంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఉంటారని, పార్టీలన్నీ పక్కనపెట్టి అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ సహాయం తీసుకోవాలని సూచించారు, మున్నూరు కాపు సంఘం పెద్దల ప్రతిపాదన మేరకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరిస్తానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత తనదేనన్నారు. అందరి సహకారం ఉండాలని కోరారు. బిజెపి నాయకులు రాణి రుద్రమదేవి రెడ్డి, ప్రతాప రామకృష్ణ, అన్నల్దాస్ వేణు, రెడ్డబోయిన గోపి, పాత్రికేయులు జయంత్, మున్నూరు కాపు అడహక్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

గనులను సింగరేణికే కేటాయించాలి

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డితో కార్మిక సంఘాల నాయకులు భేటీ..

గోదావరిఖని, జనంసాక్షి : కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డితో కార్మిక సంఘాల నాయకులు సోమవారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను సెక్షన్ 11ఏ/ 17(ఏ) ఎంఎండీఆర్ యాక్ట్-1957 ప్రకారం సింగరేణికి కేటాయించాలని ఐఎన్‌టీయూసీ, ఎఐటీయూసీ, బీఎంఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్‌లోని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు కిషన్‌రెడ్డి కార్యాలయంలో కలిసి తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను సెక్షన్ 11ఏ/ 17(ఏ) ఎంఎండీఆర్-1957 యాక్టు ప్రకారం సింగరేణికే కేటాయించాలని,అలాగే ఇప్పటికే వేలంలో పెట్టిన కోయాగుడెం, సత్తుపల్లి-3, శ్రావణపల్లి-3, కల్యాణిఖని బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని కోరారు.సత్తుపల్లి బ్లాక్‌కు ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే ఒబి పోయడానికి వారికి స్థలం లేదని, ఇల్లందు లోని కోల్‌బ్లాక్ షెడ్యుల్ ఏరియాలో ఉందని,దానిని ప్రైవేటు వాళ్లకు కేటాయించడం చట్ట విరుద్ధమన్నారు.మిగిలిన వాటికి అనేకసార్లు వేలంలో పెట్టినా ఎవరు ఆసక్తి చూపలేదని, వాటిని నామినేషన్ పద్ధతి ద్వారా సింగరేణికి కేటాయించాలని, అలాగే వీకే-7, ఆర్‌కేపీఓసీ, ఇల్లందు-21 ఇంక్లయిన్‌కు పర్యావరణ అనుమతులు రాక ఉత్పత్తి తగ్గుతుందని వివరించారు. అలాగే కేంద్ర మంత్రి బొగ్గు గనుల శాఖ మంత్రిగా నియమితులైన వెంట నే ఒడ్డిశాలోని నైని ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయటం లో కృషి చేసినందుకు యూనియన్ నాయకలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ కార్మికుల పెన్షన్ రివిజన్, కాంట్రాక్ట్ కార్మికుల హైపవర్ వేతనాలు అమలు వంటి వాటిపై దాదాపు గంట సేపు చర్చించారు. వీటికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సాను కూలంగా స్పందించారు. తాను సింగరేణికి అండగా ఉంటానని హామీ ఇవ్వడమే కా కుండా ఇతర రాష్ట్రాలలో సింగరేణి విస్త రణకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చా రని నాయకులు పేర్కొన్నారు. ఎఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్, ఎఐటీయూసీ జనరల్ సెక్రెటరీ రాజ్‌కుమార్, ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, బీఎంఎస్ నాయకులు రాజిరెడ్డి, రమాకాంత్, రిటైర్డ్ పెన్షన్ సంఘం నాయకులు జేవీ దత్తాత్రేయ, కేఆర్‌సీ రెడ్డి, ఐఎన్‌టీయూసీ సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్‌కుమార్‌యాదవ్ , పాల్గొన్నారు.

సింగేణి గనుల వేలం వద్దు

వేలానికి వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు..

గోదావరిఖని, జనంసాక్షి : కేంద్ర ప్రభుత్వం బొగ్గుగనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) పిలుపుమేరకు ఆర్‌జీ-వన్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. దీక్షలను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ దీక్షల్లో కూర్చున్న కార్మికులకు దండలు వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణకు చెందిన నూతన బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం సింగరేణి కి ఇవ్వకుండా వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ, ఏఐటియుసి రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు నూతన బొగ్గు గనులను ఇవ్వకుండా గుత్త పెట్టుబడి దారులకు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి వేలం ద్వారా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుం దని ఆయన ఆరోపించారు.కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే దేశంలో ఉన్న బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థల కు ఇవ్వకుండా ప్రైవేటు వారికి ఇచ్చేందుకు చర్యలు ప్రారంభించిందన్నారు.గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న నూతన బొగ్గు గనులను తెలంగాణలో ఉన్న సింగరేణికి ఇవ్వాలని, 1945లో నైజాం పరిపాలనలో ఒప్పందం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన బొగ్గు గనులను సింగరేణికి ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్మిక వ్యతిరేక విధానాలను చేపట్టి, కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాసే విధంగా కార్మిక వ్యతిరేక చట్టాలను రూపొందించి అమలు చేయడాన్ని ఆయన కేంద్ర ప్రభుత్వం పై మండి పడ్డారు.కాగా ఈ నిరాహారదీక్షల ప్రారంభానికి ముందు జి.ఎం.ఆఫీసు చౌరస్తా వద్ద ఉన్న మాదిరెడ్డి భాస్కర్‌రావు విగ్రహానికి ఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ దీక్షలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, పిట్ కమిటి నా యకులు ఉప్పులేటి తిరుపతి, ఏగోళపు శంకరయ్య, నేరెళ్ళ తిరుపతి, సిర్ర మల్లికార్జున్, నంది నరేశ్, శేషాల మల్లయ్య, సురేష్ బాబు, కొప్పుల లింగయ్య, బి.నరేశ్, మేకల క్రాంతి కుమార్, కొరిమి శ్రావణ్ కుమార్, మల్లేశ్, క్రిష్ణ, సమ్మయ్య లు ఉన్నారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్ మాట్లాడగా, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దినెష్, సంపత్, తాని రాజబాబు, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ సంఘీభావం తెలిపారు.

ఆలయంలో ఆషాడ మాస పూజలు

ఇబ్రహీంపట్నం(జనంసాక్షి): మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన అతి పురాతన మహాదేవుని ఆలయం కోలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తు భక్తుల కోరికలు తీరుస్తు ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి ప్రతి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.గతకొన్ని వారల నుండి ప్రతి సోమవారం భక్తులు వారం వారం ఒక్కొక్కరి చొప్పున అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలోని మూలవిరాట్లకు పంచామృత అభిషేకాలను నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలను నిర్వహిస్తున్నారు. అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యులు ప్రత్యేక హరతులు అందచేసి తిర్దప్రసాధ వితరణ చేస్తున్నారు. ఆశడమాస మెదటీ సోమవారం సందర్భంగా అంకతి భరత్ కుమార్-శ్రీలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమం ఎర్పాటు చేశారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలిచి భక్తులు ఈ ఆలయానికి అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంట పిల్లా జిల్ల చల్లగా చూడాలని స్వామివారిని భక్తులు వేడుకున్నారు.అతి పురాతన మహాదేవుని ఆలయం లో హరితహారం కార్యక్రమన్ని శివలయ సేవసమితి మహిళ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ ప్రాంగణం లో పత్రి,గుల్ మెహర్, నీడనిచ్చె చెట్లు నాటీ వాటి సంరక్షణ చర్యలు తీసుకున్నారు.

జమ్ములో ఆర్మీ కాన్వాయ్ మిలిటెంట్ల దాడి

ఘటన చోటు చేసుకుంది. గాయపడిన జవాన్లను చికిత్స కోసం ఆర్మీ ఆస్పత్రికి తరలించారు.ఉగ్రవాదులు పక్కా ప్లాన్ ప్రకారం దాడికి పాల్పడ్డారు. తొలుత కాన్వాయ్‌పై గ్రనేడ్ విసిరారు. వాహనం ఆగిపోవడంతో కాల్పులకు తెగబడ్డారు. అప్రమత్తమైన బలగాలు ఎదురుకాల్పులు ప్రారంభించేసరికి అక్కడి నుంచి దగ్గర్లోని అటవీ ప్రాంతంలోకి పరారైనట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. సమాచారం తెలుసుకున్న వెంటనే అదనపు బలగాలు అక్కడికి చేరుకొని కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.గత 2 రోజుల్లో ఉగ్రవాదులు దాడికి పాల్పడటం ఇది రెండోసారి. ఆదివారం రాజౌరీ వద్ద సైనిక శిబిరంపై ఆదివారం తెల్లవారుజామున ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఓ సైనికుడికి గాయాలయ్యాయి. సైనికులు ఎదురుకాల్పులు జరపడంతో చీకట్లో పరారయ్యారు. వీరిని పట్టుకోవడానికి సైన్యం గాలింపు చేపట్టింది. మరోపక్క కుల్గామ్ జిల్లాలో రెండు రోజులుగా రెండు గ్రామాల్లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లలో ఆరుగురు మృతి చెందారు. శనివారం ప్రారంభమైన ఈ ఎన్‌కౌంటర్లలో ఇద్దరు జవాన్లు అమరులయ్యారు.

బీర్ఆర్ఎస్ మరో వికెట్ డౌన్

నుంచి వెళ్లిపోయేవారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతూనే ఉంది. అటు కాంగ్రెస్‌లో చేరికలు పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా తాజాగా మరో ఎమ్మెల్సీ బీఆర్ఎస్‌ను వీడటానికి సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్సీ చల్లా భేటీ అయ్యారు. నెట్టెంపాడు, ఆర్డీఎస్ ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని సీఎంను ఎమ్మెల్సీ కోరారు. ఈ రోజు లేదా రేపు కాంగ్రెస్‌లొ చల్లా చేరే అవకాశం ఉంది.

ఘనంగా వైఎస్సార్ జయంతి

గోదావరిఖనిలో..

పెద్దపల్లిలో.

బోధన్‌లో..

కమ్మర్‌పల్లిలో..

ముత్తారంలో..

సైదాపూర్‌లో..

సిరిసిల్ల టౌన్‌లో..

వీణవంకలో..

ఊరూరా మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నివాళులు అర్పించారుబోధన్‌లో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అభిమానులు శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కొండారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కమ్మర్పల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సైదాపూర్ మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతిని దొంత సుధాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు పేదల గురించి ఆలోచించి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అమలుపరచిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వెఎస్సార్ అని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. జయంతి వేడుకల్ని నిర్వహించారు. వీణవంకల మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణ వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారుముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామంలో జయంతి కార్యక్రమం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పారి సదానందం ఆద్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారుగోదావరిఖనిలో స్థానిక ప్రధాన చౌరస్తాలో వైఎస్సార్ జయంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాగూర్ ముఖ్యఅతిథిగా హాజరై వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు

ప్రజాసేవయే పరమావధి

- పాతతరం నవ తరానికి స్ఫూర్తి నింపాలి
- జెండాలు మోసిన మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుంటాం
- విరామం తర్వాత విజయం మనదే
- బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు

మానకొండూరు,ఆర్‌సి(జనంసాక్షి): అధికార, ప్రతిపక్షాలనే తేడా లేకుండా ప్రజాసేవయే పరమావధిగా పనిచేసి ప్రజల మన్ననలను అందుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు మానకొండూరు మండల బీఆర్ఎస్, ఎంపీటీసీ , జడ్పీటీసీలకు సూచించారు. పార్టీలోని సీనియర్ నాయకులు, నవ తరానికి స్ఫూర్తి నింపి, పార్టీని బలోపేతం చేయాలని కోరారు. జెండాలు మోసిన మిమ్మల్ని గుండెల్లో పెట్టి చూసుకుంటామని సమావేశం సాక్షిగా హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితి కేవలం విరామం మాత్రమేనని, రాబోవు రోజుల్లో విజయం మనదేనని భరోసానిచ్చారు. సోమవారం మానకొండూరులోని భారాస పార్టీ క్యాంపు కార్యాలయంలో జీవీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో మానకొండూరు మండల జెడ్పీటీసీ, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. మానకొండూరు జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మానకొండూరు ఎంపీటీసీలు, 1, (2)పిట్టల కవిత- మధు, ఉండంటి సులోచన- శామ్సన్, గడ్డి రేణుక- గణేష్ (చెంజర్ల), గట్టు రజిత- శ్రీధర్(కొండపల్కుల) మాధవరం దామోదరరావు(దేవంపల్లి) , రుద్రవరం పద్మ- ప్రభాకర్ (వెల్ది), గొల్లపల్లి రాజ నర్సయ్య (అన్నారం), ఎండి అమీరుల్లా ఖాన్ కో ఆప్షన్ సభ్యులు(మానకొండూరు) లకు రామకృష్ణారావు మెమెంటో అందించి, శాలువాతో సత్కరించి, చిత్రపటాలను బహుకరించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలుపై నిలదీసి ప్రజల పక్షాన నిలవాలని ఆయన కోరారు. కార్యకర్తలే భారత రాష్ట్ర సమితి పార్టీకి బలమని, క్యాడర్ లో నిరుత్సాహానికి తావివ్వ వద్దని సూచించారు. మండల జడ్పీటీసీ, ఎంపీటీసీలు రామకృష్ణారావును శాలువాతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని ప్రదీప్ రెడ్డి, పిట్టల మధు, కసిరెడ్డి లత, అడప శ్రీనివాస్, కిరణ్, మురళి, రేణుక, ఎండి గౌస్ తదితరులు ఆత్మీయ వీడ్కోలు ,సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు.

విద్యుత్ సరఫరా లో సమస్యలు తలెత్తొద్దు

ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): విద్యుత్ అధికారులు బోరుబావుల వద్ద విద్యుత్ సరఫరా సమస్య తలెత్తకుండా చూడాలని,వర్షాకాలంలో పట్టణం, గ్రామాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉండకూడా చూడాలని,గృహ జ్యోతి, మహా లక్ష్మి పథకాల అసలైన లబ్దిదారులకు లబ్ధి చేకూరేలా చూడాలని గ్రామాల్లో చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించేలా చూడాలని,కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి ఉదయం విద్యుత్ అధికారులు ఎస్ ఇ, డి ఇ, ఎఫ్ ఎమ్, సీనియర్ లైన్ మెన్, లెన్ మెన్, లైన్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ లైన్ ఇన్స్పెక్టర్ లతో మధ్యాహ్నం ఎంపీడీవో లు, ఎం పీ ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విద్యుత్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ అధికారులు బోరుబావుల వద్ద విద్యుత్ సరఫరా సమస్య తలెత్తకుండా చూడాలనీ, వర్షానికి ట్రాన్స్ఫార్మర్ లు ఇబ్బంది పెట్టినా తొందరగా మరమ్మత్తులు అయ్యేలా చూడాలని అన్నారు. వర్షాకాలంలో పట్టణం, గ్రామాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉండకుండా చూడాలని అన్నారు. ఎంపీడీవో లతో మాట్లాడుతూ గృహ జ్యోతి, మహా లక్ష్మి పథకాల అసలైన లబ్దిదారులకు లబ్ధి చేకూరేలా చూడాలనీ జీరో కరెంట్ బిల్లు రాని లబ్దిదారులు ఎలక్ట్రిసిటీ, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూడాలని అన్నారు. గ్రామానికి సంబంధించిన ట్రాక్టర్ల మెయిటేనెన్స్, ఇతర పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించేలా చూడాలని సూచించారు.

వనమహోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేయాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్ని జిల్లా మొత్తం విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ ఆయా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆయా జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లా మొత్తం 17 లక్షల 88 వేల మొక్కలను వనమహోత్సవ కార్యక్రమంలో నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని ఇందుకు తగ్గట్టు అన్ని ఏర్పాట్లు చెయ్యాలన్నారు. ప్రతి శాఖ వారు మీకు ఇచ్చిన టార్గెట్ ను తప్పకు ండా పూర్తి చేయాలని అన్ని ప్రభుత్వ పాఠశా లలో, గురుకుల హాస్టల్లో మొక్కలు నాటించాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు ఫారెస్ట్, మున్సిపల్, గ్రామీణ అభివృద్ధి శాఖ వారి నర్సరీల నుండి పొడవాటి మొక్కలు ఎంచుకున్న ప్రాంతాలకు తీసుకెళ్లి మొక్కలు నాటాలన్నారు. అలాగే అవెన్యూ ప్లాంటేషన్ సైతం ఆకర్షించే వి

సెంచరీ చేసిన బ్యాట్ నాది కాదు

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా హరారే వేదికగా ఆదివారం జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ సెంచరీ బాదిన సంగతి తెలిసిందే. 46 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్సులతో సెంచరీ చేశాడు. అభిషేక్‌కు ఇది రెండో అంతర్జాతీయ మ్యాచ్ కాగా.. తొలి సెంచరీ బాదాడు. తక్కువ ఇన్నింగ్స్‌ల్లో సెంచరీ అందుకున్న భారత ఆటగాడిగా అరుదైన రికార్డు సృష్టించాడు. అయితే ఈ మ్యాచ్‌లో వాడిన బ్యాట్ తనది కాదని అభిషేక్ చెప్పాడు. తాను తన స్నేహితుడు, టీమిండియా తాత్కాలిక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాట్‌తో ఆడానని తెలిపాడు. సెంచరీ చేసిన అభిషేక్ శర్మకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ సందర్భంగా శుభ్‌మన్ గిల్‌తో తనకున్న అనుబంధాన్ని అభిషేక్ గుర్తుచేసుకున్నాడు. 'అండర్ 12 నుంచి గిల్, నేను కలిసి ఆడుతున్నాం. నా కంటే ముందే గిల్ జట్టులోకి వచ్చాడు. నేను భారత జట్టుకు ఎంపికైనప్పుడు ఫస్ట్ కాల్ అతడి నుంచే వచ్చింది. చాలా సంతోషించాడు. ఈ మ్యాచ్‌లో నేను గిల్ బ్యాట్‌తోనే ఆడాను. ఆ బ్యాట్‌కు, గిల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. ఒత్తిడి ఉన్న మ్యాచ్‌లలో నేను గిల్ బ్యాట్‌తోనే అడుగుతా. అండర్ 12 రోజుల నుంచి ఇది కొనసాగుతోంది. ఐపీఎల్‌లో కూడా అతడి బ్యాట్‌తో ఆడాను' అభిషేక్ తెలిపాడు. 'నేను రాణించడానికి కారణం యువరాజ్ సింగ్. యువీ పాజీ నాకు చాలా అండగా నిలుస్తాడు. నన్ను నేను సిక్సర్ కింగ్ లేదా మరోవిధంగా అస్సలు ఊహించుకోను. లాఫ్టెడ్ షాట్స్ ఆడటానికి అనుమతించిన మా నాన్నకు థాంక్స్. సాధారణంగా యువ ఆటగాళ్లు ఈ షాట్లు ఆడటానికి కోచ్‌లు అనుమతించరు. మా నాన్న ఎప్పుడూ ఒక విషయం చెప్పేవారు. నువ్వు లాఫ్టెడ్ షాట్ ఆడితే.. బంతి మైదానం బయట ఉండాలనే వారు. ఈ మ్యాచ్‌లో నా ప్రణాళికలు అన్ని వర్కౌట్ అయ్యాయి. మొదటి కొన్ని బంతుల్లో ఫోర్లు లేదా సిక్స్‌లు బాదితే.. అది నా రోజు అని నమ్ముతాను' అని అభిషేక్ శర్మ చెప్పాడు.

రోహిత్ శర్మ రికార్డ్ బద్దలు కొట్టిన అభిషేక్ శర్మ!

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా హరారే వేదికగా ఆదివారం జింబాబ్వే జరిగిన రెండో టీ20ల్లో భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసం సృష్టించాడు. అరంగేట్ర మ్యాచ్‌లో విఫలమైన అభిషేక్.. రెండో మ్యాచ్‌లో మాత్రం ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 47 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్సులతో సెంచరీ చేశాడు. అభిషేక్‌కు ఇదే తొలి అంతర్జాతీయ సెంచరీ కావడం విశేషం. టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ స్టైల్లో సిక్సర్‌తో సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఇన్నింగ్స్‌ల పరంగా అత్యంత వేగంగా మొదటి సెంచరీ చేసిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. రెండు ఇన్నింగ్స్‌ల వ్యవధిలోనే అభిషేక్ సెంచరీ బాదాడు. ఈ క్రమంలో దీపక్ హుడా, కేఎల్ రాహుల్‌లను అతడు అధిగమించాడు. మూడు ఇన్నింగ్స్‌ల వ్యవధిలో దీపక్ సెంచరీ బాదగా.. నాలుగు ఇన్నింగ్స్ వ్యవధిలో రాహుల్ శతకం సాధించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగంగా సెంచరీ బాదిన నాలుగో భారత బ్యాటర్‌గా అభిషేక్ శర్మ మరో రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ (38) అగ్రస్థానంలో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ (45), కేఎల్ రాహుల్ (46) తర్వాత అభిషేక్ శర్మ (46) ఉన్నాడు. ఇక ఈ ఏడాది ప్రొఫెషనల్ టీ20 క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్‌గా అభిషేక్ నిలిచాడు. 2024లో 18 టీ20 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ 50 సిక్స్‌లు బాదాడు. రోహిత్ శర్మ 25 మ్యాచ్‌ల్లో 46 సిక్స్‌లతో రెండో స్థానంలో ఉన్నాడు. .25 మ్యాచ్‌లు ఆడిన విరాట్ కోహ్లీ 45 సిక్స్‌లతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

బాబర్ ఆజంపై పీసీబీ వేటు?

వరుస పరాభవాలతో డీలా పడ్డ పాకిస్తాన్ క్రికెట్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని బోర్డు పట్టుదలగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టెస్టు జట్టు హెడ్ కోచ్‌గా జాసన్ గిల్లెస్పీకి బాధ్యతలు అప్పగించిన పాక్ క్రికెట్ బోర్డు(పీసీబీ).. పరిమిత ఓవర్ల క్రికెట్ ప్రక్షాళనపైనా దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులో భాగంగా వన్డే, టీ20 జట్ల కెప్టెన్‌గా ఉన్న బాబర్ ఆజంపై వేటు వేయనున్నట్లు తెలుస్తోంది. సారథిగా అతడిని తప్పించేందుకు బోర్డు మొగ్గుచూపుతున్నట్లు పాక్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. కాగా వన్డే వరల్డ్‌కప్-2023లో పాకిస్తాన్ కనీసం సెమీస్ కూడా చేరకుండానే నిష్క్రమించిన నేపథ్యంలో బాబర్ ఆజం మూడు ఫార్మాట్ల కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టెస్టు పగ్గాలను షాన్ మసూద్‌కు అప్పగించిన పీసీబీ.. టీ20 సారథిగా షాహిన్ ఆఫ్రిదిని నియమించింది. అయితే, షాహిన్ కెప్టెన్‌గా ఆకట్టుకోకపోవడంతో టీ20 ప్రపంచకప్-2024 ఆరంభానికి ముందే బాబర్ ఆజంకు తిరిగి వన్డే, టీ20 నాయకుడిగా బాధ్యతలు అప్పగించింది. కానీ.. ఈసారి కూడా అతడికి చేదు అనుభవమే ఎదురైంది. గత టీ20 ప్రపంచకప్‌లో జట్టును ఫైనల్ వరకు చేర్చిన బాబర్ ఆజం.. ఈసారి మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. కనీసం గ్రూప్ దశ దాటకుండానే పాకిస్తాన్ ఇంటిబాట పట్టింది. ఈ నేపథ్యంలో బాబర్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించాలంటూ పాక్ మాజీ క్రికెటర్లు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. అదే విధంగా.. బంధుప్రీతికి తావు లేకుండా జట్టును ఎంపిక చేయాలంటూ ఆజం ఖాన్ వంటి వాళ్లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రక్షాళన చర్యలు చేపట్టిన పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ.. కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల ఫిట్‌నెస్, క్రమశిక్షణ తదితర అంశాలకు సంబంధించి ప్రధాన కోచ్ గ్యారీ కిర్‌స్టెన్, చీఫ్ సెలక్టర్ వహాబ్ రియాజ్‌లను నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించినట్లు తెలుస్తోంది. కిర్‌స్టన్ నిర్ణయం మేరకే అదే విధంగా.. పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్ విషయంలో కిర్‌స్టన్ నిర్ణయం మేరకే ముందుకు వెళ్లాలని నఖ్వీ భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో బాబర్ ఆజంపై వేటు వేయడం ఖాయంగా కనిపిస్తోందని పాక్ మీడియా ప్రచారం చేస్తోంది. మరోవైపు.. దేశవాళీ క్రికెట్ స్వరూపం గురించి మాజీ క్రికెటర్లతో చర్చించి రూట్‌మ్యాప్ తయారు చేయాలని పీసీబీ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో.. పాకిస్తాన్ క్రికెట్ బాగు కోరే 30- 35 మంది అంతర్జాతీయ క్రికెటర్లు పీసీబీ చైర్మన్‌ను సోమవారం కలిసి తమ సలహాలు, సూచనలు అందించేందుకు సిద్ధమైనట్లు జియో న్యూస్ వెల్లడించింది. కాగా పాకిస్తాన్ తదుపరి తమ పరిమిత ఓవర్ల సిరీస్‌లో ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది. ఇదిలా ఉంటే.. టీ20 ప్రపంచకప్-2024 విజేతగా టీమిండియా అవతరించిన విషయం తెలిసిందే.

డిప్రెషన్‌లో ఇషాన్ కిషన్!

భారత జట్టు యువ స్టార్ ఆటగాడు ఇషాన్ కిషన్ ప్రస్తుతం జరుగుతున్న జింబాబ్వే టీ20 సిరీస్‌లో ఎంపిక కాకపోవటం అతని అభిమానులను కలవరపెడుతుంది. రిషబ్ పంత్ గాయపడిన సమయంలో ఇషాన్ కిషన్ భారత ప్రధాన వికెట్ కీపర్ గా టీ20, వన్డేల్లో, టెస్టు జట్టులో రాణించాడు.అయితే కేఎల్ రాహుల్ ప్రధాన వికెట్ కీపర్‌గా సేవలు అందించటంతో ఇషాన్ కిషన్ బెంచ్ కే పరిమితమవ్వాల్సి వచ్చింది. దాదాపు 6 నెలల పాటు భారత జట్టుతో కలిసి ప్రయాణం చేసినా.. ఇషాన్ కిషన్ కు తగినన్ని అవకాశాలు రాలేదు. దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్‌కు ముందు నిరాశకు గురైన ఇషాన్ కిషన్.. డిప్రెషన్‌తో తనకు విశ్రాంతి అవసరమని హఠాత్తుగా దేశానికి చేరుకున్నాడు.టెస్ట్ సిరీస్ ఆడటానికి ముందు రంజీ ట్రోఫీలో ఆడాలని ఇంగ్లాండ్‌కు సూచించింది. అయితే ఇషాన్ కిషన్ దేశవాళీ క్రికెట్ ఆడకుండా ఐపీఎల్ సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు.ఆ తర్వాత ఐపీఎల్ సిరీస్‌లోనూ ఇషాన్ 14 ఇన్నింగ్స్‌ల్లో 320 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. దీంతో సెలక్షన్ కమిటీ ఇషాన్ కిషన్‌ను పూర్తిగా తప్పించింది. ఇషాన్ కిషన్ తదుపరి రంజీ సీజన్‌కు సిద్ధమవు తున్నాడు. దీని గురించి ఇషాన్ కిషన్ మాట్లాడుతూ.. నేను కొంచెం రెస్ట్ తీసుకున్నాను. అయితే అకస్మాత్తుగా బీసీసీఐ నిబంధనలను తీసుకొచ్చింది. భారత జట్టు పునరాగమనం చేయాలంటే రంజీ క్రికెట్‌లో ఆడాలి.రంజీ క్రికెట్ ఆడాలని ఆకస్మికంగా చేసిన సూచన నాకు సరిపోలేదు. అలాగే నేను లోకల్ క్రికెట్ ఆడే మూడ్‌లో లేను. అందుకే కొన్ని నెలల పాటు అంతర్జాతీయ క్రికెట్‌కు విరామం ఇచ్చాను. రిటైర్మెంట్‌లో కూడా దేశవాళీ క్రికెట్‌పై దృష్టి పెట్టాలని కోరడం ఏమాత్రం సరైంది కాదు. అందుకోసం అంతర్జాతీయ క్రికెట్ ఆడాలని అనుకున్నాను. బెంచ్ కే పరిమితమవటం నన్ను చాలా నిరుత్సాహ పరిచింది.

త్వరలోనే అందరికీ శుభవార్త చెబుతా: కుల్దీప్

టీ20 ప్రపంచకప్ 2024 విజయోత్సవ సంబరాలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఢిల్లీ, ముంబైలలో వేడుకల అనంతరం భారత జట్టు ఆటగాళ్లకు వారి వారి సొంత నగరాల్లో అభిమానులు ఘనమైన స్వాగతం పలుకుతున్నారు. భారత్‌ను చాంపియన్‌గా నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించిన మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు సొంతగడ్డ కాన్పూర్‌లో ఘనస్వాగతం లభించింది. అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి.. టపాసులు, డోలు చప్పుళ్ల మధ్య ఊరేగిస్తూ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కుల్దీప్ తన వ్యక్తిగత జీవితం గురించి కీలక విషయం తెలిపాడు. తాను త్వరలో వివాహం చేసుకోబోతున్నానంటూ అభిమానులకు కుల్దీప్ యాదవ్ తీపి కబురు చెప్పాడు. అయితే బాలీవుడ్ నటిని వివాహం చేసుకోబోతున్నానంటూ వచ్చిన వార్తలను కుల్దీప్ కొట్టిపారేశాడు. కుల్దీప్ ఓ జాతీయ మీడియా ఛానెల్‌తో మాట్లాడుతూ.. తాను పెళ్లి చేసుకోబోయే అమ్మాయి సినిమా రంగానికి చెందిన వ్యక్తి కాదని స్పష్టం చేశాడు. తనను, తన కుటుంబాన్ని బాగా చూసుకునే అమ్మాయి జీవితంలోకి రావడం చాలా ముఖ్యమని అతడు అభిప్రాయపడ్డాడు. దీనిపై త్వరలోనే అందరికీ శుభవార్త చెబుతానని 29 ఏళ్ల కుల్దీప్ చెప్పుకొచ్చాడు. టీ20 ప్రపంచకప్ గెలవడంపై కుల్దీప్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశాడు. 'ఈ క్షణాల కోసం నేను చాలా కాలం నుంచి వేచి చూస్తున్నా. వ్యక్తిగతం కంటే కూడా జట్టుగా ఈ కప్ భారత్‌కు చాలా అవసరం. ప్రధాని నరేంద్ర మోడీని కలవడం చాలా ఉత్సాహం నింపింది. ఈ రోజులను నేను ఎప్పటికీ మర్చిపోను. భారత్ విజయంలో నా పాత్ర ఉన్నందుకు సంతోషంగా ఉంది' అని కుల్దీప్ పేర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్‌లో కుల్దీప్ 10 వికెట్లు తీశాడు. లీగ్ దశలో ఆడని అతడు సూపర్ 8 నుంచి ఆడాడు.

వన్డే, టెస్టుల్లో కెప్టెన్‌గా కొనసాగనున్న రోహిత్ శర్మ

టీ20 వరల్డ్ కప్ 2024 కంటే ముందు.. రోహిత్ శర్మ టీ20 కెరీర్‌పై చాలా విమర్శలు వచ్చాయి. పైగా ఐపీఎల్ 2024లో ము?ంబై ఇండియన్స్ ఓపెనర్‌గా రోహిత్ పెద్దగా రాణించకపోవడంతో.. ఇక టీ20 వరల్డ్ కప్ కూడా పోయినట్లే అని కొంతమంది అన్నారు. అయితే.. ఒక్కసారి టీ20 వరల్డ్ కప్ మొదలవ్వగానే తన సత్తా ఏంటో చూపిస్తూ.. బ్యాటర్‌గా దుమ్మురేపుతూ.. కెప్టెన్‌గా టీమ్‌ను ముందుండి నడిపించాడు రోహిత్ శర్మ. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. దేశానికి రెండో టీ20 వరల్డ్ కప్ అందించాడు. టీ20 వరల్డ్ కప్ కంటే ముందు రోహిత్ కెప్టెన్సీ విషయంలో వచ్చిన విమర్శలకు బీసీసీఐ కార్యదర్శి ఒక్క స్టేట్‌మెంట్‌తో పుల్‌స్టాప్ పెట్టిన విషయం తెలిసిందే. 'రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా టీ20 వరల్డ్ కప్ ఆడుతుంది, జూన్ 29న బార్బడోస్ వేదికగా టీ20 వరల్డ్ కప్ గెలుస్తున్నాం' అని జైషా చేసిన వ్యాఖ్యతో రోహిత్ శర్మను టీ20 కెప్టెన్సీ నుంచి తప్పిస్తారనే పుకార్లకు తెరపడింది. టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత.. రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20 కెరీర్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. టీ20ల నుంచి తప్పుకున్న తర్వాత.. మరోసారి రోహిత్ శర్మ కెప్టెన్సీ విషయంలో రూమర్లు చెలరేగాయి. టెస్టు కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మను తప్పిస్తారని, లేదు లేదు వన్డేల నుంచి కెప్టెన్‌గా తప్పించి.. కేవలం టెస్టులకు మాత్రమే కెప్టెన్‌గా కొనసాగిస్తారని, పరిమిత ఓవర్ల ఫార్మాట్లకు ఒకే కెప్టెన్ ఉండాలనే ఫార్మూలను బీసీసీఐ ఫాలో అవుతుందనే గుసగుసలు వినిపించాయి. ఈ పుకార్లకు కూడా ఒక్క దెబ్బతో పుల్‌స్టాప్ పెట్టేశాడు బీసీసీఐ కార్యదర్శి జై షా. 'రోహిత్ శర్మ కెప్టెన్సీలో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్, ఛాంపియన్స్ ట్రోఫీ గెలుస్తామనే నమ్మకం తనకు ఉంది' అంటూ ప్రకటించాడు.

80వేల విలువగల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

నాగరాజుపై కేసు నమోదు

తాండూరు జులై 8(జనంసాక్షి) : ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం తాండూర్ పట్టణం గాంధీనగర్లో నివాసం ఉంటున్న నాగరాజు (60) ప్రభుత్వ నిషేధ గుట్కా ప్యాకెట్లను నిలువు ఉంచారని సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు తాండూర్ పట్టణ పోలీసులు పక్క సమాచారంతో నాగరాజు ఇంటిపై దాడి చేసి నిలువ ఉంచిన 80 వేల విలువగల గుట్కా ప్యాకెట్లు స్వాదినం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం ప్రభుత్వ నిషేధిత గుట్కాలను విక్రయిస్తున్న నాగరాజుపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీ

మల్కాజిగిరి,జూలై 8 (జనంసాక్షి) : ఇంటి తాళాలు పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు బంగారం దోచుకెళ్లిన సంఘటన నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.బాధితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చంద్రగిరి కాలనీ గణేష్ టెంపుల్ పక్కన నివాసం ఉంటున్న భాష బోయిన శంకర్ కుమారుడు రవీందర్ కాకతీయ నగర్ లోని అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. అప్పుడప్పుడు తన సొంత ఇంటిని చూసుకోవడానికి వచ్చి వెళ్లేవారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం బాధితుడు తండ్రి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 15.5 తులాల బంగారం దోచుకు వెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు సేకరించామని, పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని అన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని నగదు బదిలీ రద్దు చేయాలి

- కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం అమలు చేయాలి
- మూడు నెలల జీతాలు బిల్లులు వెంటనే చెసి బియ్యం సరఫరా చేయాలి
- జూలై 10న కార్మికుల కోర్కెల దినాన్ని జయప్రదం చేద్దాం
- సిఐటియూ నాయకుడు కె.ఉన్నికృష్ణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 08 (జనంసాక్షి) : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం లోకి వచ్చింది. గత పది సంవత్సరాలుగా అవలం భించిన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను దూకుడు గా అమలు చేస్తున్నది. అంతేకాదు ఎన్నిక ఫలితాల అనంతరం 4 లేబర్ కోడ్లను అమలు చేస్తామని, బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. బొగ్గు గనుల వేలానికి పూనుకున్నది. కార్పొరేట్- మతోన్మాదులను ప్రసన్నం చేసుకునేందు కు, యాజమాన్యాలకు విధించే, జరిమానాను బారీగా తగ్గించింది. మధ్యాహ్న భోజన పథకంలో నగదు, బదిలి, స్వచ్ఛంద సంస్థలకి ఇచ్చేందుకు దూకుడు పెంచుతుంది. కేంద్ర బిజెపి విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడేందుకు. దేశ వ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని సిఐటియు అఖిల భారత కమిటీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా జూలై 10న కార్మికుల కోర్కెల దినం పాటించాలని పిలుపు నిచ్చింది అన్ని మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ జిల్లా, మండల, కేంద్రాల్లో జరిగే ధర్నాల్లో పాల్గొనాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) నాయకులు ఉన్నికృష్ణ పిలుపునిచ్చారు.

సెల్‌ఫోన్ దొంగను పట్టుకున్న ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది

ఖమ్మం, (జనంసాక్షి): ఇటీవల ఎన్నడూ లేనివిధంగా ఖమ్మం కొత్త బస్టాండులో దొంగల సంచారం బాగా పెరిగింది. బంగారు ఆభరణాలతో పాటు,సెల్ ఫోన్లు, ఇతర సామాగ్రి తస్కరించబడుతున్నాయి. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. వీటిపై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో పల్లు ఫిర్యాదులు సైతం నమోదయ్యాయి. అయినప్పటికీ ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ఖమ్మం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన సరిరామ్ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యం అనే నినాదాన్ని నిజం చేసేందుకు ఆయన పూనుకున్నారు. కొత్త బస్టాండ్‌పై ప్రణాళికాబద్ధంగా దొంగతనాలను అరికట్టెందుకు ఆర్టీసీ సిబ్బందికి, సెక్యూరిటీ అధికారులకు పలు సూచనలు చేశారు. అంతేకాకుండా ఇటీవల ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బందిని కొంతమందిని ఈ బస్టాండులో విధులకు కేటాయించారు. ఆయన రూపొందించిన ప్రణాళిక ఎట్టకేలకు ఫలించింది. కొత్త బస్టాండులో ఇద్దరు ప్రయాణికుల సెల్ ఫోన్లను దొంగిలిస్తుండగా దొంగను వారు పట్టుకున్నారు. ప్రయాణికులు చార్జింగ్ పాయింట్ లో ఫోన్ను చార్జింగ్ పెట్టి ఏమరపాటుగా ఉన్న సమయంలో ఆ ఫోన్లను దొంగిలించాడు. దీనిని గమనించిన సెక్యూరిటీ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది దొంగను పట్టుకున్నారు. అనంతరం ఆర్టిసి ఉన్నతాధికారుల సూచనల మేరకు ఆ దొంగను ఖమ్మం టూ టౌన్ పోలీసులకు అప్పగించారు.

నాగారంలో ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయండి

సిడిఎంఏ డిప్యూటీ డైరెక్టర్‌కు చైర్మన్ చంద్రారెడ్డి వినతి

కీసర, జులై 08 (జనంసాక్షి) : నాగారం మున్సిపాలిటీ వేగంగా అభివృద్ధి చెందుతూ, కొత్త కాలనీలు, కొత్త లేఅవుట్‌లు, ఇళ్లు నిర్మించడం ద్వారా కొత్త ఎల్ఈడి స్ట్రీట్ లైట్ లు అవసరమని అన్ని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీపాదరావుకు సోమవారం నాగారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి వినతి పత్రం అందజేశారు. నాగారం మున్సిపాలిటీలోని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, శ్రీపాదరావుకు ఛైర్మన్ చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్ తో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. నాగారం మున్సిపాలిటీ వేగంగా అభివృద్ధి చెందుతూ కొత్త కాలనీలు, కొత్త లేఅవుట్‌లు, ఇళ్లు నిర్మించడం ద్వారా కొత్త ఎల్ఈడి స్ట్రీట్ లైట్ల సరఫరా బిగింపు కోసం 3100 ఎల్ఈడీ లైట్లకు అనుమతి ఇవ్వాలని ఛైర్మన్ కోరారు.

దేవాలయ నిర్మాణానికి ఉప్పల ఆర్థిక సహాయం

టిపీసీసీ ప్రచార కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఎల్బీనగర్, జూన్ 8 (జనం సాక్షి) : బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ లో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం నిర్మాణానికి లక్ష పదకొండు వేల రూపాయలు (1,11,000/-) ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస గుప్త మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది అని ఆ కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.దేశ వ్యాప్తంగా వైశ్యులు అందరూ కలిసి మెలసి అన్ని రంగాల్లో రాణించాలని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రావి కంటి కిషన్ , వైస్ ప్రెసిడెంట్ మెడ సత్యనారాయణ కార్యదర్శి సురేందర్ మరియు నరేష్, రాములు,లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మా భూమిని ఆక్రమించేందుకు కుట్రలు

- న్యాయం కోసం భూబాధితుల ఎదురుచూపులు
- కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలకు డిమాండ్

కరీంనగర్, **జులై 08 (జనంసాక్షి) :** తిమ్మాపూర్ శివారులోని 314 సర్వే నెంబర్ లో 2001లో రామిడి నరసింహారెడ్డి వద్ద నుండి తన తండ్రి బండారి పాపయ్య కొనుగోలు చేసిన 2.10 ఎకరాల భూమిని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఆ భూమిని అక్రమంగా ఆక్రమించుకునే యత్నం చేస్తున్నాడని బండారి రాజశేఖర్ అన్నారు. ఈ విషయంపై ఆర్డీవో కోర్టు, జాయింట్ కలెక్టర్ కోర్టు కు వెళ్లినా అధికారులు భూ పత్రాలను పరిశీలించి తనకు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారని అన్నారు. సర్వేకి అప్లికేషన్ పెట్టుకోగా డీఏ సర్వే చేసి, హద్దులు నిర్ణయించిన తర్వాత కూడా అటు అధికారుల మాట వినకుండా, ఇటు వారి మాట పట్టించుకోకుండా తమ పనులకు అడ్డు పడుతున్నారని ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్లో కేసు ఫిర్యాదు చేస్తే కేసు కూడా నమోదైందని , అయిన కానీ తన తీరు మార్చుకోకుండా వ్యవహరిస్తున్నారని వాపోయారు. తన 2.10ఎకరాలకు హద్దులను ఖనీ రాళ్లను పాతించగా శ్రీ చైతన్య ఛైర్మెన్ రమేష్ రెడ్డి, రంగయ్య, రాకేష్ రెడ్డి, వర్షిత్ రెడ్డి, సిబ్బంది కలిసి పీకి వేశారని తెలిపారు. ఈ నెల 1న సరిహద్దులకు సంబంధించి పని చేసుకుంటుండగా వర్షిత్ రెడ్డి, రంగయ్య ఇతర సిబ్బంది జేసీపీకి అడ్డుపడి తీవ్రంగా బెదిరించారని తెలిపారు. భూమి చుట్టూ కాంపౌండ్ కు గ్రామ పంచాయతీ పరిమిషన్ కూడా తీసుకుని, మే 8న కాంపౌండ్ గోడ నిర్మించుటకు వెళ్తే తమపై దాడి చేసి కొట్టారని తెలిపారు. ఎన్నో సార్లు పోలీస్ అధికారులను కూడా తప్పుడు తొవ్వ పట్టించుతూ, తన పట్టా కాగితాలు చూపించకుండా కాలక్షేపం చేస్తున్నారు. గురువారం మళ్లీ అక్రమంగా తమ భూమిలో ప్రవేశించి మా పనులను అడ్డుపడి మమ్మల్ని మా బంధువులను తప్పుడు కేసుల్లో ఇరికిస్తామని బెదిరించారని ఇబ్బందిలకు గురిచేస్తున్నారని ఏమి తెలియని స్థితిలో కరీంనగర్ జిల్లా తీన్మార్ మల్లన్న టీంను ఆశ్రయించమని అన్నారు. వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాధితుడు బండారి రాజశేఖర్ అధికారులను వేడుకున్నారు.
ఈ సంధర్భంగా తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా మాట్లాడుతూ, 2001లో రామిడి నరసింహారెడ్డి వద్ద నుండి తన తండ్రి బండ

రాజన్న కోడెలు... రైతన్నలకు..

- వ్యవసాయానికి రెండు చొప్పున పంపిణీ ..
- దరఖాస్తు చేసుకున్న 2550 మంది రైతులు....
- 594 మంది రైతులకు 1184 పంపిణీ చేసిన ఆలయ అధికారులు...

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 8 (జనంసాక్షి) : దేశంలో ఎక్కడ లేని విధంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కోడె మొక్కుబడుల చెల్లింపు ఉంది. స్వామివారి సన్నిధికి వచ్చే భక్తులు తమ కోరికలు నెరవేరాలని కోరుతూ స్వామివారికి కోడే మొక్కుల ను చెల్లిస్తుంటారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు గోశాలలు ఉన్నాయి. ఆలయ కట్టకింద ఒక గోశాల, తిప్పాపూర్ లో మరొక గోశాల ఉంది. కట్టకింది గోశాలలో స్వామివారి ఆలయంలో భక్తుల మొక్కలు చెల్లించుకోవడానికి కోడెలను ఉంచుతున్నారు. తిప్పాపూర్ గోశాలలో భక్తులు సమర్పించిన నిజ కోడేలను సంరక్షిస్తుంటారు. తిప్పాపూర్ గోశాలలో 500 కోడెలు ఉండటానికి సామర్థ్యం ఉంది. గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ గోశాల ఫెడరేషన్ వారి సిఫార్సు లేఖల ఆధారంగా ఇతర గోశాలలకు కోడేలను ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది.

కోడెలు పక్కదారి పట్టడంతో..

తెలంగాణ గోశాల ఫెడరేషన్ ద్వారా జనగామకు చెందిన ఓ గోశాలకు సిఫారస్ లేఖ అందించారు. ఈ మేరకు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ తిప్పాపూర్ గోశాల నుంచి డిసెంబర్ 2023లో తరలించిన కోడేలు పక్కదారి పట్టడంతో పోలీసులు కేసు నమోదు చేయడంతో పాటు విచారణ చేపట్టారు. దీనిపై విశ్వహిందూ పరిషత్ ,భాజపా నాయకులు ఆందోళనలు నిర్వహించారు. అప్పటినుండి 2024 జులై రెండు వరకు ఆలయ గోశాల నుండి ఎటువంటి గోశాలలకు కోడేలను అప్పగించడం లేదు.

సామర్థ్యానికి మించడం...

500 కోడెలు ఉండాల్సిన గోశాలలో సుమారు 1800 కోడెలు ఉండడంతో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి.తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో కోడెలు మృతి చెందాయి. కోడేల సంరక్షణ కోసం తౌడు,పల్లి పిండి,పచ్చిపెసర, పచ్చి గడ్డి, ఎండు గడ్డి, ఇతర దాన అందిస్తున్నప్పటికీ చిన్న కోడేలు పెద్ద కోడేలు వేరువేరుగా లేకపోవడం వల్ల వాటికి సరైన దాన అందడం లేదు. పలువురు భక్తుల సైతం పాలు మరువని కోడెలు, బక్క చిక్కిన కోడేలు, జెర్సీ కోడేలు తేవడంతో ఆలయ అధికారులు తీసుకోకపోవడంతో గోశాల ఎదుట వదిలి వెళ్లడం వలన మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి.

రైతులకు అందించేందుకు కమిటీ ...

గోశాలలో కోడేల సామర్థ్యం పెరగడంతో రైతులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని వేసింది. కమిటీలో ఆలయ ఈవో, జిల్లా అదనపు కలెక్టర్,ఆర్డీవో, జిల్లా పశుసంవర్ధ శాఖ అధికారి, ఎన్జీవో ద్వార కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సమావేశమే రైతులకు ఉచితంగా కోడలు అందించేందుకు విధి విధానాలను రూపొందించింది. పట్టాదార్ పాస్ పుస్తకం ఉండి వ్యవసాయ అధికారి చేత ధృవీకరించబడిన రైతులకు ఉచితంగా రెండు కోడలు అందించాలని నిర్ణయం తీసుకున్నారు..

కోడెల కోసం వెల్లువెత్తిన దరఖాస్తులు ....

రాజన్న గోశాల నుండి రైతులకు ఉచితంగా కోడెలు అందిస్తామని అధికారులు తెలపడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు 2550 మంది దరఖాస్తు చేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను క్రమ సంఖ్య ప్రకారం రైతులకు కోడెలను అందించేందుకు అధికారులు ఏర్పాటు చేసి ఈ నెల 3 న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ ప్రారంభించారు. ఇప్పటివరకు 2550 దరఖాస్తులు రాగా సుమారు 1184 కోడెలను రైతులకు అందించారు. కోడెలను ఇతరులకు అమ్మకం చేయమని, వ్యవసాయానికి మాత్రమే ఉపయోగిస్తామని రైతుల నుంచి అంగీకార పత్రం తీసుకుంటున్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. కోడేలు తీసుకున్న రైతులు తమకు ఆర్థిక భారం తప్పిందని కోడెలను సంరక్షించుకుంటూ వ్యవసాయానికి ఉపయోగిస్తూ జీవనోపాధి పొందుతామని ఆనందం వ్యక్తం చేశారు.

భూగర్భగనులే దేశానికి శ్రేయస్కరం

- వెల్లడించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

(ప్రత్యేక ప్రతినిధి /జనం సాక్షి)

లిఈరోజు కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు గంగారపు కిషన్ రెడ్డి ని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ నాయకులు మండ రమాకాంత్ పులి రాజారెడ్డి, ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రధాన కార్యదర్శి రాజకుమార్, ఐఎన్ టి యుసి సెక్రటరీ జనరల్ బి జనకు ప్రసాద్ నరసింహారెడ్డి మంత్రి తో మాట్లాడిన పలు ప్రధాన అంశాలను మండల రమాకాంత్ పులి రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమకు నూతన బొగ్గు గనులు వేలంపాట ద్వారా సింగరేణి సంస్థకు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపినారు, కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానం మూసివేసిన బొగ్గు గనులను తెరిపించి బొగ్గు పరిశ్రమలలో భూగర్భ గనుల ద్వారా వాతావరణ కాలుష్యం లేకుండా మానవళికి నష్టం జరగకుండా భూగర్భ గనుల ద్వారానే దేశానికి శ్రేయస్కారమైన వాతావరణమని తెలిపినారు, పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులకు పెన్షన్ విధానంలో సమూలమైన మార్పులకు కృషి చేస్తామని తెలిపినారు. ఒరిస్సా రాష్ట్రంలో సాధించుకున్న బొగ్గుగని నైని బ్లాక్ గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న అనుమతులు మూడవసారి ప్రభుత్వ ఏర్పాటు అనంతరం 60 రోజులలో ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ కార్యదర్శి తో మాట్లాడి పూర్తి చేసినందుకు అన్ని కార్మిక సంఘాల తరపున ప్రత్యేక ధన్యవాదములు మంత్రికి కార్మిక సంఘాల నాయకులు తెలిపినారు, సింగరేణి అంశాలను చర్చించుటకు త్వరలోనే సింగరేణి పరిశ్రమలో కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరుపుతామని తెలంగాణ కొంగు బంగారం అయినా సింగరేణి పరిశ్రమ, కార్మికులు అంటే అమితమైన ప్రేమ అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు వ్యక్తం చేసినారని తెలిపినారు సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపినారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎమ్ఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు.

ఎక్టా ఆధ్వర్యంలో బోనాల పండుగ

హైదరాబాద్, జూలై 8 (జనంసాక్షి) : ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక, సంక్షేమ సంఘం ఎక్టా అధ్వర్యంలో తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన తెలంగాణ బోనాల పండుగను రెండోసారి మైత్రి ఫార్మ్ అజ్మాన్ లో ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 250 మంది హాజరయ్యారు. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే మాదిరిగా ఒక పండుగ వాతావర్ణములో భక్తి శ్రద్ధలతో సామూహికంగా ఒగ్గు కళాకారుల డప్పు చప్పుళ్ల నడుమ పోతరాజు విన్యాసాలతో, సామూహిక నృత్యాలతో అమ్మవారిని కొలుస్తూ బోనాలని ఎత్తుకున్న మహిళలను ఎదురుకొని అమ్మవారి సన్నిధికి చేరుకొని అమ్మకి బోణాలని సమర్పించి అందరు ఐరారోగ్యాలతో చల్లగా ఉండాలని, ప్రకృతి సహకరించాలని, అమ్మవారి దయతో లోకమంతా సుభిక్షంగా ఉండాలని, అమ్మవారి సమక్షంలో ఎక్టా ఆధ్వర్యంలో 2024 అక్టోబర్ 6 ఆదివారం జరుగబోయే 14 వ బతుకమ్మ పండుగ వేడుకల పోస్టర్‌ను విడుదల చేశారు. ఎక్టా మహిళా విభాగం నూతన కమిటీని ప్రకటించారు. మహిళ విభాగ కన్వీనర్ గా రాణి కోట్ల , కో – కన్వీనర్ గా అన్నపూర్ణ అతకని, కార్యదర్శిగా మౌనిక గౌడ్ గుండవేని, కమిటీ సభ్యులుగా మమత కస్తూరి, స్వప్న ప్రవీణ్, సుధ చైతన్య చకినాల, సమజ రెడ్డి నాలకొండ, సంధ్యారాణి చీటీ, విపుల ఆచార్యులు, శ్వేత జల , సామ రమ్య , రనీశ బీరెల్లి, సలహాదారులుగా అల్లూరి సరోజ, సారిక పీచర, దీపిక ఎలిగేటిలను ప్రకటించారు. కార్యక్రమానికి ఒగ్గు కళాబృందం ప్రదర్శించిన డప్పు విన్యాసాలు, నృత్యాలు, ఒగ్గు కథ, పోతరాజు వేషాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మామిడి శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ కుమార్ పీచర, సత్యం రాధారపు, వెంకటేశ్వర్ రావు పీచర, జగదీశ్ రావు చీటీ, వినోద్ ఆచార్యులు, శ్రీనివాస్ ఎలిగేటి , తిరుమల్ రావు బీరెల్లి, శేఖర్ గౌడ్ గుండవేని, రాము కందుకూరి, ఎస్ పి కస్తూరి, రఘు ఎలిగేటి , సామ శ్రీనివాస్ రెడ్డి , రాజ శేఖర్ రెడ్డి , డాక్టర్ సుభాష్ , శ్యామ్ రెడ్డి కుంట, రాజ శేఖర్ , మహిళ సభ్యులు , తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలు కుటుంబాలు , బాచిలర్స్ హాజరయ్యారు

అంబేద్కర్ పై ఆత్మ అభిమానం ఉంటే

రాజేందర్ రావు పేరును భీంరావుగా మార్చుకోవాలి

- అంబేద్కరిస్టులు.. ముస్లింల మధ్య చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ కుట్ర
- మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ జమీలుద్దీన్ డిమాండ్
- తెలంగాణ చౌక్ లో రాజేందర్ రావు దిష్టిబొమ్మ దహనానికి బిఆర్ఎస్ మైనారిటీ నేతల యత్నం
- దిష్టిబొమ్మను లాక్కెళ్ళిన పోలీసులు.. రాజేందర్ రావు డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హెూరెత్తిన తెలంగాణ చౌక్

కరీంనగర్ జూలై 08 (జనంసాక్షి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై ఆత్మాభిమానం ఉంటే రాజేందర్ రావు తన పేరును భీంరావుగా మార్చుకోవాలని కరీంనగర్ మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ జమీలుద్దీన్ సవాల్ విసిరారు. కరీంనగర్ పేరును మార్చాలన్న వెలిచాలా రాజేందర్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ సోమవారం నగరంలోని తెలంగాణ చౌక్ లో ఆయన దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం రాజేందర్రావు డౌన్ డౌన్ అంటూ టిఆర్ఎస్ మైనారిటీ నాయకులు నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా మీడియాతో జమీలుద్దీన్ మాట్లాడుతూ అంబేద్కర్ లిస్టులు ముస్లింల మధ్య చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. శతవసంతాల చరిత్ర కలిగిన చారిత్రక నగరం కరీంనగర్ పేరును మార్చాలని రాజేంద్ర రావు ప్రెస్ మీట్ లో వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోందని కాంగ్రెస్ పార్టీ పెద్దల మౌనం అంగీకారమేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కొత్తగా ఏర్పాటు చేసిన 23 జిల్లాలలో ఏదైనా ఒక జిల్లాకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును పెట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ ఏజెంట్ గా.. పారాచూట్ లీడర్ గా వచ్చిన రాజేందర్ రావు సెక్యులర్ ఓట్లను చీల్చి బిజెపికి లబ్ధి చేస్తున్నాడని ఆనాడే బిఆర్ఎస్ పార్టీ అనుమానం వ్యక్తం చేసింది నేడు రాజేందర్ రావు అసలు రూపం బయటపడటంతో ఇది నిజమైంది అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో లక్ష మంది మైనార్టీలు మూకుముడిగా కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ అని నమ్మి ఓట్లేసి అండగా నిలబడితే కరీంనగర్ పేరును మార్చాలనడం రాజేందర్ రావు బుద్ధిహీనత్వానికి నిదర్శనం అన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజలకు రాజేందర్రావు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే కరీంనగర్లో రాజేందర్రావును తిరగనివ్వమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ అయితే రాజేందర్ రావు చేసిన వ్యాఖ్యలపై తక్షణమే స్పందించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనారిటీ పట్టణ అధ్యక్షుడు షౌకత్ అలీ, కార్యదర్శి వాజిద్ అలీ, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఫక్రుద్దీన్, మాజీ హజ్ కమిటీ మెంబర్ ఇర్ఫాన్, వక్ఫ్ బోర్డు జిల్లా మెంబర్ అన్సారి, నాయకులు అస్మత్ అలీబేద్, మాజీద్ అలీ నవాజ్, షేక్ ఇర్ఫాన్, మున్వర్ ఖాన్, బాబా, జమ్మూ, అర్షద్, సాజిద్ ఖాన్, వలి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తా

- నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- సుడా చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, జూలై 08 (జనం సాక్షి) : శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సోమవారం పదవీ భాద్యతలు స్వీకరించారు. సుడా వైస్ చైర్మన్ గా ఉన్న అడిషనల్ కలెక్టర్ ప్రవుల్ దేశాయ్ కోమటిరెడ్డి కి చార్జి ఇచ్చారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... నా నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జీవన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, విప్ లు లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, విజయరమణా రావు, మక్కాన్ సింగ్ రాజ్ టాగూర్ తది తరులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుడా పరిధిలో ఉన్న అన్ని గ్రామాలతో పాటు నగరంలో విలీనమైన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్త, నాయకులకు అందుబాటులో ఉండి వారు తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. వైయస్ఆర్ జయంతి రోజు భాద్యతలు తీసుకోవడం శుభపరిణామ అని నరేందర్ రెడ్డి అన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభినందనలు తెలియజేశారు.

ఘనంగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ 'కల్చరల్ ఫీయిష్టా'

కరీంనగర్ బ్యూరో, జూలై 08 (జనం సాక్షి) : కళల ద్వారా ఆనందోత్సహం, ఒత్తిడి నుండి ఉపశమనం కల్గుతుందని తద్వారా కళల గూర్చి ఆవగహన వస్తుందని డా.వి. నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత దేశారాజ్పల్లిలోని ఒక ప్రవేట్ వేడుక మందిరంలో ఉత్సహంగా నిర్వహించినటువంటి "అల్ఫోర్స్ కల్చరల్ ఫీయిష్టా" వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. విధ్యార్థులల్లో ఒత్తడిని తగ్గించడానికై పోటీలను స్నేహపూర్వకంగా స్వీకరించటానికై వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించండం జరుగుతుందని అందులో భాగంగానే నేడు వినోదాత్మకంగా కళలకు పట్టం కట్టేవిధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినదని చెప్పారు. ప్రత్యేకంగా వారి పుట్టినరోజు వేడుకలు సైతం పండుగ వాతావరణం ఊట్టిపడేలా చాలా ఆనందంతో ఆప్యాయితతో నిర్వహించినట్లు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా కళోత్సవాల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా శుభపరిణామని తెలిపారు..విద్యార్థుల కేరింతల మధ్య డా.వి.ఎన్ ఆర్ కేక్ కట్ చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వివధ పరీక్షల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, స్వచ్ఛంధ సంస్థ సభ్యులు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు పలు, యజమాన్యాలు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏడాదిగా ఎదురుచూపు



NORTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA
VIDYUT BHAVAN :: CORPORATE OFFICE :: WARANGAL
Hall Ticket for Junior Assistant- Cum- Computer Operator 2

TICKET NO:	319466	CANDIDATE ID:	72024793
MINATION & TIMINGS	04-JUN-2023 10:30 AM To 12:30 PM		
MINATION RE	Nawasi College of Engineering, Langer House- Narsingi Road, Near Taramathi-Baradari, Ibrahimbagh, Hyderabad - 500031 Tel: 040-23146099		
E OF THE DIDATE:	BHAGYA LAXMI KANCHERLA	DATE OF BIRTH	22-AUG-1986
NAME	Junior Assistant-cum-Computer Operator	CATEGORY	BC-A
ER NAME	RAJA MOULI	GENDER	Female
ESS	QNO D 2455 DWARAKA NAGAR		
TIFICATION KS:	A MOLE ON THE NOSE A MOLE ON THE RIGHT HAND		
ATUS:	NO		

- టీఎస్ ఎన్పీడీసీఎల్ జూనియర్ అసిస్టెంట్ ఫలితాల కోసం నిరుద్యోగుల నిరీక్షణ

హైదరాబాద్, జూలై 8 (జనంసాక్షి) : టీఎస్ ఎన్పీడీసీఎల్ జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల పరీక్ష ఫలితాల కోసం ఏడాదిగా ఎదురుచూస్తున్నారు నిరుద్యోగు లు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతిష్టాత్మకంగా సుమారు 100 జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది అయితే ఈ ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతీ యువకులు నుంచి సుమారు లక్ష వరకు దరఖాస్తు లు వచ్చాయి వీటికి సంబంధించిన పరీక్ష గత ఏడాది జూన్ 4న నిర్వహించారు ఆ తర్వాత కి విడుదల చేసినప్పటికీ ఇంతవరకు వాటి ఊసే లేదు. అయినా నిరుద్యోగులు ఆశతో ఫలితాల కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వం వీటి పట్ల దృష్టి సారించి ఫలితాలు విడుదల చేసేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిరుద్యోగ యువతీ యువకులు కోరుతున్నారు.

డిఎస్సీని మూడు నెలలు వాయిదా వేయాలి

- స్కూల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన

హైదరాబాద్, జూలై8 (జనంసాక్షి) : తెలంగాణలో నిరుద్యోగుల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. డీఎస్సీ రాతపరీక్షలను మూడు నెలల పాటు వాయిదా వేయాలంటూ డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని నిరుద్యోగులు ముట్టడించారు. దీంతో లక్డీకాపూల్‌లోని ఆ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. రోడ్డుపై బైఠాయించిన నిరుద్యోగులు తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు దిగిన డీఎస్సీ అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ.. డీఎస్సీ, గ్రూప్–2కు సంబంధించి ఏది వాయిదా వేయాలో అధికారులు నిర్ణయిస్తారని పేర్కొన్నారు.

మాజీ సర్పంచ్ దారుణ హత్య

వరంగల్, జూలై8 (జనంసాక్షి) : వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని బురహాన్ పల్లి గ్రామమాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ రావు రాత్రి తన ఇంట్లో హత్యకు గురైనట్లు సమాచారం. మృతుడు దేవేందర్ రావు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. హత్యకు రాజకీయ కక్షలు, భూవివాదం కారణమని తెలిసింది. హంతకులు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనని సమాచారం. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చౌరస్తాలో వ్యక్తి ఆత్మహత్య

మేడ్చెల్, జూలై8 (జనంసాక్షి) : మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తాలో ఖాళీ ప్రదేశంలో చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు దుండిగల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370